తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

RNI NO.APTEL / 2013 /50370

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 03.05.2024 | సంపుటి : 10 సంచిక : 294 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ    Simultaneously Published from Hyderabad & Karimnagar    ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్








భాజపాకు ఓటేస్తే..

# రాజ్యాంగాన్ని మారుస్తారు రిజర్వేషన్లు రద్దు చేస్తారు

తస్మాత్ జాగ్రత్త..!



## రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాల్సిందే..

- ఆదివాసులపై బీజేపీకి ప్రేమలేదు
- పోడు భూముల పరిష్కారంలో కేసీఆర్ నిర్లక్ష్యం
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టునూ పట్టించుకోలేదు
- ఆదివాసీ మహిళ సుగుణకు టిక్కెట్ ఇచ్చాం
- టిక్కెట్ ఇవ్వకుండా సోయం బాపూరావుకు అవమానం
- ఆదిలాబాద్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఆసిఫాబాద్(జనంసాక్షి):**రిజర్వేషన్ల రద్దు, రాజ్యాంగం మార్పుపై మాట్లాడుతున్నానన్న కారణంతోనే తనపై కేసులు పెడుతున్నారని సీ ఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ పాలనలో 200 కేసులు పెట్టినా భయపడలేదని, మోదీ న న్ను బెదిరించగలరా?అని ప్రశ్నించారు. దిల్లీ సుల్తాన్‌లు తెలంగాణపై దాడి చేయాలనుకుం టున్నారని, వారి ఆటలు ఇక్కడ సాగనివ్వబోనని అన్నారు. భాజపా కుట్రలను అడ్డుకుంటా మ న్నారు. తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డే ఇ చ్చిందని వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో రేవంత్ ప్రసంగించారు."పోడు భూముల సమస్యలపై కేసీఆర్ దృష్టి పెట్టలేదు. కేంద్ర మంత్రివర్గంలో గోండులకు భాజపా స్థానం ఇవ్వలేదు. తొలిసారిగా ఆదిలాబాద్ ఎంపీ టికెట్‌ను మహిళకు కేటాయించాం. ఆదిలాబా ద్‌లో సీసీఐ మూతపడినా.. కేసీఆర్, మోదీ ప ట్టించుకోలేదు. మోదీ, కేసీఆర్ పదేళ్లు అధికా రంలో ఉన్నా ఆదిలాబాద్‌కు ఏమీ చేయలేదు. బలహీనవర్గాల కులగణన చేస్తున్నాం. అప్పుడే బీసీలకు రిజర్వేషన్లు పెంచగలుగుతాం. రిజర్వే షన్లు రద్దు చేయాలని ఆరెస్సెస్ ప్రయత్ని స్తోంది. 1881 నుంచి

మిగతా 2లో..

## మెదక్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

పంద్రాగస్టుకు సిద్దిపేటకు స్వాతంత్ర్యం వస్తుంది.. దశాబ్దాల పీడ విరగడైపోతుంది

నెహ్రూ, ఇందిరగాంధీల వల్లే మెదక్‌కు వేలాది పరిశ్రమలు వచ్చాయి

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడానికి మెదక్ జిల్లాలో ఎవరూ లేరా?

ముదిరాజ్‌కు మంత్రి పదవి • సిద్దిపేటలో ఎన్నికల ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి

**సిద్ధిపేట(జనంసాక్షి):**బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడానికి మెదక్ జిల్లాలో ఎవరూ లేరా అంటూ సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆరునూరైనా మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని సూచించారు. సిద్దిపేటలో నిర్వహించిన రోడ్ షోలో సీ ఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్, హరీశ్‌రావులపై

మిగతా 2లో..

# తెలంగాణకు కాంగ్రెస్ ప్రత్యేక మేనిఫెస్టో

గుజరాత్ పెత్తనం..తెలంగాణ ఆత్మగౌరవం నినాదమే ఎజెండాగా నేడు ఆవిష్కరణ



- ఎన్నికల్లో కొత్త ఎత్తుగడలు..వ్యూహాలతో రేవంత్
- మోడీకి సవాళ్లు విసురుతున్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్నారు. అదీ గుజరాత్ పెత్తనం ఏంటన్నదానిపైన. ఇటీవల ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో నాగడ్డపై వచ్చి..నన్నే బెదరిస్తారా అంటూ హూంకరించారు. ఇకపోతే తెలంగాణలో బిజెపితో పరమాదం ఉందని గుర్తించిన రేవంత్ రెడ్డి దానిని ఎదుర్కొనేందుకు వ్యూ హాలు పన్నుతున్నారు. అందుకే ఢిల్లీ పోలీసుల కేసుతో బిజెపిని ఇరుకున పెట్టేందుకు ఘాటుగానే స్పందిసు న్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగా ణకు ప్రత్యేక మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేయనుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి దీన్ని ఆవిష్కరించనున్నారు. కేంద్రంలో అధి కారంలోకి వస్తే.. రాష్ట్రానికి ఏం చేస్తామనేదాన్ని ఆయన వెల్లడించనున్నారు. విభజన హామీల అమలు, ప్రత్యేక కారిడార్లు, ఇంటర్నేషనల్

మిగతా 2లో..

భారాసకు ఈసారి

# గుండు సున్నా

- బీజేపీ రిజర్వేషన్ల రద్దు ముమ్మాటికీ నిజం
- స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట(జనంసాక్షి):**మళ్లీ బీజే అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా మోతెలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా కలిసి మెలిసి ఉంటున్న భారతీయుల మధ్య బీజేపీ చిచ్చు పెడుతున్నది. మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఆ పార్టీ అధికారంలోకి రావాలని చూస్తు న్నది. మరోసారి అవకాశం ఇస్తే దేశాన్నే అమ్ముకుంటారని విమ ర్శిం చారు. రిజర్వేషన్ల పరిరక్షణ, అన్ని వర్గాల

మిగతా 2లో..



అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు..

## కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జి అరెస్ట్

మరో ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్(జనంసాక్షి):** బీజేపీ అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో హైదరాబాద్ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జ్ మన్నే సతీష్ తో పాటు నవీన్, తస్లీమాలను అరెస్ట్ చేశారు. బీజేపీ నేత ప్రేమేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్

మిగతా 2లో..

# 6 లక్షల ఉద్యోగాలు ఊడగొట్టారు:రాహుల్

ఇప్పుడు రాజ్యాంగం, రిజర్వేషన్లపై పడ్డారు • ఎట్టిపరిస్థితుల్లో బీజేపీకి అధికారం ఇవ్వొద్దు

400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం • కాంగ్రెస్ అగ్రనేత సంచలన ఆరోపణలు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లు తొలగిం చాలని నరేంద్ర మోదీ కుట్రకు తెరలేపారని విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'ప్రభుత్వ ఉద్యోగాలు లేవు, ఉన్న రిజర్వేషన్లను తొలగిస్తున్నారు. దళితులు, గిరిజనులు, వెనకబడిన తరగతుల నుంచి రిజర్వేషన్లు లాక్కొనేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రైవేటైజేషన్ పేరుతో బడుగుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తుంది అని' రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. '2013లో 14 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉండేవి. 2023కు వచ్చే సరికి ఆ ఉద్యోగాల సంఖ్య 8.4 లక్షలకు చేరుకున్నాయి. బీఎస్ఎన్ఎల్, సెయిల్, బీహెచ్‌ఈఎల్ తదితర కంపెనీల నుంచి దాదాపు 6 లక్షల ఉద్యోగులను తొలగించారు. అలా తొలగించిన వారం తా రిజర్వేషన్‌తో కొలువు పొందినవారే. రైల్వే వంటి సంస్థల్లో

మిగతా 2లో..

# భాజాపా కనుసన్నల్లో ఈసీ

రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోంది • మా ఫిర్యాదులపై మాత్రం పట్టింపు లేదు

రేవంత్ భాషపై ఫిర్యాదు చేసినా చర్యల్లేవ్ • కేసీఆర్ బస్సుయాత్రతో కాంగ్రెస్,బీజేపీల్లో దడ

అందుకే ఆగమేఘాలమీద ప్రచారంపై నిషేధం • మీడియా సమావేశంలో కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్(జనంసాక్షి):**కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం నడుస్తోందని బీఆర్ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న మోదీకి, అమిత్ షాకు నోటీసులు జారీ చేయరు. కానీ ఆవేదనతో మాట్లాడిన కేసీఆర్‌కు మాత్రం నోటీసులు జారీ చేసి, 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం విధించారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభంతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెల్లో దడ పుట్టిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్

మిగతా 2లో..



# 'మే'లో మంటలే..

## తెలంగాణలో హీట్‌వేవ్ • ఈ నెలలో మరింత వేడి తప్పదు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఈ ఏడాది ఏప్రిల్ ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యాయి. మేలో అంతుకుమించి అన్నట్లుగా ఉండనున్నాయి. అందువల్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాల్సిందే. 1901 తర్వాత తొలిసా రిగా ఏప్రిల్ ఉష్ణోగ్రతలు భారీగా రికార్డయ్యాయి. దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఏప్రిల్‌లో వడగా లులు కొనసాగాయి. మే నెలలోనూ ఎండలు, వడగాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగత్రలు చాలా ప్రాంతాల్లో మరింత పెరిగే అవకాశాలున్నాయని, 11 రోజుల పాటు వడగాలులు వీచే అవకాశాలున్నాయని అంచనా వేసింది. ఇప్పటికే 2023 అత్యంత వేడి సంవత్సరం గా రికార్డులకెక్కింది. భారత వాతావరణ విభాగం డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్ర మాట్లా డుతూ ఏప్రిల్ 5 నుంచి 7 వరకు, 15 నుంచి 30 వరకు వడగాలులు వీచినట్లు తెలిపారు. సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత 31 డిగ్రీలుగా నమోదైందని తెలిపా రు. ఏప్రిల్ మాసంలో తూర్పు, ఈశాన్య భారతంలో సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత 28.12 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని పేర్కొన్నారు. 1901 తర్వాత ఆయా ప్రాంతాల్లో ఏప్రిల్ ఇంత కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదవడం ఇదే తొలిసారి. 1980 నుంచి దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంగా మారాయన్నారు. దక్షిణ రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, విదర్భ, మరాఠ్వాడా, గుజరాత్ ప్రాంతాల్లో మేలో 8-11 రోజుల పాటు వేడి తరంగాలు ఉండవచ్చని మహా పాత్ర చెప్పారు. రాజస్థాన్, తూర్పు మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఇంటీరియర్ ఒడిశా, గంగా పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక, తెలంగాణలోని మిగిలిన ప్రాంతాల్లో ఐదు నుంచి ఏడు రోజుల వరకు

మిగతా 2లో..

# రాహుల్‌ను పాకిస్తాన్ ప్రధాని చేయాలని చూస్తోంది:మోదీ



**గాంధీనగర్(జనంసాక్షి):**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై పాకిస్థాన్ మాజీ మంత్రి ప్రశంసలు కురిపించడం చర్చనీయాం శమైంది. దీనిపై భాజపా నేతలు తీవ్రంగా విమర్శలు గుప్పిం చారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందిస్తూ.. హస్తం పార్టీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ యువరాజు కోసం పాక్ నేతలు ప్రార్థిస్తున్నారని ఆరోపించారు. వారి మధ్య బంధం తేటతెల్లమైందని అన్నారు గుజరాత్‌లోని ఆనంద్ ప్రాంతంలో మోదీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై పాక్ ప్రశంసల అంశాన్ని ప్రస్తావించారు. "దేశంలో కాంగ్రెస్ నానాటికీ బలహీనపడుతోంది. ఇక్కడ ఆ పార్టీ అస్థి త్వాన్ని కోల్పోతుంటే.. అక్కడ పాకిస్థాన్ కన్నీళ్లు పెట్టుకుంటోంది. కాంగ్రెస్ యువరాజును (రాహుల్‌ను ఉద్దేశిస్తూ) భారత ప్రధానిని చేయాలని దాయాది తహతహలాడుతోంది. ఆ పార్టీ పాక్‌కు అభిమాని అని మనకు తెలుసు. ఇప్పుడు

మిగతా 2లో..

# కవితకు మరోమారు నిరాశే



బెయిల్ పటీషన్‌పై తీర్పు 6కు వాయిదా వేసిన కోర్టు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మ రోసారి నిరాశ ఎదురైంది. సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును మే 6కి వాయిదా వేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఆదే శాలు జారీ చేసింది. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ కవిత బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న వెలువరిస్తామని జడ్జి కావేరి బవేజా గురువారం ప్రకటించారు. కాగా ఇదివరకే కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

మిగతా 2లో..

# కేసీఆర్ పంథాలోనే రేవంత్:బండి

అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు నీరుగార్చారు

కల్వకుంట్ల కుటుంబాన్ని కాపాడుతున్నారు

బీజేపీ నేత బండి సంజయ్ ఆరోపణలు



**హైదరాబాద్(జనంసాక్షి):**ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చిందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదు రు దాడి చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత, కరీంనగర్ ఎంపి అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీ ఆర్ మాదిరిగానే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసా గి స్తున్నా రన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశా రు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేశారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై అరెస్టులు, రిమాండ్‌లు అన్నీ జరిగాయని తెలిపారు. తీవ్రమైన ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నించారన్నారు. కేసీఆర్

మిగతా 9లో..

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్సీ ఆర్ఎస్ఎన్

12లో

స్వరాష్ట్ర సాధన కోసం ఎమ్మెల్సీ పదవిని వదులుకున్న ఆర్. సత్యనారాయణ

# ఎన్‌ఎండీసీ భారీ విక్రయాలు

### సీఎండీ (అదనపు బాధ్యతలు) అమితవ ముఖర్జీ



**హైదరాబాద్, మే 2 (జనంసాక్షి):** ఆర్థిక సంవత్సరం 25కి ప్రామిస్ చేస్తూ, ఎన్‌ఎండీసీ టార్గెట్ 50 ఎంటీ జాతీయ మైనింగ్ కంపెనీ, ఎన్‌ఎండీసీ 2025 మొదటి నెలలో 3.48 మిలియన్ టన్నుల ఉత్పత్తి, 3.53 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజాన్ని విక్రయించిందని ఆ సంస్థ సీఎండీ అమితవ ముఖర్జీ తెలిపారు. ఆర్థిక సంవత్సరం 2024లో రికార్డు స్థాయిలో 45 ఎంటీ వాల్యూమ్‌ల నేపథ్యంలో ఎన్ఎం డీసీ భారీ పనితీరు కొనసాగిందని, ఉత్పత్తి గత సంవత్సరం సంబంధిత కాలానికి సరిపో లినప్పటికీ, కంపెనీ ఏప్రిల్ 2023 నుండి విక్రయాలలో దాదాపు 3% వృద్ధిని సాధించిందని తెలిపారు. ఎన్‌ఎండీసీ కిరండూల్, దోనిమలై ఇనుప ఖనిజం మైనింగ్ కాంప్లెక్స్‌లు వరుసగా 13.59 ఎల్‌టీ, 11.33 ఎల్టీలతో ఏప్రిల్ నెలలో అత్యుత్తమ ఉత్పత్తిని అందించాయని పేర్కొన్నారు. సీపీఎల్‌వై కంటే కిరండూల్‌లో 7%, దోనిమలైలో 12% ఉత్పత్తి వాల్యూమ్‌లు పెరిగాయన్నారు. కంపెనీ బాచెలీ కాంప్లెక్స్ ఏప్రిల్ 2024లో 14.86 ఎల్‌టీని పంపిందని, ఇది ఏప్రిల్ 2023 కంటే 12% ఎక్కువ, ప్రారంభమైనప్పటి నుండి దాని అత్యధిక ఏప్రిల్ నెలలో డిస్పాచ్ జరిగినట్టు తెలిపారు. ఇనుము, ఉక్కు కోసం దేశం ఆకలిని తీర్చడానికి ఎన్‌ఎండీసీ సామర్థ్యంపై తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. భారతదేశం ఇనుము ధాతువు ఉత్పత్తి, డిమాండ్ వృద్ధి పథానికి అనుగుణంగా 2025లో మా వాల్యూమ్‌లలో 10% వృద్ధిని తాము లక్ష్యంగా చేసుకున్నామని, మా మైనింగ్ కాంప్లెక్స్‌లన్నీ ఆశాజనకమైన ప్రారంభాన్ని అందించాయని తెలిపారు. కొత్త మైనింగ్ టెక్నాలజీలతో సామరస్యంగా ఉండటానికి, రంగాల సవాళ్లను నావిగేట్ చేయడానికి, 50 ఎంటీ సాధించడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

## రాహుల్‌ను పాకిస్తాన్ ప్రధాని చేయాలని చూస్తోంది

వారి మధ్య భాగస్వామ్యం పూర్తిగా బయటపడింది" అని మోదీ దుయ్యబట్టారు."భారత్‌లో బలహీన ప్రభుత్వం ఉండాలని మన శత్రువులు కోరుకుంటున్నారు. 26/11 ముంబయి దాడుల నాటి ప్రభుత్వం, 2014కు ముందున్న సర్కారు మళ్లీ అధికారంలోకి రావాలని ఆశపడుతున్నారు. అందుకే కాంగ్రెస్ కోసం పాక్ నేతలు ప్రార్థిస్తున్నారు" అని మోదీ మండిపడ్డారు.పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన ఫవాద్ హుస్సేన్ ఇటీవల తన సోషల్ మీడియా ఖాతాలో రాహుల్ గురించి ఓ పోస్ట్ పెట్టారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత ప్రసంగించిన వీడియోను షేర్ చేసి.. 'రాహుల్ ఆన్ ఫైర్' అని రాసుకొచ్చారు. దీనిపై భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. "పాక్ మాజీ ప్రధాని రాహుల్‌ను ప్రమోట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ దేశంలో పోటీ చేయాలనుకుంటోందా? మేనిఫెస్టో దగ్గర నుంచి ఈ ప్రశంసల వరకు హస్తానికి దాయాదితో ఉన్న స్నేహం మరింత స్పష్టమైంది" అని భాజపా ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ విమర్శించారు.

## కవితకు మరోమారు నిరాశే

పడింది. ఏప్రిల్ 22న తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. గురువారం జైలా లేదా బెయిలా అనేది తేలుతుందని అంతా భావించారు. కానీ కవితను నిరాశకు గురిచేస్తూ తీర్పును మరోసారి కోర్టు వాయిదా వేసింది.మహిళగా కవిత బెయిల్‌కు అర్హురాలని, అరెస్ట్ నుంచి విచారణ వరకు కవితకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవని వాదనలు కవిత తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ పార్టీకి స్టార్ క్యాంపైనర్‌గా ఉన్నందున ఎన్నికల్లో ప్రచారం కోసం బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసులకు అరెస్ట్ అవసరం లేదని, కవిత అరెస్టుకు సరైన కారణాలు లేవని, మహిళగా ఆరోగ్యపరమైన కారణాలు పరిగణలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కవిత న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. లిక్కర్ కేసులో కవిత కీలక వ్యక్తిగా ఉన్నారని సీబీఐ తరపు లాయర్లు వాదించారు. ఈ కేసుకు సంబంధించి చాలా విషయాలు కవితకు తెలుసునని, ఇతరులు ఇచ్చిన స్టేట్‌మెంట్స్, ఆధారాలపై ఆమెను విచారించినా నిజాలు చెప్పడం లేదని కోర్టుకు సీబీఐ న్యాయవాదులు తెలిపారు. హై పొలిటికల్ పవర్ ఉన్న కవిత ఈ కేసు దర్యాప్తును ఆధారాలు సాక్ష్యాలను ప్రభావితం చేయగలరని బెయిల్ ఇవ్వొద్దని సీబీఐ వాదించింది. ఇంతకు ముందు ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, కే కవిత జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 7వ తేదీ వరకు పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 15న ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## భారీగా డ్రగ్స్ పట్టివేత

**– పక్కా సమాచారంతో కాటేదాన్‌లో స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**రంగారెడ్డి(జనంసాక్షి):**జిల్లాలో ఎక్సైజ్ పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో రైడ్ చేశారు. ఈ రైడ్ లో భారీగా డ్రగ్స్ ను గుర్తించి సీజ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ లోని బాబూల్ రెడ్డి నగర్ లో ఓ గోదాంలో డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నట్టు పోలీసులకు పక్కా సమాచారం అందింది. విషయం తెలుసుకున్న శంషాబాద్ ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేశారు. ఈ తనిఖీల్లో రూ. 1 కోటి 60 లక్షల విలువ చేసే నల్ల మందు గుర్తించారు. కాటేదాన్ అడ్డాగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్టు నిర్ధారించారు. రాజస్థాన్ నుండి హైదరాబాద్ కు నల్ల మందు స్మగ్లింగ్ చేస్తున్నట్టు గుర్తించారు. నల్ల మందును వివిధ బ్రాండ్స్ కు సంబంధించిన కవర్స్ లో ప్యాకింగ్ చేసి రాష్ట్రం అంతా సరఫరా చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఇద్దరు అరెస్ట్ కాగా వారి వద్ద నుండి ఓ బోలెరో వాహనం, మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. డ్రగ్స్ పై మరింత దర్యాప్తు చేస్తామని అన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జి అరెస్ట్

సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఢిల్లీ పోలీసుల నోటీసుల కంటే ముందే హైదరాబాదులో కేసు నమోదైంది. గురువారం ముగ్గురిని అరెస్ట్ చేసి హైదరాబాద్ సీపీఎస్‌కు తరలించారు. కాగా రిజర్వేషన్లపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించారన్న వివాదం నేపథ్యంలో 'డీప్‌ఫేక్' వీడియోలపై ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నందున డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తిని, ప్రసారాన్ని అరికట్టేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని న్యాయవాదుల బృందం ఈ పిల్‌లో కోరింది.

## 6 లక్షల ఉద్యోగాలు ఊడగొట్టారు

కాంట్రాక్టుపై పని కల్పిస్తున్నారు. కొందరు ఉద్యోగులను తొలగిస్తున్నారు. ప్రధాని మోదీ ఉద్దేశంలో ప్రైవేటీకరణ అనేది దేశ వనరులను దోచుకోవడం, దీంతో బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లను దొంగిలించడం. కాంగ్రెస్ పార్టీ ఇస్తోన్న గ్యారంటీలతో ప్రభుత్వ రంగాలు బలోపేతం అవుతాయి. సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు ఉపాధి లభిస్తోంది. 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం' అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

'400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం'

శిమమొగ్గ: మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడని, వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు.అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మాస్ రేపిస్ట్‌గా పేర్కొన్నారు.'ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి, వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార ఘటన ఓట్ల గురించి వాళ్లు (భాజపా కూటమి) అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళ తెలుసుకోవాలి అని అన్నారు.

# భాజపాకు ఓటేస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు.. రిజర్వేషన్లు రద్దు చేస్తారు:సీఎం రేవంత్

ప్రతి పదేళ్లకు ఒకసారి దేశంలో జనాభా లెక్కలు జరుగుతున్నాయి. 2021లో జనగణన చేయాల్సి ఉన్నా.. అమిత్‌షా కుట్ర చేసి ఆపించేశారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే అజెండాతోనే 2021లో జనగణన చేయలేదు. రిజర్వేషన్లు రద్దు చేయాలంటే పార్లమెంట్‌లో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి, 50 శాతం రాష్ట్రాలు ఒప్పుకోవాలి. భాజపాకు 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోంది. దీని కోసమే 8 రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వాలను పడగొట్టారు. భాజపాకి వేసే ప్రతి ఓటు.. రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది. రాజ్యాంగాన్ని సమూలంగా మార్పు చేయాలని భాజపా చూస్తోంది" అని రేవంత్ ఆరోపించారు.

**ఆదివాసులపై బిజెపికి ప్రేమలేదు**

ఆదివాసులపై బీజేపీకి ప్రేమ లేదని, వారిపై వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో సోయంబాపు రావు ఎంపీగా గెలిపిస్తే బీజేపీ ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆదివాసుల పట్ల బీజేపీకి ప్రేమ ఉంటే ఇక్కడి ఎంపీకి ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని నిలదీశారు. చివరికి సోయం బాపురావుకు బీజేపీ టికెట్ ఇవ్వకుండా అవమా నించిందని ధ్వజమెత్తారు. ఆసిఫాబాద్‌లో గురువారం రేవంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ పాల్గొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 'జనజాతర' భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పేదోళ్లను



బీజేపీ అభ్యర్థి గొడం నగేష్ అవమానిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు జిల్లా అభివృద్ధికి ఏం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి సారిగా ఆదివాసీ మహిళకు ఎంపీగా అవకాశం ఇచ్చిందని తెలిపారు. మహిళలంతా కలిసి సుగుణను ఎంపీగా గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆదిలాబాద్ పార్లమెంట్‌లో సాగునీరు, పోడు భూముల సమస్య ఉందని చెప్పుకొచ్చారు. తుమ్మడిహట్టి ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. సీసీఐ మూతపడితే కేసీఆర్, మోదీ పట్టించుకోలేదని మండిపడ్డారు. జిల్లాలో చాలా వనరులు ఉన్నా.. ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.

3నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు కులగణన చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలియచేశారు. బీజేపీ పార్టీపై విమర్శలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో రాజ్యాంగాన్ని మర్చేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ దేశంలో ఉన్న రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని విమర్శించారు. అందుకే 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు చేయలేదని తెలిపారు. రిజర్వేషన్లు రద్దు చేయాలన్న రహస్య ఒప్పందం నడిచిందని అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 8 రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని అన్నారు. ఓటు వేసి రిజర్వేషన్ ను రద్దు చేయించుకుంటారా అని ప్రజలను అడిగారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలన్న కుట్ర బీజేపీ చేస్తుందని ఆరోపించారు. ఇవి మాట్లాడితే తనపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తుందని రిజర్వేషన్లు ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. కేసీఆర్ మోదీ తెలంగాణకు ఏం చేయలేదని ఆరోపించారు. సోయం బాపూరావును ఎంపీగా గెలిపిస్తే ఆదిలాబాద్ కు ఏం ఇచ్చారని ప్రశ్నించారు. ఆదిలాబద్ పార్లమెంట్ సీటును ఏ పార్టీ కూడా ఇంత వరకు మహిళకు ఇవ్వలేదని ఫస్ట్ టైం సోనియా గాంధీ ఆత్రం సుగుణకు ఇచ్చారని ఆమెను భారీ మెజారిటీతోని గెలిపించాలని కోరారు.

## మెదక్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆరునూరైనా మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. మెదక్‌లో కాంగ్రెస్ గెలవబోతోందంటే కార్యకర్తలే కారణమని అన్నారు. సిద్దిపేటను 45 ఏళ్ల నుంచి పాపాల భైరవుల్లా మామ, అల్లుడు పట్టిపీడిస్తున్నారని ధ్వజమెత్తారు. మామ, అల్లుడి నుంచి సిద్దిపేటకు విముక్తి కల్పించటానికే వచ్చానని ప్రకటించారు. సిద్దిపేటలో నిర్వహించిన ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.నెహ్రూ, ఇందిర వల్లే వేలాది పరిశ్రమలు మెదక్‌కు వచ్చాయని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మెదక్ లోక్‌సభ స్థానం నుంచి ఇందిరా ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. అక్రమంగా ఫామ్‌హౌజ్‌లు కట్టుకున్నవాళ్లు కావాలా అంటూ సీఎం ప్రశ్నించారు. సిద్దిపేట గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరకుంటే శాశ్వతంగా బానిసత్వం వస్తుందని హెచ్చరించారు. ఇక్కడ పోటీ చేయాలంటే పోలీసుల చేత కేసులు పెట్టిస్తారన్నారు. వెంకట్రామిరెడ్డి నగదు చూసే మామ, అల్లుడు టికెట్ ఇచ్చారని ఆరోపణలు చేశారు. కలెక్టర్‌గా ఉన్నప్పుడు వెంకట్రామిరెడ్డి వందల ఎకరాలు కొల్లగొట్టారని విమర్శించారు. నిజాం దగ్గర ఖాసీం రిజ్వీ మాదిరి కేసీఆర్‌కు వెంకట్రామిరెడ్డి అలాగా అని అన్నారు. "కరీంనగర్‌కు చెందిన వ్యక్తిని మెదక్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడానికి మెదక్ జిల్లాలో ఎవరూ లేరా? సిద్దిపేటలో మీటింగ్ పెడితే ఎవరూ రారేమోనని మా నేతలు అన్నారు. మెట్టమెదటిసారిగా గడీలను బద్ధలు కొట్టే అవకాశం వచ్చింది. సిద్దిపేట ప్రజలు ఎన్నో అక్రమ కేసులు ఎదుర్కొన్నారు. సిద్దిపేట పౌరుల పౌరుషాన్ని చూశాక నాకు సంపూర్ణమైన నమ్మకం కలిగింది. మెదక్ లోక్‌సభలో నీలంమధు లక్ష మెజార్టీతో గెలుస్తారు. సిద్దిపేటలో కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ వస్తుంది. ఒక్కో కాంగ్రెస్ కార్యకర్త వందమందితో సమానం. ప్రధాని మోదీ తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చారు." అని అన్నారు. ముఖ్యమంత్రి ముదిరాజ్‌కు మంత్రి పదవి ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని అన్నారు. అద్దంకి దయాకర్‌కు పెద్దపదవి ఇవ్వాలని ఆగాను, దయాకర్‌కు మంచి పదవి ఇచ్చే బాధ్యత తనది అని సీఎం రేవంత్ తెలిపారు. కొమరవెల్లి మల్లన్న సాక్షిగా పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తామని మాటిచ్చారు. సిద్దిపేట శనీశ్వరరావును పాతాళానికి తొక్కే బాధ్యత తనది అని రేవంత్ స్పష్టం చేశారు. పంద్రాగస్టు నాడు సిద్దిపేటకు స్వాతంత్ర్యం రాబోతోందని చెప్పారు. హరీశ్‌రావు రాజీనామా చేశాక, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తామని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో సీఎంతో పాటు మంత్రి కొండా సురేఖ, కోదండరాం, అద్దంకి దయాకర్ పాల్గొన్నారు. బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుంచి ఓల్డ్ బస్టాండ్ వరకు సీఎం రేవంత్ రెడ్డి ర్యాలీ జరిగింది.

## భారాసకు ఈసారి గుండు సున్నా

సంక్షేమానికి కాంగ్రెస్‌ను గెలిపిం చాలన్నారు. ఆయన వెంట నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, తదితరులు ఉన్నారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కోదాడను అభివృద్ధి చేసిందేమీ లేదని విమర్శించారు. జీజేపీ మతాన్ని అడ్డుపెట్టుకుని విద్వేషాలను సృష్టిస్తుందని.. ఆ పార్టీకి మరో అవకాశం ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తుందని చెప్పారు. పదేళ్ళుగా బీజేపీ ప్రచారానికే పరిమితం అయ్యిందని చేసిందేమీ లేదని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాము 11 మంది కలిసి క్రికెట్ జట్టుగా ఏర్పడి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నామని చెప్పారు మంత్రి ఉత్తమ్. తన కంటే గొప్పగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పార్లమెంట్ లో ప్రజల తరపున పోరాడుతాడన్నారు. ప్రతి కార్యకర్త సైనికిడిలా పనిచేసి రఘువీర్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్రావు తదితరులు హాజరయ్యారు.

## 'మే'లో మంటలే..

వడగాలులు వీచే అవకాశాలున్నాయన్నారు.సాధారణంగా ఉత్తర భారతం, మధ్యభారతం, ద్వీపకల్ప భారత పరిసర ప్రాంతాల్లోని మైదాన ప్రాంతాల్లో దాదాపు మూడురోజుల పాటు వడగాలులుంటాయి. ఏప్రిల్‌లో ఎండలకు ప్రధాన కారణం ఉరుములతో కూడిన వర్షాలు లేకపోవడమేనని వాతావరణశాఖ పేర్కొంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, భారతదేశానికి ఆనుకుని ఉన్న తూర్పుతీరంలో అల్ప స్థాయిలో ఏర్పడిన తుఫాను వ్యతిరేక పరిస్థితుల కారణంగా తక్కువ వర్షాపాతం నమోదైంది. ఈ వాతావరణ దృగ్విషయం కారణంగా సముద్రం నుంచి వచ్చే గాలులు ఒడిశా, బెంగాల్ వైపు ఎక్కువగా వీయలేదని పేర్కొంది. మే నెలలో దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. మే నెలలో సాధారణ వర్షపాతం (దీర్ఘకాలిక సగటులో 91-109 శాతం) కురిసే అవకాశం ఉంది.వాయువ్య భారతదేశం, మధ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, ద్వీపకల్పం, ఈశాన్య భారతదేశంలోని చాలా ప్రాంతాలు సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉన్నది. వెస్టర్న్ డిస్టర్బెన్స్ కారణంగా ఉత్తర, మధ్య భారతంలో ఉఏప్రిల్ నెలలో వర్షం, వడగళ్లు కురిశాయి. పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీరంలో 15 ఏళ్లలో, ఒడిశాలో తొమ్మిదేళ్ల తర్వాత అత్యధికంగా వేడిగాలులు వీచినట్లుగా మోహపాత్ర పేర్కొన్నారు. దేశంలోని చాలా ప్రాంతాలలో మేలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. అయితే, ఈశాన్య భారతదేశంలోని చాలాప్రాంతాలతో పాటు మధ్య భారతం, ఈశాన్య ద్వీపకల్ప భారతంలోని పరిసర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం, సాధారణం కంటే తక్కువగా ఉండవచ్చని పేర్కొంది.

## తెలంగాణకు కాంగ్రెస్ ప్రత్యేక మేనిఫెస్టో

స్కూళ్లు తదితర అంశాలకు ఇందులో చోటు కల్పించనున్నట్లు సమాచారం. ఇప్పటికే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ 'న్యాయ్ పత్ర' పేరుతో మ్యానిఫెస్టోను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరిగే మేలు ఏమిటన్నది చెప్పబోతున్నారు. అలాగే బిజెపి పదేళ్లుగా తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డని ప్రచారం చేస్తున్నారు. అంతేగాకుండా 'గుజరాత్ ఆధిపత్యానికి.. తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరు ఇదని అన్నారు. కుట్రలకు పాల్పడుతున్న భాజపాకు నిజాం, రజాకార్లకు పట్టిన గతే పడుతుంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటుగానే హెచ్చరిస్తున్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన జనజాతర సభలో, చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని లింగంపల్లిలో, మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలోని మూసాపేట, కూకట్‌పల్లిలలో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. ఆయా చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. 'ఈ సారి జరిగే లోక్‌సభ ఎన్నికలు ఆషామాషీవి కావు. గతంలోకంటే భిన్నమైన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. 400 సీట్లు గెలవడం ద్వారా రిజర్వేషన్లను ఎత్తివేసి అదానీ, అంబానీల కు దేశాన్ని అమ్మాలని భాజపా కుట్ర చేస్తోంది. ఊరూరా బీసీ, ఎస్సీ, ఎస్టీలను జాగృతం చేస్తున్నానని.. పగబట్టి నన్ను అత్యవసరంగా అరెస్టు చేయాలని దిల్లీలో కేసు పెట్టారు. ఒకవేళ నేను మాట్లాడింది తప్పయితే.. తెలంగాణకు చెందిన బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, కిషన్‌రెడ్డిలు ఇక్కడి పోలీసు స్టేషన్లలో ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. దిల్లీ పోలీసులతో మనల్ని భయపెట్టాలని చూస్తున్నారు. భాజపా నేతల వద్ద ఈడీ, ఐటీ, సీబీఐ ఉండొచ్చు. కానీ, నా దగ్గర నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలున్నారు. 50 లక్షల మంది తెలంగాణ యువత ఉన్నారని అంటూ తెలంగాణ ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్నారు. మోదీ ప్రధానిగా కాకుండా గుజరాత్ వ్యక్తిగా తెలంగాణకు వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు.. మనల్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారు.. ఎన్నికల సమయంలో వస్తే ఈ ప్రాంతానికి ఏం ఇస్తారో.. ఏం చేస్తారో చెప్పాలి. వాళ్లు అవి చెప్పడం లేదు. గతంలో బయ్యారం ఉక్కు కర్మాగారం, ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అన్నింటినీ పక్కన పెట్టారు. అయిదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని.. అయిదేళ్లయినా ఇవ్వలేదు. నేనూ స్వయంగా కలిసి పలు సమస్యలపై విన్నవించా. ప్రధాని వీటన్నింటిపై మాట్లాడతారని అనుకున్నా.. కానీ, మాట్లాడలేదు. దేశంలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని చూసున్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటున్నారు.. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటే.. మేంతెచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయడమేనా? తెలంగాణ ప్రజలు ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓట్లు వేయాలి. పక్క ఊరతను మనల్ని అవమానిస్తే ఊరుకుంటామా? మనకు విభేదాలు, భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు.ఊరందరం ఏకమ వ్వాల్సిన సమయమిది. అంటూ ప్రచారంలో కొత్త ఎత్తుగడలను అందుకున్నారు. మోదీజీ.. ప్రధానిగా మీకు ప్రజలు బాధ్యతనిచ్చింది రేవంత్‌రెడ్డిని పోలీసు స్టేషన్‌లో వేయడానికేనా? ఆధిపత్యం చెలాయించి అన్యాయంగా రాజ్యాలు ఏలాలనుకుంటే నిజాం నవాబుకు ఏ గతి పట్టిందో కనుక్కోండని అన్నారు.


**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరో**

# కార్యకర్తలకే తెలియదు

### అటువంటి వ్యక్తికి ఓటేసి లాభమేంది? •ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ కన్పించని బీఆర్ఎస్ అభ్యర్థి

### మీకోసం పోరాడే వాళ్లకు ఓటేయండి •కరీంనగర్ కార్నర్ మీటింగ్‌లో బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో, మే 02 (జనంసాక్షి) :** కరీంనగర్ ఎంపీ వెలిచాల అంటే ఎవరో ఆ పార్టీ కార్యకర్తలకే తెలియదని బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ఎద్దేవా చేశారు.ఎన్నికల్లో మనమే నెంబర్ వన్... బ్యాలెట్ పేపర్ లో కూడా 1వ స్థానం మనదే. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎండలను లెక్క చేయకుండా ప్రతి ఒక్కరూ, ఊరూవాడా కదిలి వచ్చి బ్యా లెట్ పేపర్ లోని 1వ నెంబర్ పక్కనున్న పువ్వు గుర్తుపై బటన్ నొక్కి ఓటేసి బంపర్ మెజారిటీతో గెలిపించండి అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల చరిత్రను బేరీజు వేసి మీకు ఎవరు మేలు చేస్తారో ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తనదైన శైలిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులపై సెటైర్లు వేశారు. కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి రాజేందర్ రావు... బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ రావు. రాజేందర్ రావు ఎవరో కాంగ్రెస్ కార్యకర్తలకే తెలవదు. నాన్ లోకల్ వినోద్ రావు ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ ప్రజలకు కన్పించరు. ఈ ఇద్దరు రావులకు పొరపాటున ఓటేస్తే.. మీకు ఏమీ రావు..రావు అని అన్నారు. దేశమంతా నరేంద్రమోదీ గాలి వీస్తుంటే అక్కసుతో సాక్షాత్తు ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తే రిజర్వేషన్లపై పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేయడం దుర్మార్గమన్నారు. గురువారం రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తాలో జరిగిన స్ట్రీట్



కార్నర్ మీటింగ్ కు వచ్చారు. ఈ సందర&ధబంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి సంజయ్ ప్రసంగించారు. శ్రీరాముడి ఆక్షింతలను కూడా కించపర్చే స్థాయికి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు దిగజారారు. అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ట విషయాన్ని ప్రజలు మర్చిపోవాలని మోదీపై ఆ పార్టీల నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. నరేంద్రమోదీ చేసిన పాపమేంది? 140 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా కరోనా వ్యాక్సిన్ అందించి ప్రాణాలు కాపాడినందుకు తిడుతున్నారా? 80 కోట్ల మందికి ఉచితంగా బియ్యం అందిస్తున్నందుకు తిడుతున్నారా? 30 కోట్ల టాయిలెట్లు కట్టించినందుకు తిడుతున్నారా? 11 కోట్లకుపైగా గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందించినందుకు తిడుతున్నారా? దేశాన్ని సురక్షితంగా ఉంచుతున్నందుకు తిడుతున్నారా?కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ఆ పార్టీ కార్యకర్తలకే తెలియదు. మరి ప్రజలు ఆయనకు ఎట్లా ఓటేస్తారు? బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ ప్రజలను కలిసిన దాఖలాల్లేవు. ఎన్నడూ ప్రజల పక్షాన పోరాడిన దాఖలాల్లేవు. ఇదే మంచిర్యాల చౌరస్తాలో ప్రజల పక్షాన కొట్లాడిన. కోర్టు చౌరస్తా, రాంపూర్ చౌరస్తా, గీతాభవన్ చౌరస్తా, కమాన్ చౌరస్తా సహా కరీంనగర్ లో మీ పక్షాన పోరాడిన. తెలంగాణ ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉన్నా. వాళ్ల పక్షాన కొట్లాడి జైలుకు పోయిన. నేను మీ కోసం కొట్లాడి గత 5 ఏళ్లలో 7 సార్లు జైలుకు పోయిన. కేసీఆర్ హయాంలో ప్రజల పక్షాన కొట్లాడితే 109 కేసులు నాపై పెట్టి వేధించారు. జైలుకు పంపారు. మూడేళ్లు నరకం చూపారు. మా కార్యకర్తల కాళ్లు, తలకాయలు పగలకొట్టారు. అయినా భయపడలే. మీ కోసం అన్నీ భరించిన. నేనడుగుతున్నా , కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు మీకోసం ఎన్నిసార్లు కొట్లాడారు? ఎన్ని కేసులను ఎదుర్కొన్నారు. ఎన్నిసార్లు జైలుకు పోయారు? అసలు ఎన్నడైనా ఆ అభ్యర్థులు మిమ్ముల్ని కలిసి మీ కష్టాలను పంచుకున్నారా? కనీసం ఎన్నడైనా మిమ్ముల్ని పలకరించారా? పోలీసులు వస్తేనే 5 కి.మీల దూరం పారిపోయే నేతలు కాంగ్రెస్ నేతలు. జైలు పేరు వింటేనే భయపడి పారిపోయేటోళ్లు మీకోసం ఏం చేస్తారు? అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ మహిళలకు నెలనెలా రూ.2500లు ఎందుకు ఇవ్వలేదు? రైతులకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వలేదు? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఎందుకివ్వలేదు? వృద్దులకు నెలనెలా రూ.4 వేల పెన్షన్ ఇస్తానని ఎందుకు మోసం చేశారు.

## భాజాపా కనుసన్నల్లో ఈసీ

### మీడియా సమావేశంలో కెటిఆర్


ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ఆ రెండు పార్టీలు ఓర్వలేకపోతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే మోడీ,రేవంత్ ఒక్కటై ఇసితో నిషేధం విధించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన పరుష పదజాలం మీద ఎన్నికల సంఘానికి 8 ఫిర్యాదులు ఇచ్చాం. కానీ చర్యల్లేవు. కేసీఆర్‌ను ఉరితీస్తాం.. లాగుల తొండలు వదులుతాం.. ముడ్డి మీద డ్రాయర్ కూడా ఉండదు.. కేసీఆర్ తల నరకండి.. కేసీఆర్ తల తెగ్గోయండి అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ మాటలు ఎన్నికల సంఘానికి నీతిసూక్తులు, సుభాషితాల్లాగా వినబడుతున్నట్లుంది. ఈ మాటలు ఈసీకి వినిపించవు. అదే కేసీఆర్ నేతన్నలు, రైతుల పక్షాన మాట్లాడితే గట్టిగా ఒక్క మాట మాట్లాడితే.. 48 గంటల నిషేధం విధించారు అని కేటీఆర్ తెలిపారు. బడా భాయ్.. చోటా భాయ్ కన్నుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం పని చేయకపోతే.. తామిచ్చిన 27 ఫిర్యాదులపై స్పందించాలి. రేవంత్ మీద 8, మరో 19 ఫిర్యాదులు మిగతా పార్టీ నాయకులు, వారి వైఖరి మీద ఈసీకి ఫిర్యాదు చేశాం. ఒక్కటంటే ఒక్కదాని మీద కూడా చర్య లేదు. కొండా సురేఖకు మందలింపు తప్ప ఒక్కటంటే ఒక్క చర్య లేదు. వారి ప్రచారాన్ని నిషేధించలేదు. కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించగానే కాంగ్రెస్‌కు, బీజేపీకి దడ పుట్టింది. స్టేట్‌లో ఇంటెలిజెన్స్ రిపోర్ట్, కేంద్రంలో ఐబీ రిపోర్టు ఎప్పటికప్పుడు ఇస్తున్నాయి. కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మంచి స్పందన వస్తుందని ఆ పార్టీలకు కంటగింపుగా మారింది. 2014లో బడా భాయ్ చేసిన మోసం, 2023లో చోటా భాయ్ చేసిన మోసాన్ని పూసగుచ్చినట్టు ప్రజలకు వివరిస్తుంటే.. తట్టుకోలేక ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇది ఒక పన్నాగం అనేది పార్టీ స్థిరమైన అభిప్రాయం అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రకు జనస్పందన చూసిన తర్వాత రెండు పార్టీలకు నిద్ర పట్టడం లేదు. 8 -12 సీట్లు బీఆర్ఎస్‌కు వస్తున్నాయని సర్వేలు వస్తున్నాయి. మొన్నటి దాకా బీఆర్ఎస్‌ను ఒక్క సీటు కూడా గెలవనివ్వం అని అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర తర్వాత వస్తున్న స్పందనను జీర్ణించుకోలేక ఇద్దరు కూడబలుక్కొని కేసీఆర్‌ను ప్రజల వద్దకు వెళ్లనీయకుండా ఆపడం అప్రజాస్వామిక చర్య. ప్రజలు దీనికి ఓటుతోనే సమాధానం చెప్తారని అనుకుంటున్నాను అని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి ఇంకా చండాలంగా మాట్లాడారు. ఆ మాటలు మేం అనేందుకు సిగ్గు అనిపిస్తుంది. ఆయన మాటలపై ఫిర్యాదు చేస్తే.. గోడకు చెప్పుకున్నట్టే ఉంది కానీ ఈసీ నుంచి స్పందన లేదు. కానీ కేసీఆర్ పట్ల రాకెట్ వేగంతో స్పందించి నిషేధం విధించారు. మీది నిజంగా స్వయం ప్రతిపత్తి సంస్థ అయితే.. ఎందుకు మోదీ మీద చర్యల్లేవు. మోదీకి నోటీసులు ఇవ్వాలంటే ఎందుకు వణికి చచ్చిపోతున్నారు. నడ్డాకు ఎందుకు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి విషయంలో మీ గొంతు ఎందుకు పెగడలం లేదు..? 48 గంటల పాటు కేసీఆర్ ప్రచారాన్ని నిషేధించొచ్చు కానీ కేసీఆర్ తయారు చేసిన సైన్యాన్ని మీరు అడ్డుకోలేరు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న మోదీకి, అమిత్ షాకు నోటీసులు జారీ చేయరు. కానీ ఆవేదనతో మాట్లాడిన కేసీఆర్‌కు మాత్రం నోటీసులు జారీ చేసి, 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం విధించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.



# సార్వత్రిక సమరం

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
3
03 మే 2024


# ఇక మిగిలింది 10 రోజులే..



- ప్రధాన పార్టీల్లో టెన్షన్.. టెన్షన్..
- ఆసక్తికరంగా వరంగల్ పార్లమెంట్ రాజకీయం..
- ప్రచారంలో దూకుడు పెంచిన నేతలు..
- వ్యూహాత్మకంగా అడుగులు..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, మే 2 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన జిల్లా.. రాష్ట్ర సాధనకు కీలక మంత్రాంగం నడిపిన ఖిల్లా.. ఉత్తర తెలంగాణ కేంద్రమైన ఓరుగల్లు.. తెలంగాణ రాష్ట్రానికి ఓ పోరు సైరన్.. ఇక్కడ రాజకీయాలు ఎప్పుడూ ఆసక్తికరమే.. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోట. మధ్యలో పసుపు జెండా రెపరెపలాడినా.. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి వరంగల్ పార్లమెంట్ గులాబీ సేనకు పెట్టని కోటగా మారింది.. తెలంగాణలో రాజకీయం సెగలు కక్కుతున్న వేళ.. వరంగల్ పార్లమెంట్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది.. మరి ఇక్కడ పొలిటికల్ పిక్చర్ ఏం చెప్తోంది.. ఏ పార్టీ సీన్ ఏంటి.. సవాళ్లు ఏంటి ? గడ్డ పరిస్థితులెవరికి? గట్టెక్కేదెవరు ? కమలం వికసిస్తుందా.. సీను మారుతుందా.. నాటి జాయింట్ కిల్లర్ ఫార్ములా కమలదళంతో కవాతు చేయిస్తుందా.. ఓటర్లు కోరుకుంటున్న నేతలెవరు? పార్లమెంట్ ఎన్నికల వేళ ఇక్కడ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.. పోలింగ్ కు ఇక పదిరోజులు మాత్రమే ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు, పార్టీల నేతలు దూకుడు పెంచారు.. దీంతో ఇక్కడ రాజకీయాలు హీటెక్కాయి..

తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అంత ప్రాధాన్యత కలిగిన జిల్లా ఉమ్మడి వరంగల్. ఉద్యమాల ఖిల్లాగా ఉన్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం రాజకీయ పార్టీలకు కీలకమైన స్థానం. 1977లో వరంగల్ పార్లమెంట్ స్థానం ఏర్పాటుకాగా, ఆరుసార్లు కాంగ్రెస్, రెండుసార్లు టీడీపీ విజయం సాధించాయి. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత గులాబీసేనకు వరంగల్ పెట్టనికోటగా మారింది. పసునూరి దయాకర్ విజయం సాధించి, ఎంపీ అయ్యారు. అప్పట్లో అనూహ్యంగా అవకాశం దక్కించుకొని 2015లో విజయం సాధించిన దయాకర్.. 2019లోనూ గెలుపొందారు. అయితే రాజకీయం ఇప్పుడు ఇక్కడ పూర్తిగా మారిపోయింది. రోజుకో రకంగా అన్నట్లు పొలిటికల్ పరిణామాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిణామాలు సిట్టింగ్ ఎంపీ పసునూరి దయార్‌కు అనుకూలంగా లేకపోవడంతో ఏ పార్టీ నుండి టికెట్ లభించలేదు. ప్రస్తుతం ప్రధాన పార్టీలు అయిన బీజేపీ నుండి ఆరూరి రమేష్, కాంగ్రెస్ నుండి కడియం కావ్య, బీఆర్ఎస్ నుండి మారపెల్లి సుధీర్ కుమార్ లు ఎంపీ బరిలో ఉన్నారు. వరంగల్ గడ్డపై జెండా ఎగరేసేది ఎవరోననే ఉత్కంఠకు కొద్దిరోజుల్లో తెరపడనుంది.


### ప్రధాన పార్టీల్లో టెన్షన్.. టెన్షన్..

ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో ప్రధాన పార్టీ అభ్యర్థులు, నేతల్లో టెన్షన్ మొదలైంది. ఎవరికి వారు తమదైనశైలిలో పావులు కదుపుతూ ముందుకు సాగుతున్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ప్రధానంగా బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్, కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యల మధ్య పోరు రసవత్తరంగా ఉంది. ఈ పోరులో బీజేపి అభ్యర్థికి అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ పోలింగ్ నాటికి ఏ పార్టీ ఎలా వ్యూహాలు అనుసరిస్తుంది, ఓటర్లను ఎలా ఆకట్టుకుంటారో దానిపై ఫలితాలు ఆధారపడి ఉన్నాయి.

### దూకుడు పెంచిన ప్రధాన పార్టీలు..

ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రధాన పార్టీల నేతలు దూకుడు పెంచాయి. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆయా పార్టీల అభ్యర్థుల సూచనల మేరకు రోజువారి షెడ్యూల్ పెట్టుకుని పర్యటనలు చేస్తున్నారు. ఎంపీ అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటి నుండి అడపాదడపా సమావేశాలు నిర్వహిస్తూ నేతలు ముందుకు సాగడంతో, క్షేత్రస్థాయిలో ఎన్నికల సందడి కనిపించలేదు. కానీ ప్రచారాలకు సమయం ఎక్కువ లేకపోవడంతో గత రెండురోజుల నుండి ఆయా పార్టీల ముఖ్య నేతలు గ్రామాలు పర్యటిస్తూ తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థిస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు. ఓ వైపు ఎండలు బాగా మండిపోతుండడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో పర్యటనలు చేస్తున్నారు. అభ్యర్థులు, ముఖ్యనేతల పర్యటనలతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది.

## రన్నింగ్ కామెంటరీ



ఉంటాయో లేదో
ప్రస్తుత రిజర్వేషన్లు
గజిబిజీ ప్రకటనల్లో
కొట్టుకుపోతున్న ఓటర్లు

నేతలకు కావాలి
ఓట్లు దండుకోవడం
ప్రజలకు కావాలి
సుపరిపాలన
అందించడం

- పీఎస్ రవీంద్ర

# ముంపు గ్రామాల ప్రజలకు తోడుంటా

- బండి సంజయ్.. రాజన్న గుడికి ఎన్ని నిధులు తెచ్చావ్?
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 2 (జనంసాక్షి) :** ముంపు గ్రామాల సమస్యలు తెలిసిన వాడిగా మీ సమస్యల పరిష్కారానికి మీకు తోడుగా ఉంటానని, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం, సంకెపల్లి గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ ఐదు సంవత్సరాల కాలంలో ముంపు గ్రామంలో సమస్యలు ఏం పరిష్కారం చేశాడని, రాజన్న ఆలయానికి ఏం నిధులు తెచ్చాడని ఆయన ప్రశ్నించారు.ఈ నెల 13 న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాజన్న సాక్షిగా ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన మాటను కేసీఆర్ తప్పారని, రాష్ట్రంలో బిఆర్ఎస్ పని అయి పోయిందన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ వారు ఏనాడు కూడా ప్రజలను పట్టించుకోలేదన్నారు. బండి సంజయ్ రాజన్నకు అణా పైసా అయిన తెచ్చావా? అని ప్రశ్నించారు. దేశంలో 400 సీట్లు ఇవ్వాలని బీజేపి వారు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.మూడో సారి బీజేపి అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ,బీసీ లకు రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, మన ఓట్లతో గెలిచిన బండి సంజయ్ ముంపు గ్రామాలకు ఎప్పుడూ అయిన వచ్చావా..ముంపు గ్రామాల సమస్యలపై ఆయనకు చిత్త శుద్ధి లేదన్నారు. ముంపు గ్రామాల సమస్యలపై గతంలో పీసీసీ హోదాలో రేవంత్ రెడ్డి సంకపల్లి లో బస చేశారని, మన సమస్యలు ముఖ్యమంత్రికి తెలుసు త్వరలోనే వాటికి పరిష్కారం కొరకు రూ 5లక్షల 4 వేలు ఇస్తమాన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ముంపు గ్రామాల సమస్యలను ప్రస్తావించనని, సమస్యలపై వెనక్కి పోయే ప్రశ్నే లేదని, త్వరలో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేస్తమని, గతంలో జిల్లా కలెక్టర్ తో సమావేశంలో చర్చించామన్నారు. మత్స్యకారులకు ఫిషరిష్ కల్చర్ ద్వారా ఉపాధి కల్పిస్తున్నమని, అనుపురంలో కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నామని, మిలెట్ల తయారీ ద్వార ఉపాధి కల్పిస్తున్నమని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మాట ఇచ్చాం దాని ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పాంచ్ న్యాయ పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తమని, బీజేపీ వారు రాముడితో, అక్షింతలతో రాజకీయం చేస్తున్నదని, దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలన్నారు. గతంలో వినోద్ కుమార్ కు, బండి సంజయ్‌కు అవకాం ఇచ్చారని, ఈసారి రాజేందర్‌రావుకు ఒక్క అవకాసం ఇవ్వాలన్నారు. మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలించాలన్నారు. ఆయన వెంట నాయకులు పిల్లి కనకయ్య,గాలిపెల్లి స్వామి గౌడ్, రామ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ఇటిక్యాల రాజు, సిలవేని మల్లేశం, కత్తి కనకయ్యలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తానా-తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా
# డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్



**కరీంనగర్ బ్యూరో, మే 02 (జనం సాక్షి) :** తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ (తానా) 2024 - 25 సంవత్సరానికి జరిగిన కార్యవర్గ ఎన్నికలలో తెలంగాణ జోన్ 2 నుండి వైస్ ప్రెసిడెంట్ గా స్థానిక వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్లుగా వ్యవహరించిన డాక్టర్ సిఆర్ కె.ప్రసాద్ జోన్ 1, డాక్టర్ రమణ పూజారి జోన్ 2, డాక్టర్ కె.అశోక్ రెడ్డి జోన్ 3 లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ... కొత్త జిల్లాల్లో తానా నూతన బ్రాంచీలను ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని అలాగే ప్రైవేట్ హాస్పత్రులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నా ఎన్నికకు సహకరించిన డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తానా వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ఎన్నికవ్వడం ఎంతో సంతోషమని డాక్టర్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి , డాక్టర్ జగన్మోహన్ రావు, డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ బి.ఎన్.రావు, డాక్టర్ రామ్ కిరణ్, డాక్టర్ రమణా చారి, డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సునీల్ రాజ్, డాక్టర్ ఆర్.శశికాంత్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ వినయ్, డాక్టర్ వసంతరావు, డాక్టర్ బంగారుసామి, డాక్టర్ ఎంఎల్ ఎన్ రెడ్డి, డాక్టర్ కె.రాజేశ్వర్ ఇ.ఎన్ టి సర్జన్, డాక్టర్ సాయి మేఘన, అలయన్స్ క్లబ్ ముఖ్య నేతలైన ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కుమారస్వామి, గవర్నర్ చెరిమల వెంకటేశ్వర్లు, సిద్దుల బాలకృష్ణ , గాలిపెల్లి నాగేశ్వర్, చీకోటి శ్రీనివాస్ గాంధీ, భూపతి చిరంజీవి, ఎస్ఆర్ఆర్ విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు బుర్ర మధుసూదన్ రెడ్డి, పలువురు పుర ప్రముఖులు అభినందనలు, తమ తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.

# రాహుల్‌ను ప్రధానిని చేసే ఎన్నికలివీ!

- న్యాయానికి అన్యాయానికి జరిగే ఎన్నికలివి
- కాంగ్రెస్‌తోనే దేశంలో సంక్షేమం
- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు



**వీణవంక, మే2 (జనంసాక్షి) :** రాహుల్ గాంధీని ప్రధానిని చేసే ఎన్నికలివి అని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్‌రావు అన్నారు. వీణవంక మండల కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్‌లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబుతో కలిసి ఆయన మాట్లాడారు. న్యాయానికి అన్యాయం జరిగే ఎన్నికలు ధర్మానికి ఆ ధర్మానికి జరిగే ఎన్నికలివీ అని అన్నారు. దేశంలో బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు ఆకాశాన్నీ అంటాయన్నారు. కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ లాంటివారు శ్రీరాముని దేవుని పేరు చెప్పి బిజెపి నాయకులు ఓట్లు అడుగుతున్నారని, అభివృద్ధి చేయకుండా దేవుని పేరు చెప్పి రాజకీయం చేయడం బిజెపి పార్టీకే దక్కిందని తెలిపారు. రాముని గుడి ఏర్పాటు పూర్తి కాకముందే దేశమంతా అక్షింతలు పంచడం అంటే దాని అర్థం బిజెపికే తెలియాలన్నారు. మూడోసారి బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే అన్ని రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్నారని తెలిపారు. బిజెపిని ఓడించకపోతే మన కన్నును మనమే పొడుచుకున్న వాళ్ళమవుతామని అన్నారు.

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ వీణవంక మండల కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కార్నర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు ప్రచారంలో ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ వీణవంక మండలం నుండి అధిక మెజార్టీ ఇచ్చి మన కరీంనగర్ ఎంపీ గెలుపుకు తోడ్పడాలని ప్రజలను వేడుకున్నారన్నారు. రిజర్వేషన్ అనేది చాలా ముఖ్యము దాని రద్దు చేయడం బిజెపి చూస్తుందన్నారు. 6 గ్యారంటీలు ప్రతి ఒక్కరికి అందే వరకు నిర్వామంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మేటి సమ్మిరెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, ఎండి సాహెబ్ హుస్సేన్, చింతల శ్యాంసుందర్ రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, పంజాల సతీష్, నల్ల కొండల్ రెడ్డి, ఊదారపు నరసింహ చారి, జీడి దేవేందర్, పానుగంటి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ డోర్ టు డోర్ ప్రచారం



**కరీంనగర్ బ్యూరో, మే 02 (జనం సాక్షి) :** నగరంలో అన్ని డివిజన్లలో విస్తృతంగా డోర్ టు డోర్ ప్రచారం జరుగుతుందని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. అందరు ముఖ్య నాయకులు తమ తమ డివిజన్లలో పాల్గొంటున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కూతుళ్ళు రచన, రితిక, స్నేహ ప్రతి రోజు ప్రచారంలో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఏవిధంగా ప్రజలు సంక్షేమ పథకాలు పొందుతారో ఇంటిటికి వెళ్లి వివరిస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. చైతన్యపురిలో ప్రచారం చేస్తూ మహాశక్తి దేవాలయంలో రాజేందర్ రావు కూతుళ్ళు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యుడు మామిడి సత్యనారాయణ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అమరేందర్ రావు, ఎల్లందుల మల్లేశం, తమ్మడి ఎజ్రా, గన్ను మహేందర్ రెడ్డి, వెన్నం రజిత, శిరీష్, కీర్తి కుమార్, బషీర్ తదితులు పాల్గొన్నారు.

## రాముని మొక్కుదాం.. బిజెపిని తొక్కుదాం..



**కరీంనగర్ బ్యూరో / జమ్మికుంట, మే 02 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు , రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ నియోజక వర్గం ఇంచార్జీ ఒడితల ప్రణవ్ బాబు లతో కలిసి హుజూరాబాద్ నియోజక వర్గంలోని జమ్మికుంట , ఇందకుంట, వీణవంక మండలాలలో రోడ్ షోలలో ప్రజలతో మమేకమై ప్రసంగించారు. 4 నెలల క్రితం తెలంగాణ బచావో నినాదంతో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టామని, మే13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి హటావో భారత్ బచావో నినాదాన్ని అమలు చేసి బిజెపి (పువ్వు) పార్టీని పాతాళానికి తొక్కేద్దామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వడితల ప్రణవ్ తో కలిసి ఆయా మండలాల్లో రోడ్ షోలు నిర్వహించి కార్నర్ మీటింగ్ లలో ప్రసంగించారు. దేశంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు బిజెపి నియంత పాలనే కారణమని ఆరోపించారు. దేశ జనాభాలో 80 శాతం మంది హిందు వులు ఉంటే రాముడు బీజేపీ పార్టీకే సొంతమైనట్టు బండి సంజయ్ వ్యాఖ్యలున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇక కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే నిత్యవసరాల ధరలు తగ్గిస్తుందని, పెట్రోల్ ధరలు 60 నుండి 65 రూపాయల చేరుతుందని, జిఎస్టి 18 నుంచి 12% తగ్గించబడుతుందని హామీ ఇచ్చారు. వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ... కరీంనగర్ ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సిగా పనిచేసిన తన తండ్రి దివంగత జగపతిరావు నియోజక వర్గంలోని సీనియర్లు చాలా మందికి తెలుసుని, తను కూడా ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తూ ప్రజలకు తోడుంటానని హామీ ఇచ్చారు. గత సార్వత్రిక ఎన్నికలో బీ.ఆర్.ఎస్ ను బొందపెట్టినట్లు ఈసారి బిజెపిని పాతాళానికి తొక్కుదామని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపి పెద్దలు అమిత్ షా, కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్, ఆ పార్టీ సీఎం యోగిలు ఓటమి భయంతో మతి భ్రమించి నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని అంబేద్కర్ విగ్రహాలు తొలగిస్తామని రిజర్వేషన్లు రూపు మాపుతామని మత, ప్రాంతాల మధ్య విదేశాలు సృష్టించేందుకు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇక కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకొస్తే జీఎస్టీని తగ్గించి వస్తువుల ధరలను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చి రామరాజ్యం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నువ్ రాష్ట్ర అధ్యక్షునిగా చేసిన
# అవినీతిపై చర్చకు సిద్ధమా బండీ..?

- టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు



**కరీంనగర్ బ్యూరో, మే 02 (జనం సాక్షి) :** 'బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా నువ్ చేసిన అవినీతిపై చర్చకు సిద్ధమా?' అని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు సవాల్ విసిరారు. టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనిణి రోహిత్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని స్థానిక మైత్రి హొటల్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. మొదట నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పీసీసీ కార్యదర్శులు వైద్యుల అంజన్ కుమార్, రహమాత్ హుస్సేన్, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, బీసీ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ ఆకారపు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ముక్త కంఠంతో పొన్నం ప్రభాకర్‌పై రాణి రుద్రమదేవి చేసిన నిరధారణ ఆరోపణలు వెంటనే ఉపసంహరించుకోవడంతో పాటు క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తర్వాత టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ... రాణి రుద్రమదేవి నిజానిజాలను పూర్తిగా తెలుసుకొని ఆరోపణలు చేయాలని, మచ్చలేని మహా నాయకుడు పొన్నం ప్రభాకర్ రని, కొత్త కారులో చెక్కర్లు కొడుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.


**Format C-1**
**(For candidate to publish in Newspapers, TV)**

Declaration about criminal cases,
(As per the judgment dated 25 September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors.Vs. Union of india & Anr)

Name and address of candidate : SURESH KUMAR SHETKAR S/O SHIVARAO SHETKAR H.No.1-4-126, Ram Mandir Gallly, Narayankhed, Narayankhed(M), Dist: Sangareddy, Telangana. 502286.
Name of the Party : INDIAN NATIONAL CONGRESS (INC)
(Independent candidates should write " Independent" here)
Name of Election :GENERAL ELECTION TO THE HOUSE OF PEOPLE
Name of the Constituency : 5-ZAHEERABAD PARLIAMENTARY CONSTITUENCY

I SURESH KUMAR SHETKAR (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No | Name of Court | Case No. and Date | Status of Case | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM NARAYAN KHED | Cr.No.107/ 2020 | Stay Pending before the Hon'ble High Court Vide IA No. 2 of 2020 in CRLP No. 2385 of 2020 | U/s 406,409,420 r/w 34 IPC. 156(3) Cr.P.C of PS Narayankhed In the year 2015 the said GPA holder Suresh Kumar Shetkar S/o Shivarao Shetkar and his brothers sold out open plot in Sy.No. 56/1 vide plot No. 6 for an extent 100 yards to one Smt. Lalitha Bai W/o Pandari Rao and got registered the same on her name vide document No. 3637/2015. When she started house construction work, the complainant Smt. Allapur Vidyavathi R/o H.No. 1-6-41, Near Rajeev Chowk, Raipally Road Narayankhed Town, raised objection as said land plot is belongs to her and alleged that the above persons intentionally sold her plot to Lalitha bai with forgey documents. Case is UI for collection of evidence |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No | Name of the court & date(s) of order (s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment Imposed | |
|---|---|---|---|---|
| 1 | NIL | NIL | NIL | NIL |

* In the case of election to council of State or election of Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.


Sd/-
SURESH KUMAR SHETKAR
5-ZAHEERABAD PARLIAMENTARY CONSTITUENCY

# సమానత్వ దేశం కోసం కలలు కంటున్న డాక్టర్ కఫీల్ ఖాన్

**(గోరఖ్ పూర్ ఆసుపత్రి ఘోర విషాదం పుస్తక సమీక్ష)**

**'పిచ్చెక్కినట్లు ప్రతి ఒక్కరిని పిలిచాను. ప్రాధేయపడ్డాను. పరుగులు పెట్టాను. కారులో తిరిగాను. ఆజ్ఞలు జారీ చేశాను. గట్టిగా అరిచాను. పెడబొబ్బలు పెట్టాను. ఓదార్చాను. డబ్బులు ఖర్చు పెట్టాను. అప్పు చేశాను. ఏడ్చాను. మనిషిగా నేను ఏమి చేయగలనో అన్నీ చేశాను.' ( పేజీ 234)**

భారతదేశంలోని ఒక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుర్కొన్న ఘోర విషాదం నాడు ఒక బాధ్యతాయుతమైన వైద్యుడి హృదయం స్పందించిన విధానం పై వాక్యాల్లో చూస్తాం.అది 2017 ఆగస్టు 10, 11 సెలవులో ఉన్న డాక్టర్ కఫీల్ ఖాన్ కి ఒక మెసేజ్ రావడంతో సినిమా ఫక్కీలో కారు తీసుకుని ఇంటినుంచి బయలుదేరాడు. గోరఖ్పూర్ డి ఆర్ డి మెడికల్ కాలేజీలో ఆక్సిజన్ సిలిండర్ నిండుకుంది అనేది ఆ మెసేజ్ సారాంశం. హాస్పిటల్ లో పరిస్థితి భయంకరంగా ఉంది. ఎక్కడో అణుబాంబు పడినట్లు పిల్లలు ఒక్కొక్కరు ఆక్సిజన్ దొరక్క ప్రాణాల్ని విడుస్తున్నారు. అత్యంత వేదనాభరితమైన పరిస్థితి. ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. ఎవరికి ఫోన్ చేసినా సరైన స్పందన రావడం లేదు. సీనియర్ ఆఫీసర్ల నుంచి ఏ రకమైన స్పందన కనిపించడం లేదు. మార్కెట్లో ఆక్సిజన్ తేగలిగితే బాగుంటుంది. ఎక్కడ దొరికితే అక్కడ తేడానికి బయలుదేరాడు. దాంతోపాటు ఏ కంపెనీ నుండి సిలిండర్లు దొరికినా సరే వెంటనే తెప్పించే ప్రయత్నం ఆరంభించాడు ఆ రాత్రి. ఇలాంటి సన్నివేశాలు నిజ జీవితంలో కనిపిస్తాయో లేదో మనం ఊహించలేం. మరోవైపు సొంత పర్సునుండి డబ్బులు తీశాడు. కరెన్సీ చెల్లిపోతే ఏటీఎం కార్డు స్టాఫ్ కి ఇచ్చి డబ్బులు తెమ్మని చెప్పాడు. ఆక్సిజన్ సిలిండర్లు తేవడానికి సిద్ధమైన వారు తమకు వెంటనే డబ్బులు కావాలనీ, హాస్పిటల్ నుండి డబ్బులు దొరికేటప్పటికీ కొన్ని నెలలు పట్టేస్తాయనీ అంటే అందుకున్న క్షణమే డబ్బులు ఇస్తానని మాట ఇచ్చి తన సొంత డబ్బుల్ని ఇచ్చి ఆ కాస్త ఆక్సిజన్ సేకరించాడు. దగ్గర్లో ఉన్న హాస్పిటల్స్ లోకి వెళ్లి బతిమాలి ఒకటి, రెండు సిలిండర్లు సేకరించగలిగాడు. అవన్నీ కూడా వాహనంలో ఎక్కించి హాస్పిటల్ కి యుద్ధ ప్రాతిపదికలో వచ్చాడు. హాస్పిటల్ సిబ్బంది ఇలాంటి కనీ వినీ ఎరగని సంఘటన చూసి భయపడుతుంటే, వారికి ధైర్యం చెప్పాడు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్ని మనం ఎదుర్కొని రోగుల కుటుంబాలకు ధైర్యం చెప్పాలి. మనమే భయపడిపోతే ఎలా అని తన సహోద్యోగులకి ధైర్యం చెప్పాడు. సిలిండర్ ద్వారా ఆక్సిజన్ అందకపోతే ఇతర మార్గాలు ఏరకంగా ఉపయోగించి ప్రాణం కాపాడొచ్చో అవి కూడా తమ స్టాఫ్ కు నేర్పించాడు. తను డెమో చేసి ఇతరులకు చూడమని ప్రతి ఒక్కరిని అలానే ప్రయత్నించమని చెప్పాడు. మరోవైపు, ఏ మూల, ఏ పక్కన, ఏ ఆక్సిజన్ సిలిండర్లు దొరుకుతున్నాయో తేవడానికి, తెప్పించడానికి ఆ రాత్రంతా కూడా ప్రయత్నం చేశాడు. రోడ్లన్నీ తిరిగాడు. ఇదంతా అర్థం కాని పేషెంట్ల కుటుంబాలు నిందిస్తున్నా, కోపగిస్తున్నా అవన్నీ కూడా పట్టించుకోకుండా, తన బాధ్యతను గుర్తు చేసుకుంటూ బాధ్యతనుండి తప్పించుకోకుండా పనిచేశాడు. సెలవు రోజు కూడా హాస్పిటల్ కి వచ్చి తన విధుల్ని నిర్వర్తించాడు. వైద్యుడుగా తన బాధ్యతల్ని నిర్వర్తించాడు. హాస్పిటల్ లోని సన్నివేశాలు ఒక సినిమాలోని సన్నివేశంలా ఉన్నాయి. రోగులకు ఆక్సిజన్ అందడం లేదు. ఆక్సిజన్ ఎలా దొరుకుతుందో తెలియడం లేదు. ప్రాణాలను ఎలా కాపాడాలో అర్థం కావడం లేదు. పేషెంట్ల కుటుంబాలు అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నారు. ఏడుపులు,ఆక్రందనలు,కేకల మధ్య ప్రాణాలను నిలబెట్టాలన్న తాపత్రయం.




ఇది నవల కాదు. సినిమా కాదు. నిజ జీవితం. ఇంత నిబద్ధతతో ఉద్యోగ నిర్వహణ చేసిన డాక్టర్ కఫీల్ ఖాన్ జైల్లో గడపాల్సి వచ్చింది. కటకటాలు చూడాల్సి వచ్చింది. జైల్లో ఏనాడూ ఊహించని చేదుఅనుభవాలు. ఒక వైద్యుడు అయి ఉండి టాయిలెట్లను క్లీన్ చేయాల్సి వచ్చింది.ఎన్నో అవమానాలు. లాఠీలు కూడా శరీరం మీద పడ్డాయి. ఇలాంటి దుర్మార్గమైన వ్యవస్థ యొక్క నిజస్వరూపాన్ని, విష స్వరూపాన్ని డాక్టర్ కఫీల్ ఖాన్ ఈ పుస్తకంలో మనకు అందిస్తున్నారు. డాక్టర్ కఫీల్ ఖాన్ ఇంగ్లీషులో రాసిన ఈ పుస్తకాన్ని వి. విజయకుమార్ గారు తెలుగులో అనువదించారు. 'గోరఖ్ పూర్ ఆసుపత్రి ఘోర విషాదం. ఆనాటి వైద్య సంక్షోభపు జ్ఞాపకాలు' అనే టైటిల్ తో ఈ తెలుగు పుస్తకాన్ని నవ తెలంగాణ పబ్లిషింగ్ హౌస్ వారు ప్రచురించారు. 304 పేజీల ఈ పుస్తకం చదువుతుంటే ఇది అనువాదంగా మనకు అనిపించదు. విజయ్ కుమార్ గారు పుస్తకాన్ని ఎంత చక్కగా, ఎంత సరళంగా అనువాదం చేశారూ అంటే ఒక ఒరిజినల్ రచన చదువుతున్నట్టే ఉంటుంది. ఏదో అనువాద పుస్తకం చదివినట్టు మనకు ఎక్కడా అనిపించదు. ఒకసారి మొదటి పేజీ ఆరంభిస్తే, చివరి పేజీకి మనం వెళ్లాల్సిందే. వెళ్లకుండా ఉండలేం. అత్యంత సహజమైన, సరళమైన వాడుక భాషతో పుస్తకానికి పూర్తి న్యాయం చేశారు.

తన జీవితంలో ఎదుర్కొన్న అనుభవాలను పుస్తక రూపంలో డాక్టర్ కఫీల్ ఖాన్ నిక్షిప్తం చేశాడు. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం దాచేసిన నిజాన్ని వెలికి తీశాడు. ప్రజల ముందు ఉంచాడు. లక్షలకొలది బకాయిలు చెల్లింపులు లేక ఆయా కంపెనీలు ఆక్సిజన్ సిలిండర్ లను ఆపెయ్యడం వెనుక వ్యవస్థ అత్యంత బాధ్యతారాహిత్యం, అవినీతి ప్రజల ముందు ఉంచాడు పుస్తకం రూపంలో. ప్రజలే న్యాయనిర్ణేతలు. ప్రజలే చరిత్ర నిర్మాతలు. స్వభావసిద్ధంగా డాక్టర్ కఫీల్ ఖాన్ ఉద్యమకారుడు కాదు. పరిస్థితులే ఆయన్ని ఉద్యమకారుడిగా మార్చాయి. ఆయన జీవిత నేపథ్యం కూడా మధ్య తరగతికంటే కాస్త ఉన్నతంగా, బాదరబందీలు లేని కుటుంబం. ఫలానాది నాకు కావాలి అని పోరాటం చేయాల్సిన అవసరం ఆయనకి గత జీవితంలో లేదు. తనకు అన్యాయం జరిగింది. తనకు ఫలానాది దొరకడం లేదు అనే పరిస్థితి కాదు ఆయనది. అందరిలాగానే ఎంబిబిఎస్, ఎండి చేశాడు. గ్యాంగ్ టాక్ నుండి గోరఖ్ పూర్ వచ్చి పిల్లల వైద్యుడిగా చేరాడు. ఒక జూనియర్ డాక్టర్ గా పనిచేస్తున్నాడు. స్పందన, మానవత్వం, మంచి విలువలు జీర్ణం చేసుకున్న డాక్టర్ కఫీల్ ఖాన్ అవి లేని ఒక దుర్మార్గమైన వ్యవస్థలో నలిగిపోయాడు. రాజకీయ నాయకుల, అధికారుల బాధ్యతారాహిత్యంలో, మత రాజకీయాల్లో తను చిక్కుకున్నాడు. సమిధ అయ్యాడు. వారి తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి ఆయన్ని బలి పశువుగా వాడుకున్నారు. దొంగగా, ఉగ్రవాదిగా ట్రోల్ చేశారు. అయన మతాన్ని కూడా వాడుకొని రాజకీయం రంగు పూశారు. ఉద్యోగం నుండి సస్పెండ్ చేశారు. ఎన్నో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం సరిగా అందదు. డాక్టర్లు సరిగా ఉండరు. బెడ్లు సరిగ్గా ఉండవు. అయినా సరే, అత్యంత విలువైన, అవసరమైన ఆక్సిజన్ సరిగా ఉండకపోవడం అన్నది మనం ఇంతవరకు భారతదేశం మొత్తం మీద ఎక్కడా విని ఉండం.

'నేషనల్ లిస్ట్ ఆఫ్ ఎసెన్షియల్ మెడిసిన్స్ ఇంకా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మోడల్ లిస్టులో మెడికల్ ఆక్సిజన్ ని ప్రాణాలను రక్షించే ముందుగా నమోదు చేసి ఉంచారు' (పేజీ 40). డాక్టర్ కఫీల్ ఖాన్ రాస్తున్నారు.

ఇలాంటి అత్యంత అవసరమైన ఆక్సిజన్ సరఫరా నిజజీవితంలో నిలిచిపోవడం ఏమిటి? మనకు ఆశ్చర్యం కలిగించే విషయం. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తన ఘోర వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి తనను కటకటాలను చూపించారు. తప్పుడు కేసులు పెట్టారు. ఒక వైద్యుడు ప్రజలకు, రోగులకు వైద్యం ఇవ్వాల్సిన మౌలిక హక్కుల నుండి దూరం చేశారు. ఒక వైద్యుడు పిల్లల హాస్పిటల్ లో ఉండి వైద్య సేవలో ఉంటే రోగులకు, ప్రజలకు ఎంతో సహకారం దొరుకుతుంది. అలాంటి ఒక వైద్యుడ్ని జైల్లోకి తోశారు. దాదాపు 8 నెలలు డాక్టర్ కఫీల్ ఖాన్ అత్యంత దారుణంగా మానసిక క్షోభను అనుభవిస్తూ జైల్లో మగ్గాడు. కరడుగట్టిన నేరస్తుల మధ్య, దోమల మధ్య, ఈగల మధ్య, చాలీచాలని స్థలంలో కూర్చుంటూ, పడుకుంటూ, ఏడుస్తూ కన్నీళ్లు పెట్టుకుంటూ దారి తెలియని జీవితాన్ని అనుభవించాడు. ఒకవేళ ఈ పుస్తకమే రాకపోయి ఉంటే, మనకు డాక్టర్ కఫీల్ ఖాన్ బాధ, దుర్మార్గమైన వ్యవస్థ నిజస్వరూపం అర్థంకాకపోయి ఉండేది. ఈ కోణంలో ఈ రచన ఒక వ్యక్తి చరిత్ర మాత్రమే కాదు. ఒక వ్యవస్థను అర్థం చేసుకోవడానికి, అనారోగ్యంగా ఉన్న సమాజాన్ని సరి చేసుకోవడానికి ఇదో సామాజిక అస్త్రం. అయన ఏ నేరం చెయ్యలేదు. ఎలాంటి ఆధారాలను ప్రభుత్వం కోర్టుకి చూపించలేకపోయింది. అయినా సరే కనీసం బెయిల్ ఇవ్వడానికి కూడా ఎన్నో రకాల అడ్డు గోడల్ని పెట్టారు. మీడియా ట్రోలింగ్ చేసింది. ఒకవైపు తనని జైల్లో పెట్టారు. మరోవైపు తన కుటుంబం ఏ నేరం చేయకపోయినా ఇందులో ఏ భాగం లేకపోయినా ఆ విషాద రాత్రి తమకేమీ తెలియని అమాయకమైన ఆ కుటుంబాన్ని ఎన్నెన్నో రోజులు పోలీస్ సోధాలతో మానసిక క్షోభకు గురి చేశారు. భార్య తాను నడుపుకుంటున్న ఒక ఆస్పత్రినీ మూసేశారు. ఆర్థికంగా దెబ్బతీశారు. సామాజికంగా నరకం చూపించారు. అన్ని రకాలుగా కూడా కుటుంబం అత్యంత క్షోభను అనుభవించింది. అయినా సరే డాక్టర్ కఫీల్ ఖాన్ ఆత్మ స్థైర్యం కోల్పోలేదు. మరింత బలపడ్డాడు. దుర్మార్గమైన వ్యవస్థతో పోరాడాడు. ఇలా రాస్తున్నారు.

"నన్ను జైలు ఊచల వెనుక ఉంచి, నాపై మానసిక, శారీరక హింస ప్రయోగిస్తూ, నన్ను గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ద్వారా, వాళ్ళు నా దేశపు మత ప్రసక్తి లేని ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పోరాడాలనుకునే నా ఉత్సాహాన్నీ, నా దృఢ సంకల్పాన్నీ వాళ్ళు చెదరగొట్టలేరు. '

పుస్తకం డైరీ లా కాకుండా ఒక నవలలా ఉంది. ఈ పుస్తకంలో అతని జీవితం హాస్పిటల్ నుండి ఆరంభమై ఎన్నో రోజులవరకు కొనసాగుతుంది. సంఘటన జరిగిన నాలుగో సంవత్సరానికి పుస్తకం కాపీని సిద్ధం చేశానని ఆయన ఒక దగ్గర అంటారు. జైల్ నుండి బయటకు వచ్చిన తర్వాత కూడా ఆయన్ని మరో కేసు పెట్టి జైల్లోకి తోసారు. ఒక సాధారణ వైద్యుడిలో ఈ వ్యవస్థ ఒక ఉద్యమకారుడ్ని సృష్టించింది. వ్యవస్థతో పోరాడాడు. సమాజం కూడా ఆయన పక్కన నిలించింది. ఒకానొక ప్రత్యేక విపత్కర పరిస్థితిలో ప్రజలు విరాళాలు అందించి సహకరించారని కఫీల్ ఖాన్ చెబుతున్నారు. ఉత్తర ప్రదేశ్ లో ఎన్ సెఫాలైటిస్ వ్యాప్తి చెందినప్పుడు అయన సేవ మరచిపోలేనిది. అలానే వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆయన వైద్య సేవలు ఎంతో నిబద్ధతతో అందించారు. డాక్టర్ కఫీల్ ఖాన్ మిషన్ స్మైల్ ఫౌండేషన్ అనే బ్యానర్ కింద పని చేసే అతని వైద్య బృందం ఎంతోమంది పౌరుల సహాయంతో 250 ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చెయ్యడమే కాకుండా దేశవ్యాప్తంగా లక్ష మంది పిల్లలకు వైద్యాన్ని అందించింది. ఈ రచన వ్యక్తిగతం కాదు. సామాజికం. అయన ఒక ఉన్నతమైన సమాజాన్ని కోరుకుంటున్నాడు. వైద్యం ప్రజల హక్కు అవ్వాలని కోరుకుంటున్నాడు. రచయిత మాటల్లోనే చూద్దాం.


ఈ పుస్తకం ప్రజలకొక ఆశావహ మేలుకొలుపుగా ఉపయోగపడాలన్నది నా ఆకాంక్ష. తద్వారా తల్లిదండ్రులూ అన్యాయంగా తమ ప్రియమైన వారిని కోల్పోరన్న ఆశ. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశ పౌరులుగా కేవలం వేలెత్తి చూపడమే కాదు. ఒక దేశంగా ఒక సన్మార్గపు దిశగా పయనించడంలో మనం ఎందుకు, ఎలా విఫలమయ్యామో ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన సమయం ఇది. ఎక్కడ ప్రజలు వారి ఆర్థిక స్థితీ, కులం. మతం కారణంగా చిన్న చూపు చూడబడరో అదే సమయంలో, సమాన స్వేచ్ఛలూ, హక్కులూ ఇంకా అనేక వెసులుబాట్లను మరీ ముఖ్యంగా కనీస ఆరోగ్య సంరక్షణని అనుభవించగలుగుతారో అటువంటి సమత్వ భారత దేశాన్ని నేను కల గంటున్నాను. అలాంటి భారతదేశం కోసం డాక్టర్ కఫీల్ ఖాన్ రచనలోకీ,ఆయన స్వచ్ఛమైన హృదయంలోకీ ప్రతి ఒక్కరూ అడుగు పెట్టాల్సిందే.

**రచన : డాక్టర్ కఫీల్ ఖాన్,**
**అనువాదం : వి విజయకుమార్, నవ తెలంగాణ పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్,ఫోన్:040-27673787)**



**కేశవ్**
**(అధ్యాపకులు, రచయిత, సమీక్షకులు,'జాగృతి సమీక్ష' త్రైమాసిక పత్రిక సంపాదకులు, బెంగాల్ టిటాగడ్ ఆంధ్ర సంఘం ఉపాధ్యక్షులు.)**

# కలం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ గళం




అవినీతి అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి, ప్రజాకుల కోసం నిత్యం అక్షరాలను దారపోస్తూ ధర్మ యుద్ధం చేసే, ప్రజల గొంతుక పత్రిక. ప్రజలకు సమాచారం అందించడం కోసమే ప్రజలలో సమాజంపై అవగాహన పెంచుట కొరకై వార్తలను వెలుగులోకి తీసుకువచ్చి సమాజాన్ని మెరుగుపరిచే ఆయుధమే పత్రిక. నిరంతరము నిజం కోసం పోరాటం చేస్తూ నిత్యం ప్రజా చైతన్య పోరులో అక్షరాలు ఆయుధాలుగా మార్చి నవ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేస్తున్నాయి పత్రికలు.ప్రతి సంవత్సరం మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్నిజరుపుకుంటారు. పత్రికా స్వేచ్ఛ యొక్క ప్రాముఖ్యతను గుర్తించడానికి, పత్రికా స్వేచ్ఛపై దాడుల నుండి జర్నలిస్టులను రక్షించడానికి ఈ దినోత్సవం ఒక సందర్భం. ఈ సంవత్సరం, పత్రికా స్వేచ్ఛ దినోత్సవం థీమ్ "జర్నలిజం కోసం డిజిటల్ యుగం"సమాచారం మరియు శక్తి కోసం పోరాటం". ఇది డిజిటల్ యుగంలో పత్రికా స్వేచ్ఛ ఎదుర్కొంటున్న ప్రత్యేకమైన సవాళ్లను హైలైట్ చేస్తుంది, వీటిలో తప్పుడు సమాచారం వ్యాప్తి, ఆన్‌లైన్ వేధింపులు మరియు జర్నలిస్టులపై పెరుగుతున్న హింసను నిర్మూలించుట కొరకై పత్రిక స్వేచ్ఛ దినోత్సవం జరుపుకుంటారు. 1993లో యునెస్కో సాధారణ సమావేశంలో ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. 1992లో విండోక్ లో జరిగిన ఆఫ్రికన్ పాత్రికేయుల సెమినార్ లో ఈ ఆలోచన మొదటిగా ఉద్భవించింది. ఈ సెమినార్ లో పత్రిక స్వేచ్ఛ యొక్క ప్రాముఖ్యత గురించి చర్చించడంతోపాటు ఆఫ్రికా ఖండంలో పాత్రికేయ ఎదుర్కొంటున్న సవాల్ను కూడా పరిశీలించారు. పత్రిక స్వేచ్ఛ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించడం. పత్రిక సంస్థలపై దాడులు హింస వేధింపులకు వ్యతిరేకంగా పోరాటం చేయడం. పాత్రికేయుల హక్కులు భద్రతను కాపాడడం. స్వేచ్ఛా భావం నిష్పక్షిక వార్త లను అందించడం వాటిని ప్రోత్సహించడం పత్రిక స్వేచ్ఛలో ముఖ్యమైన అంశాలు.

"భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ"భారతదేశంలో, పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం ద్వారా హామీ ఇవ్వబడింది. అయితే, ఇటీవలి సంవత్సరాలలో, పత్రికా స్వేచ్ఛపై పెరుగుతున్న దాడులు ఉన్నాయి. రిపోర్టర్స్ విత్ అవుట్ బార్డర్స్ ప్రకారం, 2022లో భారత్ ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచీలో 150వ స్థానానికి పడిపోయింది. అయితే ఈ మధ్య కాలంలో కూడా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో వివిధ పత్రికల విలేకరులు జర్నలిస్టులు దాడులు జరగటం మనం చూస్తూనే ఉన్నాము. ప్రజాస్వామ్య దేశంలో శాసనసభ కార్యనిర్వాహక శాఖ న్యాయశాఖ ఎంత ముఖ్యమో ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పత్రికలు కూడా అంతే ముఖ్యం పత్రికలను పత్రికల్లో విలువైన సమాచారాన్ని అందిస్తున్న విలేకరులను జర్నలిస్టులను కాపాడుకునే బాధ్యత నేటి సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉంది. ఇది రాజ్యాంగం కల్పించిన హక్కు. నేటి నియంతృత్వ నిరంకుశ రాజకీయ నాయకుల వికృత శాష్టల నుండి పత్రికలను కాపాడుకోవాల్సిన అవసరము, ఆవశ్యకత, ఉందని నేడు మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి, జర్నలిస్టుల భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి, పత్రికా స్వేచ్ఛను పెంపొందించడానికి ప్రభుత్వం మరియు పౌర సమాజం కలిసి పని చేయడం చాలా అవసరం.పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ పాత్ర పోషించవచ్చు. మనం స్వతంత్ర జర్నలిజాన్ని మద్దతు ఇవ్వగలగాలి, నమ్మదగిన వార్తా మూలాల నుండి సమాచారాన్ని పంచుకోవచ్చు మరియు తప్పుడు సమాచారం వ్యాప్తిని ఎదుర్కోవచ్చు. జర్నలిస్టులపై దాడులకు వ్యతిరేకంగా మనం మా గొంతును కూడా ఎత్తవచ్చు.పత్రికా స్వేచ్ఛ అనేది ప్రజాస్వామ్య సమాజానికి అవసరం. ఇది ప్రభుత్వానికి జవాబుదారీగా ఉండేలా చూసుకోవడానికి, పౌరులకు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి అధికారం ఇవ్వడానికి మరియు అందరికీ న్యాయం, సమానత్వాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది. ప్రజాస్వామ్యానికి పునాది పత్రికలు. ఈ పత్రికలు ఒక బలమైన ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వాలను జవాబిదారిగా ఉంచడానికి పౌరులకు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి పత్రిక కీలక పాత్ర పోషిస్తున్నాయి. దుర్వినియోగం అవుతున్న చట్టాలను నియంత్రించి ప్రజలను చైతన్య పరచటంలో కూడా పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అవినీతి దుర్వినియోగం మరియు అన్యాయాలను బహిర్గతం చేయడానికి పత్రిక స్వేచ్ఛ ఒక ముఖ్యమైన సాధనంగా పరిగణించబడుతుంది. మానవ హక్కుల పరిరక్షణ లో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. పత్రికా స్వేచ్ఛను రక్షించడానికి మరియు బలోపేతం చేయడానికి బలమైన చట్టాలు మరియు సంస్థలు అవసరం ఆవశ్యకత ఉంది. జర్నలిస్టుల భద్రతను నిర్ధారించడానికి చర్యలు తీసుకోవాలి. 2022 సంవత్సరంలో దాదాపు 500కు పైగా జర్నలిస్టులు హత్యగావించబడ్డారు. మరియు 200 కి పైగా జర్నలిస్టులు జైల్లో ఉన్నారు. ప్రభుత్వాలు తరచుగా జర్నలిస్టులను భయపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాయి. సోషల్ మీడియా వ్యాప్తిలో నిజమైన జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వాన్ని గ్రహించి నిజమైన జర్నలిస్టులను కాపాడుకొని పత్రికా స్వేచ్ఛను కాపాడవలసిన అవసరము ప్రభుత్వాలపై పౌరులపై ఉంది. పత్రికా స్వేచ్ఛను కాపాడినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు న్యాయం జరుగుతుంది. పత్రికా స్వేచ్ఛను కాపాడుకుందాం ప్రజలకి కావలసిన సామాజిక న్యాయాన్ని పత్రికల ద్వారా అందిద్దాం.

**పూసపాటి వేదాద్రి**
**కవి, సాహితీ విశ్లేషకులు**
**9912197694**




# దేశానికి రైతులు - ప్రజాస్వామ్యానికి పాత్రికేయులు వెన్నెముక

***ఆహారాన్ని అందించే రైతన్నలు దేశానికి వెన్నెముక. వార్తల సమాహారాన్ని అందించే పాత్రికేయులు ప్రజాస్వామ్యానికి వెన్నెముక. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో పారదర్శక జవాబుదారీ ప్రభుత్వాన్ని పెంపొందించడంలో ప్రెస్ కీలక పాత్ర పోషిస్తుంది. ప్రజాస్వామ్యానికి శాసన, కార్యనిర్వాహక న్యాయవ్యవస్థలు అనేవి మూడు మూల స్తంబాలు. మీడియాని నాల్గవ స్తంభం( ఫోర్త్ ఎస్టేట్ )గా పేర్కొనడంబట్టి చూస్తే మీడియా పాత్ర ఎంత కీలకమో తెలుస్తుంది. మారుతున్న ప్రపంచంలో వేగంగా నలుమూల నుండి జరుగుతున్న సంఘటనల్ని అందించడంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిది.***




**ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం:** ఆఫ్రికాలో పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలకు నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు 1991 ఏప్రిల్ 29 నుండి మే 3వ తేదీవరకు నమీబియా దేశంలోని విండ్ హాక్ నగరంలో సమావేశమై పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన తీర్మానాలు చేశారు. ఆఫ్రికన్ జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని 1993 డిసెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీన ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను జరుపుకుంటున్నారు.

**దినోత్సవం లక్ష్యం:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛను అంచనా వేయడం దానిని రక్షించడం విధుల్లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం లక్ష్యాలు.

**ఈ సంవత్సరం థీమ్:** ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం 2024 థీమ్ పర్యావరణ సంక్షోభం నేపథ్యంలో జర్నలిజం పాత్ర . పర్యావరణ సమస్యలపై దృష్టిని ఆకర్షించడానికి, కాలుష్యం వల్ల ఏర్పడే సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మీడియా సమర్థవంతమైన సాధనం, అందువల్ల, వాటి గురించి ఏదైనా చేయమని ప్రజల ఒత్తిడిని సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వాతావరణ మార్పుతో పాటు, పర్యావరణ జర్నలిజం ప్రతి దేశంలోని నిర్దిష్ట పరిస్థితుల గురించి స్థానిక సమస్యలను కవర్ చేస్తూ అనేక రకాల అంశాలను ప్రస్తావిస్తుంది.

**ప్రభుత్వానికి ప్రజలకు వారధి:** వార్తలు చేరవేత వెనుక మనకు తెలియని వ్యక్తులు అనేకమంది ఉంటారు. రాత్రనక, పగలనక, భయం లేకుండా వారి ప్రాణాలను కూడా లెక్కజేయకుండా పనిచేస్తున్నారు. వారే జర్నలిస్టులు. ప్రభుత్వ విధానాలు, రాజకీయ పరిణామాలు సామాజిక సమస్యల గురించి పౌరులకు తెలియజేయడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారు. నిష్పాక్షికమైన రిపోర్టింగ్ పరిశోధనాత్మక జర్నలిజం ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేస్తూ వాచ్‌డాగ్‌లుగా పనిచేస్తారు. వీరు ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా ఉంటారు. ప్రజల సమస్యలను తెలియజేస్తూ వీరు అత్యుత్సాహం, సత్తువ, సంకల్పం, విశ్వాసం, పట్టుదల అద్భుతమైన మౌఖిక, వ్రాతపూర్వక, వ్యక్తిగత నైపుణ్యాలు కలిగి ఉంటారు. జర్నలిజం అనేది సమాచారాన్ని సేకరించడం, దర్యాప్తు చేయడం, విశ్లేషించడం, ప్రజలకు ప్రచారం చేయడం. ఇది సంఘటనలు ప్రేక్షకుల మధ్య అనుసంధానంగా పనిచేస్తుంది. సంక్లిష్టమైన సంఘటనలను కథనాలుగా అందిస్తుంది. ఇది వ్యక్తులు సమాచార నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. జర్నలిజం యొక్క ప్రాథమిక లక్ష్యం సత్యాన్ని ప్రతిబింబించే సమాజంలోని వివిధ అంశాలపై వెలుగునిచ్చే ఖచ్చితమైన సమయానుకూలమైన సంబంధిత సమాచారాన్ని అందించడం. జర్నలిజం తరచుగా తప్పులను వెలికితీయడంలో సంస్థలను జవాబుదారీగా ఉంచడంలో అట్టడుగున నిశ్శబ్దం చేయబడే వారి గొంతులను సమర్థించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రాయవలసిన అంశం యొక్క ఖచ్చితత్వం విశ్వసనీయత కోసం సమాచారాన్ని సేకరించి అనేక కోణాల నుండి పరిశోధించి నిపుణులు, సాక్షులు, అధికారులు సాధారణ వ్యక్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి నైతిక ప్రమాణాలకు అనుగుణంగా జర్నలిస్టులు పాటుపడతారు.

**ఐర్లాండ్ మొదటి స్థానం:** వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ అనేది రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ ద్వారా 2002 నుండి సంకలనం చేయబడి ప్రచురించబడిన దేశాల వార్షిక ర్యాంకింగ్. ప్రతి దేశంలోని జర్నలిస్టులు వార్తా సంస్థలు నెటిజన్‌లు కలిగి ఉన్న స్వేచ్ఛ స్థాయిని ఈ స్వేచ్ఛను గౌరవించడానికి అధికారులు చేసే ప్రయత్నాలను ప్రతిబింబించేలా ఇది ఉద్దేశించబడింది. రాజకీయ సందర్భం, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్, ఆర్థిక సందర్భం, సామాజిక సాంస్కృతిక సందర్భం, భద్రతలను పరిగణనలోకి తీసుకొని స్కోర్లు ఇస్తారు. 2023 సంవత్సరంలో నార్వే(95.18), ఐర్లాండ్(89.91), డెన్మార్క్(89.48), స్వీడన్(88.15), ఫిన్లాండ్లు(87.94) మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. 36.62 పాయింట్స్ తో మన దేశం 161 వ స్థానంలో ఉంది.

**ఫాదర్ ఆఫ్ ఇండియన్ జర్నలిజం:** జేమ్స్ అగస్టస్ హికీ భారతదేశంలో స్వతంత్ర జర్నలిజానికి పునాది వేశాడు. మొట్టమొదటి ఆంగ్ల వార్తాపత్రిక బెంగాల్ గెజిట్ను స్థాపించాడు. ప్రింట్ మీడియా భారతదేశంలో 1780 లోనే ప్రారంభమైంది. పరిశోధనాత్మక వార్తలు, సంపాదకీయాలు అభిప్రాయాల ద్వారా గెజిట్ వార్తలు సంఘటనలను కవర్ చేయడమే కాకుండా ప్రజల అభిప్రాయాన్ని కూడా రూపొందించింది. వాస్తవాలను నిష్పక్షపాతంగా సమావేశ స్వతంత్ర మీడియా సంస్కృతికి నాంది పలికిన ఆయన 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ జర్నలిజం'గా పేరు పొందారు. అణచివేతను ఎదుర్కొన్నప్పటికీ భారతదేశంలో స్వతంత్ర స్థాపన వ్యతిరేక ప్రెస్ సంప్రదాయాన్ని స్థాపించిన ఘనత హికీకి ఉంది. పత్రికా లేదా మీడియా స్వేచ్ఛ అనేది ఆర్టికల్ 19(1)(ఎ)లో వాక్ స్వాతంత్ర్యం భావవ్యక్తీకరణ కింద భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సూచిస్తుంది . ఇది స్వతంత్ర జర్నలిజాన్ని ప్రోత్సహిస్తుంది. దేశసమగ్రతను కాపాడేందుకు ఆర్టికల్ 19(2)లో కొన్ని పరిమితులు ఉన్నాయి. స్వాతంత్ర్య పోరాటంలో జర్నలిజం పాత్ర నుండి సమకాలీన సమాజంపై దాని ప్రభావం వరకు, భారతదేశ సామాజిక-రాజకీయ దృశ్యంలో జర్నలిజం కీలక పాత్ర పోషిస్తుంది. 2024లో భారతదేశంలో వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, ఆహారం-నీటి కొరత, వ్యర్థ పదార్థాల నిర్వహణ జీవవైవిధ్య నష్టం అనేవి ఐదు అతిపెద్ద పర్యావరణ సమస్య లు. వీటిని పరిష్కరించడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది.

**మే 3 ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా...**

**డీజే మోహన్‌రావు**
**అధ్యాపకులు, శ్రీకాకుళం**
**8247045230**



# నిత్య స్ఫూర్తి-అల్లూరి

**పల్లవి:**
జోహార్లు జోహార్లు సీతారామరాజా
మాహృదయాల్లో నిలచిన అసమాన తేజా
జోహార్లు జోహార్లు సీతారామరాజా
మాహృదయాల్లో నిలచిన అసమాన తేజా

**చరణం:1**
నిలువెల్లా నిష్కళంక దేశభక్తి రేడా
వెల్లువలా పొంగిపొర్లే దైవభక్తి తోడా
మాతృమూర్తికే తొలుత ప్రణమిల్లినవాడా
మాతృభూమి విముక్తికై ఉద్యమించినోడా

**చరణం:2**
అకుంఠితా దక్షుడైన ధీరాది ధీరుడా
ఆదివాసీయులా ఆత్మీయ స్నేహితుడా
అణువణువున విప్లవాగ్ని రగిలించిన వీరుడా ఆంగ్లేయుల పక్కలో బల్లెమైన శూరుడా

**చరణం:3**
మన్యం ప్రజ పౌరుషమై జ్వలించిన వీరా
దైన్యం స్థానే ధైర్యమై నిలచిన ధీరా
గంటందొర మల్లుదొర అనుచర గణశూరా
వందేమాతర మంటూ నినదించిన సమర

**చరణం:4**
మరువం మేం ఎన్నటికీ మీత్యాగ నిరతిని
విడువం మేం ఎప్పటికీ మీ పోరు బాటని
స్వాతంత్ర్య సమరంలో అమరం మీ చరితా
సర్వకాలాలలో చెరగనిది మీ ఘనతా

**గుండాల నరేంద్రబాబు**
**తెలుగు పరిశోధకులు**
**శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి**
**సెల్: 9493235992.**
**(07-05-2022 ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా)**

# అన్నా..! ఓ ఓటరన్నా..!

అన్నా..! ఓ ఓటరన్నా..!
నీ చేతిలో ఉన్నది ఓటు...
కాదు...అది వజ్రవైడూర్యాలకన్నా
కోహినూర్ వజ్రం కన్నా విలువైనది
అన్నా..! ఓ ఓటరన్నా..!
నీ చేతిలో ఉన్నది ఓటు...
కాదు...అది ఒక వజ్రాయుధం...
అది అత్యంత శక్తివంతమైనది...
అన్నా..! ఓ ఓటరన్నా..!
నీ చేతిలో ఉన్నది ఓటు...
కాదు...అది అంబేద్కర్
నీకందించిన ఒక గండ్రగొడ్డలి...
నేతల తలల్ని తలరాతల్ని మార్చవచ్చు
అన్నా..! ఓ ఓటరన్నా..!
నీ చేతిలో ఉన్నది ఓటు...
కాదు...అది ఒక మంత్రదండం...
బ్రహ్మ రహస్యంగా వ్రాసిన
రాజకీయ నాయకుల జాతకాలను
ఒక్కరాత్రిలో తారుమారు చేయవచ్చు
అన్నా..! ఓ ఓటరన్నా..!
నీకు నచ్చిన వారికే
"అధికార పీఠం"... దక్కాలి
నీ సమస్యలు పరిష్కారం కావాలి
రామరాజ్యం...రావాలి
ప్రజాస్వామ్యం...వర్ధిల్లాలి
ప్రతి ఓటరు రాజై మీసం రువ్వాలి
అన్నా..! ఓ ఓటరన్నా..!
పచ్చని నోటు...నీ నీతినిజాయితీని
"కాటు వేసే కాలసర్పం"...కారాదు.
ఏ మందుకో ఏ మటన్ బిర్యానీకో
ఆశపడి ఓటును...అమ్ముకోకు...
ఐదేళ్లు బానిసవై....బ్రతకబోకు...
అన్నా..! ఓ ఓటరన్నా..!
విజ్ఞత ప్రదర్శించు...ప్రజాసేవకే
ప్రాణాలర్పించే ప్రజానాయకుల్ని ఎన్నుకో
నీవు ఓడరాదు..! నీ ఓటు ఓడిపోరాదు..!

**పోలయ్య కవి కూకట్లపల్లి**
**అత్తాపూర్....హైదరాబాద్**
**9110784502**

# రాబోయే తరాలకు సాధికారత కల్పించడమే లక్ష్యం

- పెగాసిస్టమ్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ దీపక్ విశ్వేశ్వరయ్య
- ఘనంగా పెగా యూనివర్సిటీ ప్రోగ్రామ్ కాన్క్లేవ్ 2024



**హైదరాబాద్, మే 2 (జనం సాక్షి)**

రాబోయే తరాలకు సాధికారత కల్పించడమే లక్ష్యమని పెగాసిస్టమ్స్ ఇండియా ప్లాట్‌ఫారమ్ ఇంజినీరింగ్ వైస్ ప్రెసిడెంట్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య తెలిపారు. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక పెగా యూనివర్శిటీ ప్రోగ్రామ్ కాన్క్లేవ్ 2024 ఘనంగా నిర్వహించారు. పెగాసిస్టమ్స్, టాలెంట్‌స్ప్రింట్‌తో కలిసి ఆధునిక బూట్ క్యాంప్‌లు, అత్యాధునిక అభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తుంది. పెగా యూనివర్సిటీ ప్రోగ్రామ్ 2023-24 కోహెర్ట్ నుంచి ఇరవై మంది అత్యుత్తమ అవుట్‌గోయింగ్ విద్యార్థులు, ముగ్గురు జెన్‌ఏఐ బ్లూప్రింట్ పోటీ విజేతలను సత్కరించారు. ఈ సందర్భంగా దీపక్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ అతిపెద్ద సాంకేతిక సవాళ్లను విప్లవాత్మకంగా మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న విద్యార్థులను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. పెగా ఫ్యూచర్ టెక్నాలజీ కోసం ఒక దృఢమైన టాలెంట్ పైప్‌లైన్, విభిన్నమైన శ్రామికశక్తిని పెంపొందించడంపై దృష్టి పెట్టిందన్నారు. ఈ ప్రోగ్రామ్‌ను అందించడంలో టాలెంట్‌స్ప్రింట్‌తో శాశ్వత భాగస్వామ్యం ద్వారా డైనమిక్ టెక్నాలజీ పరిశ్రమలో వృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలతో శ్రామిక శక్తిని సమకూర్చేందుకు పెగా కట్టుబడి ఉందన్నారు. తరువాతి తరం సాంకేతిక నిపుణుల కోసం పెట్టుబడులు పెట్టాలని విశ్వసిస్తుందని తెలిపారు. విజయవంతమైన కెరీర్‌ల కోసం నైపుణ్యాలు, అవకాశాలతో సాధికారత కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా టాలెంట్‌స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో, ఎండీ డాక్టర్ శాంతాను పాల్ మాట్లాడుతూ తదుపరి తరం సాంకేతిక నిపుణులను సాధికారత చేయడంలో భాగంగా పెగా సిస్టమ్స్‌తో సహకరించడం పట్ల గౌరవంగా భావిస్తున్నామన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతిక సవాళ్లను ఎదుర్కోగలిగే నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పెంపొందించడంపై దృష్టి పెట్టామన్నారు. అభివృద్ధి చెందడానికి అవసరమైన క్లిష్టమైన నైపుణ్యాలతో వ్యక్తులకు సాధికారత కల్పిస్తూ.. సమగ్రమైన, విభిన్నమైన టాలెంట్ పూల్‌ను పెంపొందించడంలో విజయం సాధిస్తున్నామన్నారు. సాంకేతికతపై భవిష్యత్తులో పెట్టుబడి పెట్టడానికి, విజయవంతమైన కెరీర్ మార్గాలను నిర్ధారించడానికి మా ఉమ్మడి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ కాన్క్లేవ్‌కు 250 మందికి పైగా హాజరయ్యారు. ప్రతి భాగస్వామి కళాశాల నుంచి ఒకరు చొప్పున ఇరవై మంది ఉత్తమ అవుట్‌గోయింగ్ విద్యార్థులుగా ఎంపికయ్యారు. చెన్నై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన హర్షా బీ తన కళాశాల నుంచి అత్యుత్తమ అవుట్‌గోయింగ్ విద్యార్థిగా నిలిచారు. టీసీఎస్ డిజిటల్‌లో స్థానం పొందారు. పెగా జెన్ ఏఐ బ్లూప్రింట్ డిజైన్ కాంటెస్ట్ పాల్గొనే వారికి పెగా బ్లూప్రింట్‌ని ఉపయోగించి మొదటి నుంచి అప్లికేషన్‌లను సృష్టించడం ద్వారా వారి పెగా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందించింది. విజేతలు పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌లతో పాటు పెగా సంఘంలో గుర్తింపు పొందారు. మొదటి మూడు బ్లూప్రింట్‌లు సత్కరించబడ్డాయి. జెన్‌ఏఐ బ్లూప్రింట్ పోటీలో గెలుపొందిన బీవీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన బజారి వేమారెడ్డిని సత్కరించారు. బజారీ ప్రస్తుతం పెగాసిస్టమ్స్‌లో క్లౌడ్ డెవలప్‌మెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు.



## ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టి చూసుకుంటా

### గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో మే 02 (జనం సాక్షి)**

నాడు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన రోజున తనను నమ్మి తమ పదవులకు రాజీనామాలు చేసి తన వెంట వచ్చిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో గిరిజన నాయకుడు వనపర్తి మండల మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గిరిజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ..ఎలక్షన్ కంటే ముందు అధికార పార్టీ బీఆర్ఎస్ మనలను ఎన్నో విధాల ఇబ్బందులకు గురి చేసిన మొక్కవోని ధైర్యంతో సేవ్ వనపర్తి నినాదంతో నియంత పాలనను ఎదిరించి భారీ మెజారిటీతో విజయం సాధించేందుకు అహర్నిశలు కష్టపడిన ప్రతి ఒక్క గిరిజన సోదర సోదరీమణులందరికీ తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఇలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రైతులకు రుణమాఫీ కావాలన్నా నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కావాలన్నా కాంగ్రెస్ పథకాలు మనకు నిరాటంకంగా అందాలన్న మనకు తోడుగా ఎంపీ అభ్యర్థి మన వాడే ఉంటే ఎలాంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి కొనసాగుతోందని మీరందరూ మన ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మీ అమూల్యమైన ఓటును వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. గిరిజన సమ్మేళనానికి చివరి క్షణంలో హాజరైన సినీ తార దివ్యవాణి ప్రసంగం ఎంతో ఆకర్షణీయంగా మారింది కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని గెలిపించాలని ఆమె సూచించి. గిరిజన మహిళలతో కూడి ఆటపాటల్లో పాల్గొంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ వైస్ చైర్మన్ పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్ వనపర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర ప్రసాద్, కౌన్సిలర్లు భాషా నాయక్, బ్రహ్మం, సుమిత్ర యాదగిరి, రమాదేవి బి కృష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ విజయలక్ష్మి ప్రస్తుత మాజీ సర్పంచ్ జయంతి శంకర్, రాధాకృష్ణ, పెద్దమందడి జెడ్పిటిసి సభ్యులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని ఆశీర్వదించండి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు మే 2 (జనం సాక్షి)**



పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం తాండూర్ పట్టణం 27వ వార్డు బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటిస్తు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా గంజ్ ఆవరణలోని కటకం వీరేందర్ నివాసంలో చేవెళ్లపార్లమేంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్థానిక నాయకులకు తేనేటి విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వెల్లడించారు. ఇంటింటా ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కన్వీనర్ సునీత సంపత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆర్బిఓఎల్, సిఈఓ మరియు కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పరిమళ రవిందర్, నాయకులు నర్సింలు, బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అబిబ్ లాల, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్, కటకం వీరేదర్ కుటుంబ సభ్యులు, హరీష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తాం



### కొండా సంగీతా రెడ్డి

**మహేశ్వరం, 2 మే (జనం సాక్షి)**

చేవెళ్ల ప్రాంతంలోని వెనుకబడిన ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భార్య కొండా సంగీతారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించిన ఆమె షాహిన్ నగర్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ దేశంలో మైనారిటీల అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాల ప్రజలను అన్ని మతాలను సమానంగా ఆదరిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ముద్ర లోన్స్ వంటి పథకాల్లో అధిక సంఖ్యలో లబ్ధిదారులు ముస్లింలేనని కొండా సంగీతారెడ్డి అన్నారు. కొన్ని పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం భారతీయ జనతా పార్టీని ముస్లిం వర్గాలకు దూరం చేసే కుట్రలు చేస్తున్నాయని అలాంటి కుట్రలను మైనార్టీ సోదరులు నమ్మొద్దని ఆమె పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని వెనుకబడిన ముస్లిం మైనార్టీల సమస్యలన్నింటిని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు ఎంపీగా విజయం సాధించిన ప్రారంభంలోనే పరిష్కరిస్తారని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## తాండూరు కాంగ్రెస్‌లో జోష్..?

### కాంగ్రెస్? పార్టీలో చేరిన 300 మంది పలు పార్టీల నేతలు

**తాండూరు మే 02 (జనం సాక్షి)**

తాండూరు కాంగ్రెసులో జోష్? వచ్చింది. కాంగ్రెస్ పార్టీలో గురువారం తాండూరులో 300 మంది పలు పార్టీలకు చెందినవారు చేరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండలంతో పాటు మంబాపూర్ కందనెల్లి గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి బుయ్యపు మనోహర్ రెడ్డి, రంజిత్? రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన 300మంది కార్యకర్తలను కాంగ్రెస్ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. ఎన్నికల అనంతరం అన్ని గ్యారంటీలను అమలు చేస్తారని హామీనిచ్చారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు.

## రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయాలి

### అలంపూర్ మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్

**అలంపూర్ మే 2 (జనం సాక్షి)**

నాగర్‌కర్నూల్ కర్నూలు పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగ గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలో నిర్వహించే బారీ బహిరంగ సభకు ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్న సందర్భంగా ఎర్రవల్లి చౌరస్తాలో సభాస్థలిని నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి, జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య, ఏఐసిసి సెక్రెటరీ, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పరిశీలించారు. అనంతరం వారు సంపత్ కుమార్ మాట్లాడుతూ మే 5న జరిగే పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, విజయవంతంగా జరుపుటకు అల్లంపూర్, గద్వాల్ వనపర్తి,కొల్లాపూర్ నియోజవర్గాల నుంచి భారీగా జన సమీకరణ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ సరిత మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పాటుపడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆమె కోరారు. ఎంపీ అభ్యర్థి మల్లు రవి మాట్లాడుతూ, భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు సైనికుడుగా పనిచేసే రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్య రెడ్డి ,ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ రవి, ఎంపీటీసీ భర్త శ్రీనివాస్, సాతర్ల మాజీ సర్పంచ్ చంద్ర రెడ్డి, పెద్దదిన్నెమాజీ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, ధర్మవరం మాజీ సర్పంచ్ మధు నాయుడు, జింకలపల్లి విజయ భాస్కర్ రెడ్డి, తిమ్మాపురం ఉమాపతి నాయుడు పాల్గొన్నారు.

# ఈనెల 4 నుండి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- ఆర్డీవో కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్లో ఏర్పాటు
- సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి బ్యూరో, మే 2 (జనం సాక్షి):**

ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ హక్కును ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా కలెక్టర్ కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఈ నెల నాలుగు నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగానున్నట్లు తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి కార్యాలయంలో జహీరాబాద్ మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపులు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఆయా ఆర్డీవో కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఓటు వేసే సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. ఆదివారం కూడా ఈ సెంటర్లు పనిచేస్తాయి అన్నారు.

**రెండవ రాన్ డమైజేషన్ ప్రక్రియ పూర్తి**

జిల్లాలో రెండవ రండైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలో మొత్తం 2885 ఈవీఎంల వివి పాట్‌ల రెండవ రాండమైజేషన్ పూర్తయినట్లు తెలిపారు. వీటిని రేపు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు పంపినట్లు తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. నారాయణఖేడ్‌లో 298, అందోల్ లో 313 జహీరాబాద్ 313 సంగారెడ్డి 281 పటాన్చెరువు 411, మెదక్ 3 జహీరాబాద్ 2లో బీయులు అదనంగా ఉండడం వలన మొత్తం జిల్లాలో 2885 ఈవీఎంలు వివి పేట్ల రాండమైజేషన్ పూర్తిచేసి ఆయా నియోజకవర్గ కేంద్రాలకు పంపినట్లు తెలిపారు. రెండవ రాండమైజేషన్ ప్రక్రియ మొత్తం వివిధ పార్టీల రాజకీయ నాయకుల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు.



## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం

**మల్కాజిగిరి, మే 02 (జనం సాక్షి)**

మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా డివిజన్‌లోని మహంకాళి టెంపుల్ రోడ్, కుమ్మరి బస్తి,వర్ధ రెడ్డి కాంపౌండ్,ఓల్డ్ మల్కాజిగిరిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీడి సంపత్ గౌడ్ మాట్లాడుతూ.. మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని,పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలుస్తుందన్న ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండ గౌడ్, రవీందర్ రెడ్డి, భాస్కర్, నిరుగొండా నాగేందర్ గౌడ్, మహేందర్ గౌడ్, నగేష్ గౌడ్, శ్రీనివాస్, నరేందర్ గౌడ్,రాజు, చారి, జీడి నారాయణ గౌడ్, యూత్ నాయకులు నిరుగొండ రోహిత్, గణేష్ గౌడ్, సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తాం

**మల్కాజిగిరి, మే 02 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 50 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు తెలిపారు. మల్కాజిగిరి డివిజన్ చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుమారు 50 మంది కి పైగా కాంగ్రెస్ కండువాళ్ళ కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. నిరుగొండ హరి బాబు గౌడ్, బిఆర్ఎస్ మల్కాజిగిరి డివిజన్ ప్రధాన కార్యదర్శి నిరుగొండ వినయ్ గౌడ్, నీరుగొండ వేంకటేశ్ గౌడ్, కుమార్, నీరుగొండ సాయి గౌడ్, నీరుగొండా విశాల్ గౌడ్, రాజశేఖర్, వినోద్ కుమార్, ఈశ్వర్ రావు, మక్బూల్, విజయ్ కుమార్,రాజేష్ లింగం,శివ,శ్రీకాంత్. జాయినింగ్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, సీనియర్ నాయకులు నిరుగొండ నాగేందర్ గౌడ్, సంతోష్ రాందాస్, వినోద్ యాదవ్, సంజయ్, రాజు, అజాం, శాగంటి సాయి గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెను, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




## ఐదు కిలోల గంజాయి స్వాధీనం

### రైల్వే ఇన్స్పెక్టర్ ఎ. వెంకటరత్నం

**తాండూరు మే 2(జనం సాక్షి)**

అధికారుల ఆదేశాల మేరకు గురువారం వికారాబాద్ రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ కే. శంకరయ్య మరియు తాండూరు రైల్వే పోలీస్ సిబ్బంది కలిసి ట్రైన్ నంబర్ 11020 కోణార్క్ ఎక్స్ ప్రేస్ లో తనిఖీలు నిర్వహించారు.ఇందులో భాగంగా నే ఎస్ -4 కోచ్‌లో అనుమానాస్పదంగా ఒక బ్యాగ్ కనిపించగా దానిని చెక్ చేశారు. సుమారు 5 కిలోల గంజాయి ఉందని గమనించారు. ఈ బ్యాగ్ ను తీసుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆక్రమంగా మత్తు పదార్థాలు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## కుల, మత, ప్రాంతీయ బేధాలకు అతీతంగా మద్దతు మోదీకే:కొండా

**శేరిలింగంపల్లి, 2 మే (జనం సాక్షి)**

దేశంలో కుల, మతాలు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లిలో ప్రచారంలో భాగంగా మార్వాడీ సమితి సభ్యులతో కలిసి సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..మరోసారి నరేంద్రమోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు. అయితే లింగంపల్లి ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేవెళ్లను అభివృద్ధి పథంలో నడిపించొచ్చని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**చిలప్ చేడ్ మే 02 (జనం సాక్షి)**

మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కి మద్దతుగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గురువారం చిలప్ చేడ్ మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మొదట రాందాస్ గూడ లోని రామాలయంలో రాములోరికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. తదనంతరం ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు. రోడ్ షోలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరు గ్యారెంటీల్లో ఒక్కటంటే ఒక్కటి పూర్తిగా అమలు చేయలేదని మహాలక్ష్మి పథకంలోని ఒక్క అంశం అయినా మహిళ ఫ్రీ బస్సు చేసి ఐదు గ్యారంటీలు పూర్తిగా



చేశామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. రైతుకు 2లక్షల రుణమాఫీ గురించి సీఎంను ఎవరు తేది అడగలేదని అయినా తనే తేదీలు ప్రకటిస్తూ వాటిని మార్చుతూ వెళ్లడం వారి పనితీరుకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలు మళ్లీ మొదటికి వచ్చాయన్నారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తే ఆడపిల్లల పెళ్లికి ప్రతి నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ కట్టించి ఒక్క రూపాయికే పెళ్లిళ్లు చేయిస్తాడని,100 కోట్లతో ట్రస్టులు పెట్టి పేద విద్యార్థులకు విద్యనందిస్తారని, నర్సాపూర్‌లో ట్రస్టు నిర్వహించి విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తారని హామీ ఇచ్చారు.కాంగ్రెస్,బీజేపీ ఒక్కటేనని వారు మాత రాజకీయాలు తప్ప ప్రజలకు చేసిందేమి లేదని ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్ రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో చిలప్ చేడ్ మండల ఇన్చార్జి జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్ చిలప్ చేడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి ఎంపీటీసీలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెం ఎన్నికల పోలింగ్ సమయం పెంపు

## జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, మే 2 (జనం సాక్షి)**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సమయాన్ని పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి బి.యం. సంతోష్ నేడు ఒక పకటనలో తెలిపారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా పౌరులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పోలింగ్ సమయాన్ని ఇంతకు క్రితము ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉంటే, ప్రస్తుతం దీనిని ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు పొడిగించి పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ కల్పించిన ఇట్టి అవకాశాన్ని పౌరులందరూ



సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# అభివృద్ధి చెప్పుకోలేక వ్యక్తిగత ఆరోపణలు

- **మక్తల్ నియోజకవర్గంలో జోరుగా బీజేపీ లోకసభ ఎన్నికల ప్రచారం**
- **మక్తల్ టౌన్, ఉట్కూరు, బిజ్వారం, పులిమామిడి, జక్లేర్ గ్రామాల్లో రోడ్ షోలో పాల్గొన్న బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మ**

**మక్తల్ మే 02 (జనం సాక్షి)**

కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి గురించి చెప్పుకునే అవకాశం లేక కాంగ్రెస్ నాయకులు తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో జోరుగా బీజేపీ లోకసభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అరుణమ్మ రోడ్ షోలో భారీగా బిజెపి శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్ళు, బ్యాండ్ మేళాలు, బాణాసంచా మోత లు, జైఅరుణమ్మ నినాదాలు చేస్తూ అరుణమ్మకు అడుగడుగునా నిరాజనాలు పలికారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మక్తల్ నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ టౌన్, ఊట్కూర్, బిజ్వర్, పులిమామిడి, జక్లేర్ గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం డి. కే అరుణమ్మ మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో మంత్రిగా తాను చేసిన అభివృద్ధి తప్ప పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఐదేళ్ల కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. మక్తల్ నుండి నారాయణపేట జిల్లా కేంద్రం మరో జిల్లా కేంద్రం గద్వాల కు వెళ్లే దుస్థితిలో ఉన్నాయని వాటి గురించి పట్టించుకునే ధ్యాస వారికి లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ ల పేరుతో ఇచ్చిన ఒక్క హామీ కూడా



అమలు చేయలేదని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు ఉందా అని ఆమె ప్రశ్నించారు. అదే సమయంలో ఐదేళ్లు ఎంపిగా పని చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి చేసింది ఏమీ లేదని ఆ పార్టీకి కూడా ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. దేశ అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని పాలమూరు అభివృద్ధి కోసం తనను ఎంపిగా గెలిపించాల్సిందిగా డీకే అరుణమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్, వైస్ చైర్పర్సన్ బి. అఖిల రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు చీరాల సత్యనారాయణ, కర్ని లక్ష్మీ స్వామి, ఈసారి కౌసల్య నాగప్ప, కోల్పూర్ కొండయ్య, నాయకులు కర్ని స్వామి, దేవరింటి నరసింహారెడ్డి, బి. రాజశేఖర్ రెడ్డి, చిట్యాల లక్ష్మణ్, రేణుక నరసింహ, జి.బలరాంరెడ్డి, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లోకి మరింత విస్తృతంగా సి విజల్ యాప్

## సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

**నారాయణపేట జిల్లా బ్యూరో మే 2(జనం సాక్షి)**

లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, నారాయణపేట జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్ కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా



విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు.ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 70 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని చెప్పారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలోపారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. శాంతియుత వాతావరణం ఈ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.

# కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



## నాగర్‌కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి

**మల్దకల్ మే 2 (జనం సాక్షి)**

కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా గురువారం జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం బిజ్వారం, అమరావాయి, ఎల్కూర్, పాల్వాయి గ్రామాలలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి రోడ్ షో కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, సినీనటి దివ్య వాణి హాజరై ప్రచారం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం వస్తే రాజ్యాంగం మారుస్తుందని, రిజర్వేషన్లు తీసేస్తుందని, కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే మీ హక్కులను, రాజ్యాంగన్ని పరిరక్షిస్తుందన్నారు. ఉపాధి కూలికి 400 వస్తాయి 200 యూనిట్స్ కరెంట్ ఉచితంగా పేదవాళ్ళకి గ్యాస్ సిలండర్ 500 కిఇక్కడికి కాలువలు, నీళ్లు, నిధులు వస్తాయి మీరు చేయాల్సిన పని రాహుల్ గాంధీకి ఓటు వేయాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ ఉప కులాలకు ఫైనెన్స్ కార్పొరేషన్ పెట్టి అభివృద్ధి చేస్తామన్నారు. ఆగస్టు 15లోపు రైతురుణ మాఫీ చేస్తా అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్, ఓబిసి జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, మధుసూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి, బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, గోవింద్, గోకారన్న, సత్యరెడ్డి, ఎల్కూర్ తిమ్మప్ప, నర్సింహులు, పాల్వాయి భాస్కర్ రెడ్డి, ధోని ఆంజనేయులు, తిమ్మప్ప, గోపాల్ తదితరులున్నారు.

# ఈవియం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పకడ్బందీగా ఏర్పాట్లు

## ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి

**వనపర్తి బ్యూరో మే 02 (జనం సాక్షి)**

మే, 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు ఈవియం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి సూచించారు. గురువారం మధ్యాహ్నం ఎన్నికల సాధారణ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్‌తో కలిసి వనపర్తిలోని చిట్యాల మార్కెట్ యార్డు గోదాములో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటరును పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పోలింగ్ సిబ్బందికి ఇవ్వాల్సిన మెటీరియల్, రూట్ వారీగా వితరణకు అవసరమైన స్థలం, భోజన ఏర్పాట్లు , తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారికి సూచించారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు 19/78, 20/78 ను సందర్శించి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పిస్తున్న కనీస మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కనీస సౌకర్యాల పై సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం సమీకృత కార్యాలయాల సముదాయం లోని సమీకృత కంట్రోల్ రూంను పరిశీలించారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాల తనిఖీలను వీడియో ద్వార పరిశీలన, మీడియా ప్రచారాలు రికార్డు చేసేందుకు ఏర్పాటు చేసిన టివీలు, సి విజిల్ యాప్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిశీలన పరిష్కారాలు తదితర ఏర్పాట్లను ఒకేచోట కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేయడంపై సంతృప్తినీ వ్యక్తం చేశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కేంద్రంలో రిజిష్టర్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో చేయనున్న ఏర్పాట్లు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్ల పై ఎన్నికల పరిశీలకులను వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమీకృత కంట్రోల్ రూం లో ఏర్పాట్లు, పర్యవేక్షణ విధానాన్ని పరిశిలకులకు వివరించారు.



## సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్) రెండవ విడత ర్యాండా మైజేషన్ ప్రక్రియ పూర్తి

వనపర్తి ఐడిఓసిలోని ఎన్ఐసి కేంద్రంలో సాధరణర పరిశీలకులు రుచేష్ జైవన్షి ఆధ్వర్యంలో వనపర్తి, గద్వాల జిల్లాలకు సంబంధించిన మైక్రో అబ్జర్వర్ లను వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, గద్వాల అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ సమక్షంలో రెండవ విడత ర్యాండమై జేశన్ ప్రక్రియను పూర్తి చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, గద్వాల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అపూర్వ్ చౌహాన్, డి.ఎస్పీ వెంకట రమణ, ఇతర పోలింగ్ సిబ్బంది ఎన్నికల పరిశీలకుల వెంట ఉన్నారు.



# కెసిఆర్ గొంతు నొక్కితే లక్షలాది గొంతుకలు ప్రశ్నిస్తాయి..!

- **నలబై గంటల నిషేధం విధిస్తే. నలుదిక్కులు పిక్కటిల్లేలా ప్రచారం చేస్తాం**
- **జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్**

**వనపర్తి బ్యూరో మే 02 (జనం సాక్షి)**

కెసిఆర్ ఒక్క గొంతు నొక్కితే లక్షలాది గొంతుకలు ప్రశ్నిస్తాయని, నలబై గంటల నిషేధం విధిస్తే నలుదిక్కులు పిక్కటిల్లేలా ప్రచారం చేస్తామని, ఎంపిపి కృష్ణ నాయక్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. గురువారం నాగర్ కర్నూలు పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి మద్దతుగా ఆముదం బండ తాండా, మామిడిమాడ తాండలలో బిఅరెస్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాండలను గ్రామపంచాయితీ లను చేసి మా తాండా మారాజ్యం తెచ్చిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు. ఉపాధి హామీ పథకంలో ప్రజలను కలుసుకొని మన సమస్యలు పార్లమెంట్ నందు ప్రస్తావించే ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌కి ఓటు వేసి గెలిపించాలని అన్నారు.మండల అభివృద్ధి కోసం కృషి చేసిన నిరంజన్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని తనకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కృష్ణా నాయక్, నందిమల్ల అశోక్, రాళ్ళ కృష్ణయ్య, సామ్య నాయక్, జాత్రు నాయక్, పినా నాయక్, రమేష్, చిన్న ఆంజనేయులు గౌడ్, మన్నెం గౌడ్ పాల్గొన్నారు.

# కెసిఆర్ సాగునీరు తెస్తే..కాంగ్రెస్ కరువు తెచ్చింది

- **ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలం**
- **కాంగ్రెస్, బిజెపిలకు ఓట్లు వేస్తే ఢిల్లీకి గులాంగిరి చేస్తారు**
- **మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్**

**దౌల్తాబాద్ మే 2(జనం సాక్షి)**

కెసిఆర్ వ్యవసాయ రంగానికి సాగునూరు తెస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కన్నీళ్లు తెప్పిస్తుందని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాయపోల్ మండలం ఎల్కల్, బేగంపేట గ్రామాల్లో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి మద్దతుగా కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు . కారు గుర్తుకు ఓట్లు వేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండానే మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలను ఎలా ఓట్లు అడుగుతారని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇప్పటివరకు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన యద్దేవా చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తోడుదొంగలని ఆ పార్టీలకు ఓట్లు వేస్తే ప్రజలు నష్టపోతారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలోని తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ఇందులో భాగంగానే సిద్దిపేట జిల్లా దేశంలోని నెంబర్ వన్ చేసిన ఘనత మాజీ మంత్రి హరీష్ రావు దక్కుతుందన్నారు.



బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డిని గెలిపించుకుంటే మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలిస్తే పార్లమెంట్లో మన సమస్యలపై గొంతు విప్పి అవకాశం ఉందని ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎలుకల్ ఎంపీటీసీ పిట్ల వెంకటయ్య,బేగంపేట మాజీ సర్పంచ్ తిగుళ్ల లచ్చయ్య, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు స్వామి, మండల నాయకులు జల రాజయ్య, బిక్షపతి, సురేష్, ఉమ్మడి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంజూరు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఇంటింటి ప్రచారం

- **మార్నింగ్ వాక్ లో చేపట్టిన ఇంటింటి ప్రచారానికి భారీ స్పందన**
- **కాంగ్రెస్ పార్టీకే ఓటేయాలంటూ ఉవ్వెత్తున కదిలి వస్తున్న జనం**

**వనపర్తి బ్యూరో మే 02 (జనం సాక్షి)**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి ని గెలిపించాలని కోరుతూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మార్నింగ్ వాక్ లో చేపట్టిన ఇంటింటి ప్రచారానికి భారీ స్పందన లభిస్తుంది. మార్నింగ్ వాక్ సందర్భంగా వార్డుల్లోకి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లురవికి తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సూచిస్తూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మే13న వేతనంతో కూడిన సెలవు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో మే 01 (జనం సాక్షి)**



మే 13 న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు/సంస్థలకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. 1అదే విధంగా పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసిన కార్యాలయం/సంస్థకు పోలింగ్ ముందు రోజు అనగా మే, 12న సైతం సెలవు మంజూరు చేయడం జరిగింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి ఐడిఓసిలోనీ ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు వేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, ఫెసిలిటేశన్ సెంటరుకు వచ్చి ఓటు వేయుటకు ఉద్యోగికి ఒక రోజు ప్రత్యేక ఆకస్మిక సెలవు (స్పెషల్ క్యాజువల్ లీవ్) మంజూరు చేయడం జరుగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి ఓటరు తన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఎన్నికల కమిషన్ పోలింగ్ రోజున సెలవు మంజూరు చేసేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారం ఇచ్చినట్లు తెలిపారు. అందువల్ల ప్రతి ఒక ఓటరు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలింగ్ రోజున ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులకు వనపర్తిలోని ఐడిఓసిలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ వేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని అందువల్ల పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ తన ఓటును 8వ తేదీ లోపు ఫెసిలిటేశన్ సెంటర్‌కు వచ్చి తన ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వేసుకోవాలని తెలిపారు. దీనికొరకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు ఒక రోజు స్పెషల్ క్యాజువల్యా మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు.





"పాపం పుణ్యం ప్రపంచమార్గం మెరుపు మెరిస్తే వాన కురిస్తే
కష్టం సౌఖ్యం, శ్లేషార్థాలూ ఆకసమున హరివిల్లు విరిస్తే
ఏమీ ఎరుగని పూవుల్లారా అవి మీకే అని ఆనందించే కూనల్లారా"
ఐదారేడుల పాపల్లారా - శ్రీశ్రీ

## పితృస్వామ్య సమాజంలో...
# ఛిద్రమైపోతున్న ఆడపిల్లల కలలు





వరకూ అన్ని సబ్జెక్టుల పుస్తకాలను సమీక్షించినపుడు కాలానుగుణంగా ఎలాంటి మార్పులకూ నోచుకోని టెక్స్ట్ పుస్తకాలు చదివి నిర్ఘాంతపోవడం నా వంతైంది. తెలుగు వాచకాల నిండా రామాయణ, భారత, భాగవత పద్యాలు, అర్థం పర్థం లేని పాఠాలు దర్శనమిచ్చాయి. అలాగే సోషల్, ఇంగ్లీష్, సివిక్స్ లలో కూడా ప్రస్తుత సమాజాన్ని అర్థం చేయించే పాఠాలు కానీ, వారు నేర్చుకోవాల్సిన జీవన నైపుణ్యాలు కానీ, కొత్తగా వచ్చిన చట్టాల గురించిన అవగాహన కానీ మచ్చుకైనా కనబడలేదు. పాచిపోయిన పాఠాల నుంచి పిల్లలు ఏం నేర్చుకుంటారు? ఆధునిక సమాజ సంక్షోభాల గురించి, వాటిని ఎదుర్కోగలిగిన నైపుణ్యాలను, కఠినమైన చట్టాల గురించి, ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాల గురించి ఈ పిల్లలకి ఎవరు చెప్పాలి? 'అమ్మ వంట చేయును, నాన్న సంపాదించును' దగ్గరే ఈ పాఠాలు ఆగిపోతే పిల్లలకి ఏమర్థమౌతుంది? ఓహో! ఇంటి ప్రపంచం ఆడవాళ్ళది, బయట ప్రపంచం మగవాళ్ళది అనే ఆలోచన మగపిల్లల బుర్రల్లో స్థిరపడిపోతుంది. ఆడపిల్లలు అన్నింటా అణిగిమణిగి ఇంట్లో వంట చేసుకోవాలి, బయటకొస్తే మేం వేధించొచ్చు, లైంగిక హింసకి పాల్పడొచ్చు అనే సిగ్నల్ చదువు ద్వారానే వాళ్ళకి అందుతుంటే మార్పు ఎలా సాధ్యమవుతుంది? పోక్సో లాంటి కఠినమైన చట్టాల వల్ల కూడా ఆడపిల్లలకి భద్రత లేకుండా పోవడానికి ముఖ్య కారణం బూజుపట్టిన మన విద్యావిధానం కూడా.

పాఠ్యపుస్తకాల్లో ఇప్పుడిప్పుడే కొన్ని మార్పులు, చేర్పులు చేరుతుండడం ఆహ్వానించదగిన పరిణామం. ఈ రోజు అంతర్జాతీయ బాలికా దినోత్సవం గురించి, ఆ సందర్భంగా తీసుకున్న నిర్ణయాల గురించి కూడా ప్రస్తావించుకోవాలి. 1995లో బీజింగ్‌లో జరిగిన ప్రపంచ మహిళల సదస్సులో "బీజింగ్ డిక్లరేషన్ మరియు ప్లాట్‌ఫాం ఫర్ యాక్షన్" డాక్యుమెంటును అన్ని దేశాలూ ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఇది మహిళలకు మాత్రమే కాకుండా బాలికల హక్కులను కూడా ముందుకు తీసుకువెళ్ళే అత్యంత ప్రగతిశీలమైన డాక్యుమెంట్. బీజింగ్ డిక్లరేషన్ నుండి ప్రత్యేకంగా బాలికల హక్కుల కోసం వెలువడిన మొట్టమొదటి డాక్యుమెంట్. అన్ని దేశాలూ బాలికల హక్కుల అమలులో తమ తమ కార్యాచరణలను రూపొందించుకునేలా దిశానిర్దేశం చేసిన చాలా ముఖ్యమైన డాక్యుమెంటుగా అర్థం చేసుకోవాలి. అంతేకాకుండా 2011, డిసెంబరు 19న యున్కైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ, అక్టోబర్ 11వ తేదీని "అంతర్జాతీయ బాలికా దినోత్సవం"గా ప్రకటించడానికి తీర్మానం చేసింది.

ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ళను అంతర్జాతీయ వేదిక మీద గుర్తించిన తీర్మానమిది. ఈ తీర్మానం ముఖ్య ఉద్దేశ్యం, బాలికల మానవ హక్కులను గుర్తించి ముందుకు తీసుకుపోవడం. అలాగే భద్రమైన జీవితం పొందడానికి, చదువుకోవడానికి, ఉద్యోగం చేయడానికి, మంచి ఆరోగ్యం పొందడానికి వారికి సర్వహక్కులూ ఉన్నాయని బీజింగ్ డిక్లరేషన్ నిర్ధారించింది. 2030 నాటికి పూర్తి చేయాలని ఎజెండాగా రూపొందిన "సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్" రోడ్ మ్యాప్‌లో కూడా ప్రపంచ నాయకులందరూ ఏకగ్రీవంగా అంగీకరించిన అంశాల్లో బాలికల మానవ హక్కుల అంశం కూడా ఇమిడి ఉంది.

2030 నాటికి అన్ని సమాజాలూ జెండర్ సమానత్వాన్ని సాధించాలని, మహిళలు, బాలికల మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి జరగాలని అన్ని దేశాలూ ఆకాంక్షిస్తున్నప్పటికీ ఎంతవరకు ఆచరణ సాధ్యమో ఆలోచించాలి. భారతదేశానికి సంబంధించి మహిళా సాధికారత, జెండర్ ఈక్వాలిటీ సాధించడానికి ఆచరణాత్మకమైన కృషి జరగాలి కానీ, శుష్క వాగ్దానాల వల్ల ప్రయోజనం ఉండదు. "బేటీ బచావో బేటీ పఢావో" నినాదం చాలా ప్రభావవంతమైనదే కానీ ఆచరణలో ఆ ప్రభావం కనబడటం లేదు. బాలికలు ఈ దేశ భవిష్యత్తు, లింగ సమానత్వం కాదు అనే అంశం ప్రధాన స్రవంతిలోకి బలంగా వెళ్ళినప్పుడే మార్పు సాధ్యమవుతుంది.

పిల్లలు ఈ దేశ భవిష్యత్తు. పిల్లలంటే మగపిల్లలు మాత్రమే అని నమ్మే పితృస్వామ్య సమాజానికి పిల్లలంటే బాలికలు కూడా అని తెలియాలి. బాలికలు తగ్గిపోయే సమాజం అంధకారంలోకి నడుస్తుంది తప్ప ప్రగతివైపు కాదు. ఈ దేశ బాలికలు కూడా ఈ దేశ భవిష్యత్తు.

## కారా కథల్లో
# స్త్రీ పాత్రలు



ఆదర్శవంతమైన జీవితానికి నిదర్శనం రేవతి పాత్ర.

దగ్గరున్న కాస్తో, కూస్తో సంపద తగ్గిపోవడం, చివరికి చేతిలో చిల్లిగవ్వ లేకపోవడం, మెడలోని పసుపుతాడు ముత్తయిదువుతనాన్ని వెక్కిరించడం, తను వేసిన ఓటు తనకు ఏ మాత్రం మేలుచేయలేని తనాన్ని చూసి ఉస్సూరుమనడం కథలోని వస్తువు.


'నారమ్మ చావు' కథలోని నారమ్మ చనిపోతే ఇంట్లోని జనం కూలికి వెళ్ళుంటారు. చిన్నపిల్లలు మాత్రమే ఇంటి దగ్గరుంటారు. ముసలమ్మ చనిపోయిందని తెలుసు, కానీ ఎవరికి చెప్పాలో తెలియని స్థితి. చనిపోయిన వార్త కంటే శవాన్ని రేపటిదాకా అలా ఉంచితే వరికోతల కూలీ దొరకదని కుటుంబ సభ్యులు బాధపడతారు. చివరికి ఇంటికొచ్చి శవాన్ని అదే రోజు సాయంత్రమే దహనం చేయడమో, పూడ్చడమో చేయాలని ఆరాటపడతారు. శవాన్ని దహనం చేయడానికి కట్టెల కోసం ఇల్లిల్లూ తిరుగుతారు. చివరికి ఊర్లోని యువకులు కట్టెలు తీసుకొచ్చి ఇస్తే, వాళ్ళడిగిన ప్రశ్నలకు కుటుంబ సభ్యులందరూ తలదించుకొని చితికి నిప్పంటిస్తారు. కూలీ ముందు ఇంట్లో పడే శవాలు కూడా లెక్కలేదు, కారణం పేదరికం. పేదరికం అంతగా తరుముతుంటే బంధాలు, బంధుత్వాలు ఎక్కడ మిగులుతాయి.

సన్నెమ్మ, ఆర్తి అనే కథలోని పాత్రధారి ఎర్రెమ్మ, బంగారమ్మల బాధలు, సన్నెమ్మ చావు, ఆర్థిక పరిస్థితులు మారకపోతే జీవితాలు మారవని ఈ సన్నెమ్మ కథ తెలియజేస్తుంది.

'సత్యవతి' కథలో ఉన్నోడిరట్లోని వృథా, లేనివాడిరట్లోని వ్యథ రెండూ కనిపిస్తాయి. ఈ కథలో తిన్నది అరగనితనం కొందరిది, తినడానికి తిండి లేని తనం కొందరిది. షావుకారి పెరట్లో అయ్యే వృథా నీరు, పూరిపాకల్లో నీళ్ళు లేక గొంతెండిపోయి అలమటించే ప్రాణాలు%౫% ఇవన్నీ తట్టుకుని నిలబడే జీవితాలకు ప్రతినిధి సత్యవతి పాత్ర. మిగిలిన అన్ని పాత్రలు ఇలానే ఉంటాయి.

ఆయన కథల మధ్య ఇతర విమర్శకులు చేసిన రెండు, మూడు దశల విభజనను అంగీకరిస్తూనే, అన్ని కథల్లోనూ మానవ సంబంధాల జీవధార అవిచ్ఛిన్నంగా ప్రవహించడం కనబడుతుంది. ఆయన కథలు రాయక ముందున్న పరిస్థితులు, ఆయన కథలు రాసిన కాలానికి సంబంధించిన పరిస్థితులు%౫% అన్నీ ఆయన కథల్లో దర్శనమిస్తాయి. కారా కథల్లో కుటుంబం, గ్రామం, కులం, వర్గం, స్త్రీ పురుష సంబంధాలు, వయోభేదాలు, రాజ్యానికీ ప్రజలకూ మధ్య ఘర్షణ వంటి వేర్వేరు రూపాల్లో, వేర్వేరు స్థాయిల్లో వ్యక్తీకరణ పొందవచ్చు, వేర్వేరు పాత్రల ద్వారా పలికించి ఉండొచ్చు, వేర్వేరు సన్నివేశాల్లో మనకు దర్శనమూ కావచ్చు. కానీ మౌలికమైనది ప్రజాస్వామిక అన్వేషణ. ఇవాల్టికీ కొనసాగుతున్న, నేటికీ పరిష్కారం కాని ఆ అన్వేషణ వల్లే ఆయన రచనలు నేటికీ నిత్యనూతనంగా, పరిశోధనాత్మకంగా ఉంటున్నాయి.

ఈ మానవ సంబంధాల ప్రజాస్వామికీకరణ అన్వేషణ కారాను సహజంగా, అనివార్యంగా వర్గపోరాటం దగ్గరకు చేర్చింది. ఆయన కథలన్నీ వర్గపోరాటానికి వేర్వేరు వ్యక్తీకరణల చిత్రణలే. అయితే రచయితగా ఆయన విశిష్టత ఏంటంటే ఆయన వర్గ పోరాటాన్ని సమాజవ్యాప్తంగా వేర్వేరు తలాల్లో జరిగే నిరంతర ప్రక్రియగా, విశాలంగా, లోతుగా, సృజనాత్మకంగా అర్థం చేసుకున్నారు. వర్గపోరాటపు సుదూర, సూక్ష్మ ప్రకంపనలను కూడా ఆయన పట్టుకున్నారు. వర్గపోరాటాన్ని, దాని వ్యక్తీకరణలను నేరుగా, సూటిగా, మొరటుగా చిత్రించడం కాల్పనిక సాహిత్యం పని కాదనీ, అది విశ్వసనీయం కావాలంటే, పాఠకుల ఆలోచనల మీద ప్రభావం వేయాలంటే దాని చిత్రణ విభిన్నంగా, విశిష్టంగా, అపురూపంగా ఉండక తప్పదని ఆయన గుర్తించారు.



అందువల్లనే ఆయన ఈ వర్గపోరాట నిత్యజీవిత ప్రతిఫలనాలను మానవ సంబంధాల ద్వారా, సామాజిక చరిత్ర ద్వారా, సాధారణ జీవన సంఘటనల ద్వారా, జీవన పరిణామాల ద్వారా చిత్రించాలని పూనుకున్నారు. అందుకే కారా కథలు చదువుతున్నప్పుడు పైపొరలో ఎవరికైనా కనబడేవి మానవ సంబంధాలు, సామాజిక చరిత్ర, సాధారణ జీవన సంఘటనలు, సాధారణ జీవన పరిణామాలు. అక్కడి నుంచి కింది పొరల్లోకి వెళ్తున్నకొద్దీ వర్గపోరాట అనివార్యత, పీడిత వర్గ పక్షపాతం, వ్యవస్థ పరివర్తన ఆవశ్యకత కనబడతాయి. వర్గపోరాటాన్ని అంగీకరించని వాళ్ళయినా, గుర్తించని వాళ్ళయినా, దాని పట్ల అపోహలు ఉన్నవాళ్ళయినా కారా కథలు చదివి ఆకర్షితులయ్యేది వారికి ఈ నాలుగు అంశాల్లో ఏ ఒక్కదాని మీదన్నైనా ఉండే ఆసక్తి, అభిరుచి వల్లనే. ఆ కథల్లోని నిర్మాణం వల్ల, పొరలు పొరలుగా సూచించిన అనేక అంశాలు మళ్ళీ మళ్ళీ గుర్తుకొస్తాయి. అంతిమంగా అవి పాఠకుల ఆలోచనా సరళిని ఉన్నతీకరిస్తాయి. పాఠకుల అవగాహనల ఉన్నతీకరణే కారా రచనలను ప్రాసంగికంగా ఉంచుతుంది.



# రేపు ఖమ్మంలో ఆర్ఆర్ఆర్ రోడ్ షో

### హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి

**ఖమ్మం, మే 2 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి ఈనెల మూడవ తేదీన శుక్రవారం ఖమ్మం నగరంలో రోడ్ షో నిర్వహించనున్నారు. ఈ రోడ్ షోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి తదితర ముఖ్యనేతలు పాల్గొంటారు. సాయంత్రం ఐదుగంటలకు మొదలయ్యే ఈరోడ్ షో జెడ్పీసెంటర్ మీదుగా బోనకల్ క్రాస్ రోడ్, ముస్తఫానగర్ నుంచి చర్చికాంపౌండ్ చేరుకుంటుంది. అక్కడ కార్నర్ మీటింగ్ నిర్వహిస్తారు. అనంతరం అక్కడ నుంచి శ్రీనివాసనగర్ అయ్యప్పస్వామి టెంపుల్ మీదుగా బోస్ బొమ్మ సెంటర్, రాజీవ్ చౌక్ నుంచి గాంధీచౌక్ చేరుకుటుంది. అక్కడ కార్నర్ మీటింగ్ నిర్వహిస్తారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## చెన్నాపురం చెరువులో యువకుడి ఆత్మహత్య



**జవహర్ నగర్, మే 2,జనం సాక్షి :** చెన్నాపురం చెరువులో గుర్తుతెలియని యువకుడు ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జవహర్‌నగర్ కార్పొరేషన్ చెన్నాపురం చెరువులో గురువారం మధ్యాహ్నం సుమారు 25ఏళ్ళ వయసు గల యువకుడు చెరువు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని బటయకు తీశారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన నేలకొండపల్లి మాజీ సర్పంచ్



**నేలకొండపల్లి, (జనం సాక్షి):** నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాడు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి సర్పంచ్ నవీన్ కు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. అనంతరం మాజీ సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ విజయం కోసం అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలోకి రావడం తన సొంత ఇంటికి వచ్చినంత ఆనందంగా ఉందని వెల్లడించారు. తమ కుటుంబం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిందని గుర్తు చేసుకున్నారు. తను కూడా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికయ్యానని తెలిపారు. గతంలో కన్నా మరింత ఉత్సాహంగా పనిచేసి రఘురాం రెడ్డిని గెలిపిస్తామని తెలిపారు. నవీన్ వెంట ఆయన అనుచరులు, గ్రామపంచాయతీ నాయకులు ఉన్నారు.

# నిబంధనలు కచ్చితంగా పాటించాలి

- మేడ్చల్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.టి.రఘునాథ స్వామి
- జాతీయ రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలపై డిఎంహెచ్వో సమీక్ష సమావేశం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 02 (జనంసాక్షి) :** జాతీయ రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలపై డిఎంహెచ్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎన్.నారాయణరావుతో పాటు అన్ని ప్రోగ్రాం అధికారులు ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించారు. వారు నాన్ కమ్యూనికబుల్ డిసీజ్, క్షయ, లెప్రసీ, నిర్మూలన కార్యక్రమం మాతాశిశువు కార్యక్రమం, వెక్టర్ బోర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్, టి దయాగ్నోస్టిక్స్, ఆరోగ్య నిర్వహణ సమాచార వ్యవస్థ, ఇంటిగ్రే టెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫారమ్లతో సహా ఇతర జాతీయ రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలపై వివరణాత్మక సమీక్ష నిర్వహిం చారు. డాక్టర్ టి.రఘునాథస్వామి సిబ్బంది అనుసరించిన సంబంధిత రికార్డులు డాక్యుమెంటేషన్ ప్రక్రియను పరిశీలించి, ఉన్నతాధికారులు జారీ చేసిన ప్రోగ్రామ్ సంబంధిత మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, వారి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని వైద్యఅధికారులు సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా అధికారులు సవివరమైన కార్యక్రమ సమీక్షల కోసం సందర్శిస్తారని తెలియజేసారు. జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, డాక్టర్లు సంధ్యారాణి, సరస్వతి, చంద్రకళ, గీతా ప్రసాద్, కౌశిక్, శేషు పద్మ పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లకు సరైన గుర్తింపు ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ


- అశీర్వదించండి మరింత అబివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు మే 2 (జనంసాక్షి) :** ముదిరాజ్‌లకు సరైన గుర్తింపు తెచ్చింది కాంగ్రెస్ పార్టేనని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజ్ సభ్యులు ఉన్నారని, నా గెలుపు లో కుడా ముదిరాజ్ సభ్యుల పాత్ర కీలకమైనది గుర్తుచేస్తున్నని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెల్లలోనే ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎమ్మెల్యే గా గెల్చిన తర్వాత హైదరాబాద్ హైవే కు దగ్గరగా విలువైన స్థలాన్ని ముదిరాజ్ లకు కేటాయించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీతోనే ముదిరాజ్ లకు అన్ని రంగాల్లో సరైన గుర్తింపు వస్తుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతు నిల్చి కాంగ్రెస్ పార్టీకి తాండూర్ కు అత్యధికంగా మెజారిటీ వచ్చే విధంగా ముదిరాజ్ సంఘం సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## తెలివి మీరిన చిరుత...
# అటవీ శాఖ అధికారులకు చిక్కేనా!

- భయం భయంగా గడుపుతున్న గొల్లపల్లి వాసులు, ఎయిర్‌పోర్టు ప్రయాణికులు
- 25 సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఏర్పాటు
- చిరుత కోసం 5 బోన్లు ఏర్పాటుచేసిన అధికారులు





**శంషాబాద్, మే 2 (జనంసాక్షి) :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ ఆవరణలో గత ఆరు రోజుల క్రితం చొరబడిన చిరుత బుధవారం బోను వద్దకు వచ్చింది. అందులో ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన మేక దగ్గరికి వెళ్లకుండా బోను చుట్టూ చిరుత తిరిగిన దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ ఆవరణలో ఖాళీగా ఉన్న వందల ఎకరాల్లో గడ్డి, వృక్షాలు పెరగడంతో చిరుత పులి అక్కడ సేద తీరుతుంది. ఖాళీగా ఉన్న వందల ఎకరాల్లో అడవి జంతువులను ఆహారంగా తీసుకొని చెరువులో, గుంతల్లో నీళ్లు తాగుతూ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నే సేద తీరుతుంది. గడిచిన ఆరు రోజుల నుంచి అడవి శాఖ అధికారులు విపల ప్రయత్నాలు చేసి 25 సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. చిరుతపులిని బంధించడానికి ఐదు బోన్లు ఏర్పాటు చేసి ఒక బోన్ లో మేకను ఏర్పాటు చేశారు. బోను చుట్టూ తిరుగుతూ బోన్ లోకి వెళ్లకుండా తప్పించుకుంటూ తిరుగుతుంది. అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఖాళీగా ఉన్న ఆవరణలోకి వెళ్లడంతో ప్రయాణికులకు చుట్టుముట్టు గ్రామాల్లోని ప్రజలకు ప్రాణహాని కలగలేదు. ప్రజలు ఉండే చోటికి చిరుత సంచరించిక ముందే అటవీ శాఖ అధికారులు చిరుతను బంధించాలని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

# రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ పార్టీ దొంగనాటకాలు ఆడుతుంది

- రాజ్యసభ సభ్యులు కేంద్ర మాజీ మంత్రి నారాయణలాల్ పంచారియ




**మొయినాబాద్,ఏప్రిల్ 02(జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీకి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగ మారుస్తుందని కాంగ్రెస్ పార్టీ దొంగ ప్రచారం చేస్తుంది అని ఎంపీ గారు అజిజనగర్ పార్టీ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో మాట్లాడడం జరిగింది, మండల పార్టీ అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల విలేకరుల సమావేశం పెట్టడం జరిగింది,ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ల పేరిట అబద్ధాలు అసత్యాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది, కానీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు,. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీకి కేంద్రంలో 400 సీట్లు ఉన్న రిజర్వేషన్ల జోలికి పోలేదు అసలు రాజ్యాంగాన్ని, రాజ్యాంగ సంస్థలను కాపాడేది భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ ప్రభుత్వమే,ఇది దేశ ప్రజలు గమనిస్తున్నారు మచ్చలేని నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ గారు, కచ్చితంగా దేశంలో భారతీయ జనతా పార్టీ 400 సీట్లు గెలుస్తుంది మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రధాన మంత్రి చేపట్టడం ఖాయం అని భీమా వ్యక్తం చేశారు, రిజర్వేషన్లు మారుస్తారనేది పచ్చి .అబద్ధం మాత్రమే, భారతీయ జనతా పార్టీ మీద కేంద్ర ప్రభుత్వ మీద ఎలాంటి మచ్చలేదు ప్రచారం చేయడానికి ఎలాంటి కారణాలు లేవు కావున ఈ ఎన్నికలలో ఖంగ్రెస్ పార్టీ ఓడిపోవడం పక్క.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మామిడి మధుసూదన్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బంటు జ్ఞానేశ్వర్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ మల్లేష్ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి మాధవరెడ్డి రాజు గౌడ్ మండల ఉపాధ్యక్షులు యాదయ్య కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ఎస్సీ మోర్చా పార్లమెంటు ఇన్చార్జి రవి తదితరులు పాల్గొన్నారు.

# దత్త పుత్రుల కోసమే మోడీ పాలన

- బిజెపి, బిఆర్ఎస్ను ఓడించండి...నారాయణ
- ఎర్ర జెండా స్ఫూర్తితోనే అభివృద్ధి... తుమ్మల
- బిజెపితో బిఆర్ఎస్ పొత్తు పరోక్షం కాదు ప్రత్యక్షమే.. పొంగులేటి
- ఉద్యమ ఖిల్లాలో కూటమికి ఎదురు లేదు... కూనంనేని
- సిపిఐ సమావేశానికి భారీగా తరలి వచ్చిన కార్యకర్తలు




**ఖమ్మం బ్యూరో, మే 2 (జనంసాక్షి)**
మోడీ దత్త పుత్రులైనా అంబానీ, అదానీలతో పాటు 29 మంది కార్పొరేట్ శక్తుల కోసమే పాలన సాగిస్తున్నారని రూ. 14 లక్షల కోట్ల ఎగవేసిన వీరిని మోడీ ప్రభుత్వం కాపాడుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. ప్రధాని మోడీ తనకు కుటుంబం లేదు, అవినీతి చేయను అంటున్నారని కానీ దత్తపుత్రులంతా అవినీతిపరులేనని ఇందులో ఆరుగురు మోడీ పేరుతోనే ఉండడం గమనార్హమన్నారు. ఖమ్మం పార్లమెంటు స్థాయి సిపిఐ కార్యకర్తల సమావేశం గురువారం స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్లో జరిగింది. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజక వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ మోడీ మాటలు భవిష్యత్తు ప్రమాదానికి అద్దం పడుతున్నాయని మోడీ తీరును ప్రగతిశీల కాముకులు, మాజీ న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు తప్పుబడుతున్నారని మోడీ కోరుతున్న 400 సీట్లు ఇస్తే రాజ్యాంగంలో మార్పులు జరుగుతాయని ఇక ప్రజాస్వామ్యం ఉండదని హిట్లర్ పాలన కొనసాగుతుందన్నారు. మోడీ దిగజారుడు వ్యాఖ్యలు ఆయన ఓటమి భయాన్ని తెలియజేస్తున్నాయని హిందువుల మంగళ సూత్రాలు ముస్లింలకు పంచుతారన్న వ్యాఖ్యలు ఆయన భయాన్ని తెలియజేస్తున్నాయని నారాయణ తెలిపారు. మంగళసూత్రాలపై నమ్మకం లేని వ్యక్తి మంగళసూత్రాల గొప్పతనాన్ని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కుటుంబాన్ని మోసం చేసిన వాడు దేశాన్ని మోసం చేస్తారని ఆయన తెలిపారు. మోడీ కుటుంబాన్ని మోసం చేశారని ఇక దేశాన్ని మోసం చేసే కుట్రకు తెరలేపారన్నారు. బిజెపి వ్యతిరేకులపై చట్టాన్ని ప్రయోగిస్తున్నారని ఇప్పటికే ఇద్దరు ముఖ్యమంత్రులు జైలులో ఉంటే మూడో ముఖ్యమంత్రికి నోటీసు ఇచ్చారని రేవంత్రెడ్డిని అరెస్టు చేస్తే బిజెపికి పుట్టగతులు ఉండవన్నారు. తమకు ఇష్టమైన వారు ఏ తప్పు చేసిన బిజెపి మాట్లాడదని జగన్ లక్షల కోట్లు దోచుకుని పదేళ్లుగా బెయిల్ పై ఉన్న బిజెపికి దత్త పుత్రుడు కాబట్టి పట్టించుకోవడం లేదన్నారు. నామ నాగేశ్వరరావు అమాయకుడని కేసిఆర్ మాయలో పడ్డారని నారాయణ తెలిపారు. కేసిఆర్ మాటలు ఇప్పుడు జనం నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్కు కాలం చెల్లిందని తెలిపిన నారాయణ ఉత్తరాదిన బిజెపికి సీట్లు తగ్గుతున్నాయని అధికారం లోకి రావడం కల్లేనన్నారు. యేటా రెండు కోట్ల చొప్పున 20 కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సిన బిజెపి ఆ పని చేయలేదని ఆర్థిక మంత్రి ప్రకటన ప్రకారం 1.75 కోట్ల ఉద్యోగాలకు అవకాశం కల్పించారన్నారు.కానీ అందులో వాస్తవం లేదన్నారు. పబ్లిక్ సెక్టార్ను విక్రయిస్తూ కోట్లాది ఉద్యోగాలను ఊడగొడుతున్నారని నారాయణ తెలిపారు. 29 మంది రూ. 14 లక్షల కోట్లు ఎగవేస్తే అందులో 25 మంది గుజరాతీయులేనని ఆయన ఆరోపించారు. సామాన్యులు వినియోగించే చెప్పుల పైన పన్నును ఐదు నుంచి 18 శాతం పెంచిన బిజెపి కార్పొరేట్ పన్నును మాత్రం 33 నుంచి 27 శాతానికి తగ్గించిందన్నారు. లక్షల కోట్లు ఎగవేసిన 29 మందిలో ఒక్క ముస్లింమైన ఉన్నారా అని నారాయణ ప్రశ్నించారు. బిఆర్ఎస్ఈ ఊగిసలాటని బిజెపిది భయాందోళన అని ఒక్క ఓటుతో రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని నారాయణ పిలుపునిచ్చారు.

**ఎర్ర జెండాలే నాకు స్ఫూర్తి : తుమ్మల**
ఎర్రజెండాల స్ఫూర్తితోనే రాజకీయాలు ప్రారంభించానని ఆ స్ఫూర్తితోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ సిపిఐ, సిపిఎంతో నాది సుదీర్ఘ రాజకీయ ప్రయాణమని జాతీయ రాజకీయాల దృష్ట్యా అప్పుడప్పుడు కాస్త దూరమైనా కమ్యూనిస్టులతో చెలిమి మాత్రం కొనసాగుతుందని తుమ్మల తెలిపారు. ఖమ్మంజిల్లాలో ఎర్రజెండాల రెప రెపల వెనక అనేక మంది త్యాగాలు ఉన్నాయని బడుగు, బలహీన వర్గాల కోసం ఆస్తులను అమ్మి కమ్యూనిస్టులు సేవ చేశారన్నారు. రజబ్అలాంటి వ్యక్తుల సేవతో పేదల గుండెల్లో ఎర్రజెండా నిలిచిపోయిందని కమ్యూనిస్టులు కలిసి ఉన్న లేకున్నా జిల్లా అభివృద్ధిని మాత్రం ఆపలేదన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మంచినీరు కోసమే ఎర్ర జెండా పోరాటం చేసిందని ఇప్పుడా బాధ్యతను తాను తీసుకుని పేదల కోసం ఈ అధికారాన్ని ఉపయోగపెడతామన్నారు. ఇండియా కూటమిలో సిపిఐ, సిపిఎంలు కలిసి పని చేస్తున్నాయని ఖమ్మంజిల్లాలో కూటమి ఘన విజయం సాధిస్తుందని మతతత్వ బిజెపిని ఓడించేందుకు కలిసి రావాలని ప్రతి ఓటు చేతి గుర్తుకు వేసేలా కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గోదావరి జలాలతో ఖమ్మంజిల్లా సస్యశ్యామలం కావాలంటే పెద్ద మెజార్టీతో పార్లమెంటు అభ్యర్థిని గెలిపించాలన్నారు. తుమ్మల కాంగ్రెస్ వామపక్షాల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినదించారు.

**పొత్తు పరోక్షం కాదు ప్రత్యక్షమే : పొంగులేటి**
బిజెపితో బిఆర్ఎస్ పొత్తు పరోక్షం కాదు ప్రత్యక్షమేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కేసిఆర్ మాటలు దీనిని రుజువు చేస్తున్నాయని కేంద్రంలో నామ మంత్రి అవుతారంటే బిజెపితో పొత్తు లేకుండా ఎలా సాధ్యమని పొంగులేటి ప్రశ్నించారు. సిపిఐ పార్లమెంటరీ స్థాయి సదస్సులో ఆయన మాట్లాడుతూ మార్పు కోసం శాసనసభ ఎన్నికల్లో సిపిఐ, కాంగ్రెస్ కలిసి పనిచేసి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నామని అదే రీతిలో కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం మరోమారు కలిసి పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ సెక్యూలర్ పార్టీ అని కమ్యూనిస్టులు ఏమి కోరుకుంటున్నారో కాంగ్రెస్కు అధికారం వస్తే అదే చేస్తుందని పొంగులేటి తెలిపారు. దేశ భవితవ్యాన్ని విదేశాలకు తాకట్టు పెడుతున్న బిజెపి రాముని రాజకీయాల్లోకి తీసుకు వచ్చిందని మనకు అక్షింతలు ఇచ్చి అధికారాన్ని కొట్టేయాలని ప్రయత్నిస్తుందని పొంగులేటి తెలిపారు. బిజెపిని ఓడించక పోతే దేశానికి ప్రమాదమన్నారు. ఇక 2019లో సారు కారు పదహారు అంటూ కేసిఆర్ ప్రచారానికి తెలంగాణ ప్రజలు కర్రుకాచి వాతపెట్టారని ఇప్పుడు మరోసారి వాతలు తప్పవన్నారు. రూ.1.50 లక్షల కోట్లు దోచుకుని దాని నుంచి బయటపడేందుకు రాత్రిపూట చర్చలు జరుపుతున్నారని బిఆర్ఎస్ ను పొంగులేటి విమర్శించారు. అక్రమాలు బయటపడుతున్నాయని విద్యుత్ శాఖ, నీటిపారుదల, ధరణి ద్వారా దోచుకున్న సొమ్ము బయటపడక తప్పదన్నారు. తెలంగాణలో 17కు 17 స్థానాలు సెక్యూలర్ కూటమి గెలుస్తుందని బిఆర్ఎస్, బిజెపిలను చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు.

**ఉద్యమ ఖిల్లాలో కూటమికి ఎదురు లేదు : కూనంనేని**
ఉద్యమ ఖిల్లాలో ఇండియా కూటమికి ఎదురు లేదని అపూర్వ విజయాన్ని సొంతం చేసుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఖమ్మం జిల్లా అంటే కమ్యూనిస్టుల కంచుకోట అని ఆయనతెలిపారు. జాతీయ రాజకీయాల దృష్ట్యా కాంగ్రెస్ను బలపరుస్తున్నామని దేశం కోసం కమ్యూనిస్టులు అనేక త్యాగాలు చేశారనిఈ పొత్తు కూడా త్యాగం లాంటిదేనన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా బిజెపిని ఓడించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కమ్యూనిస్టులకు మోసం, దగా తెలియదని కూనంనేని తెలిపారు. మోడీ ఏ ప్రధాన మంత్రి మాట్లాడనివిధంగా నికృష్టంగా మాట్లాడుతున్నారని ఆయనకు రాజ్యాంగంపై గౌరవం లేదన్నారు. హిందువుల మధ్య కూడా ఘర్షణలుజరిగిన చరిత్రలు ఉన్నాయి కానీ స్వాతంత్ర్య అనంతరం హిందు, ముస్లింల మధ్య ఘర్షణ జరగలేదని ఆయన తెలిపారు.బిజెపిలో భయం మొదలైందని అందుకే ముస్లింలపై, క్రిస్టియన్లపై దాడులకు తెగ బడుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ నేను పక్కా లోకల్ అని మా నాన్నది చేగొమ్మ గ్రామమని నేను ఖమ్మంలో నామనాగేశ్వరరావు ఇంటి పక్కనే ఉంటానని మా అత్తగారిది పిండిప్రోలు అని ఆయన తెలిపారు. బిజెపికి ఓటు వేస్తే రూ. 65 పెట్రోలు రూ.110, రూ.400 గ్యాస్ రూ.1100లకు పెరిగిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేని బిజెపి ఇప్పుడు రామునినినాదాన్ని అందుకుందన్నారు. సెక్యూలర్ శక్తులను బలపర్చి తనకు ఓటువేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో సిపిఐ ఖమ్మంజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రా బాబు. ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు,సిద్ధినేని కర్ణకుమార్,ముత్యాలవిశ్వనాథం, నరాటి ప్రసాద్, సలీం తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల సమస్యల పరిష్కారాన్ని మోడీ దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తా

### ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి

**నల్గొండటౌన్, మే 02 (జనంసాక్షి):**
నల్లగొండ నియోజకవర్గంలో నల్గొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి నల్గొండ బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదుల నుద్దేశించి దేశం కోసం, నరేంద్ర మోడీ ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం వల్ల మన భావితరాలకు మన పిల్లల భవిష్యత్తు తరాలకు బాగుండాలంటే నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి రావాలి, 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఇతర దేశాల నుండి ప్రతి వస్తువు దిగుమతి చేసుకునే వాళ్ళం ఈరోజు నరేంద్ర మోడీ పాలనలో మెక్ ఇన్ ఇండియా లో భాగంగా ప్రతి వస్తువు మన భారతదేశంలోనే స్వదేశీ ఉత్పత్తులు తయారు చేసుకొని ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగాము యువతకు అవకాశాలు కల్పించడం, ప్రోత్సహించడం ఉద్యోగాలు కల్పించడం ద్వారా ఎంతో ముందు అడుగులో ఉన్నాము దేశ పరిరక్షణ కోసం 24 గంటలు పని చేస్తున్న నరేంద్ర మోడీని చూసి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే నేను నల్గొండ జిల్లా న్యాయవాదుల సమస్యల పరిష్కారాన్ని మోడీ దృష్టికి తీసుకుపోయి మీ యొక్క సమస్యలు పరిష్కరిస్తానని నల్గొండ పార్లమెంట్ ని అభివృద్ధి పదాలకు తీసుకెళ్తానని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరి, లింగయ్య గౌడ్, నూకల నరసింహా రెడ్డి, మాలే వెంకట్ రెడ్డి, పివి శ్యామ్ సుందర్ రావు, గాలి శ్రీనివాస్, గుండాల నరేష్, చుక్కల నాగరాజు, హరికుమార్ మరియు సీనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించి, సత్కరించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం బ్యూరో, మే 2 (జనంసాక్షి):**
ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఎస్ఎస్ సి-2024 వార్షిక ఫలితాలలో 10 కి 10 జిపీఏ సాధించిన 16 మంది ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులను గురువారం నూతన కలెక్టరేట్ లో విద్యాశాఖచే నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, విద్యార్థులను అభినందించి, శాలువా తో సత్కరించి, జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి, వారు ఎంచుకున్న లక్ష్య సాధనకు సహకరించాలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎలా సంసిద్ధమయ్యారు, వారి కుటుంబ నేపథ్యం, వారి భవిష్యత్ ప్రణాళికలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆ లక్ష్యసాధనకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. దీనికోసం విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ తరఫున తగిన మార్గదర్శనం చేయాలని ఆయన తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ సోమశేఖర శర్మ, సిఎంఓ రాజశేఖర్, డిసీఈబి కార్యదర్శి నారాయణ, ఆర్ సి ఓ లు ప్రత్యూష, అంజలి, విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సమయం గంట పాటు పొడగింపు : కలెక్టర్ హరి చందన



**నల్లగొండ బ్యూరో, మే 2,(జనంసాక్షి):**
నల్గొండ పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ సమయాన్ని గంట పాటు పొడిగిస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు.ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఆదేశాలు జారీ చేయగా, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.లోక సభ ఎన్నికల పోలింగ్ ను ఈ నెల 13 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సిందిగా గతంలో ఎన్నికల సంఘం ఆదేశించిందని, అయితే ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయాన్ని మరో గంట పోడగించాల్సిందిగా రాజకీయ పార్టీలు కోరిన నేపథ్యంలో వారి విజ్ఞప్తి మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నల్గొండ జిల్లాలోని పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించేం దుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు.లోక సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు,రాజకీయ పార్టీలు, ముఖ్యంగా జిల్లా ఓటర్లు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి మే13 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే పోలింగ్ లో ఓటర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఆమె కోరారు.

## లోకసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు



**నల్గొండటౌన్, మే 02(జనంసాక్షి)**
నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేయనున్న లోక సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని గురువారం కేంద్ర ఎన్నికల పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి, కళ్యాణ్ కుమార్ దాస్, ఆమోగ్ జీవన్ గాంకర్లు జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తిలతో కలిసి గురువారం తనిఖీ చేశారు.ఈ కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు కై ఏర్పాటు చేసిన బారికేడింగ్, స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు హాళ్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశి ఓట్ల లెక్కింపుకు వినియోగించనున్న టేబుల్లు, పోలింగ్ కేంద్రాలు, సిసి టీవీల ఏర్పాట్లు,భద్రతా చర్యలు తదితర వివరాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట పోలీసు అధికారులు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు ,ట్రాన్స్ కో ఎస్ ఈ చంద్రమోహన్,పి ఆర్ ఈ ఈ భూమయ్య,డి ఈ నాగయ్య,కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్, తదితరులు ఉన్నారు.

# ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### విధ్వంసం నుంచి వికాసం వైపు.. - గాడిన పడుతున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ..

### కాంగ్రెస్ పగ్గాలు చేపట్టే నాటికి రూ.వేల కోట్ల లోటు ..

### రూ.3,960 కోట్ల లోటు బడ్జెట్ స్థితిని గట్టెంక్కించిన ఉప ముఖ్యమంత్రి..



**మధిర ఆర్సి, మే 02. (జనంసాక్షి) :**
పదేళ్ల కేసీఆర్ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ విధ్వంసం అయింది. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరే నాటికి రాష్ట్ర ఖజానా పూర్తిగా ఒట్టిపోయింది. ఇంకా చెప్పాలంటే దివాళా అంచున ఉంది. అంకెల్లో చెప్పాలంటే.. తెలంగాణ రాష్ట్ర బొక్కసంలో మైనస్ 3,960 కోట్ల రూపాయల లోటు ఉంది. ఈ అంకెలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే అధికారికంగా ధృవీకరించింది. ఇలాంటి స్థితిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడంతో పాటు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నిల హామీలైన ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించాల్సిన గురుతర భాధ్యతను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఉంచింది. అత్యంత కఠిన సవాళ్లను ఎదుర్కొంటూ ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతి తక్కువ సమయంలోనే గాడిలోకి తెచ్చారు. వేల కోట్ల ఆర్థిక లోటును అధిగమిస్తూ.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీల రూపంలో రూ.26,374 కోట్లను చెల్లించడం ఆర్థిక వ్యవస్థపై భట్టి విక్రమార్కకు ఉన్న పరిపూర్ణ అవగాహనకు నిదర్శనం అని చెప్పాలి. ఒక వైపు అప్పులు, వడ్డీలు చెల్లిస్తూనే సంక్షేమాన్ని కూడా పరుగులు పెట్టిస్తున్నారు. రైతు భరోసాకు రూ.5,575 కోట్లు, చేయూత పేరుతో ఇస్తున్న పింఛన్లకు రూ.3840 కోట్లు, ఇలా అన్నింటికి కలిపి ఈ నాలుగు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ. 66,507 కోట్లను వెచ్చించింది.రూపాయిరూపాయి పోగేస్తూ ఒక ఇంటి పెద్ద కుటుంబాన్ని నడిపినట్లుగా, జమాఖర్చుల పద్దులను జాగ్రత్తగా గమనిస్తూ దుబారా ఎక్కడ జరుగుతోందో తెలుసుకుంటూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నారు. అవసరాలకన్నా తక్కువగా ఖర్చు చేస్తూ ఖజానాను కాపాడుతున్నారు. రాష్ట్ర సంపద ప్రజలకే చెందేలా చేయాలన్న కృత నిశ్చయంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అడుగులేస్తున్నారు. భట్టి విక్రమార్క పాటిస్తున్న పొదుపు మంత్రం, ఆర్థిక క్రమశిక్షణ వల్ల రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు వస్తాయని అటు ఆర్థిక నిపుణులు, ఇటు మేధావులు అంటున్నారు. ధరల్లో భారీ వ్యత్యాసాలు లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటే పెద్ద ఇబ్బందుఉ ఉండవని సామాన్యులు చెబుతున్నారు. ధరలు పెంచకుండా, సామాన్యులపై ఆదనపు భారం మోపకుండా భట్టి విక్రమార్క ఎలాంటి చర్యలు చేపడతారో మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది.

## అదనపు ఇవిఎం ల ఫస్ట్ లెవల్ తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం బ్యూరో, మే 2 (జనంసాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అదనపు ఇవిఎం ల ఫస్ట్ లెవల్ తనిఖీని గురువారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ పరిశీలించారు. నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం, వివిప్యాట్ల గోడౌన్ లో చేపట్టిన అదనపు ఇవిఎం ల ఫస్ట్ లెవల్ తనిఖీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు, నోటా తో కలిపి 36 అవుతున్నారని అన్నారు. ఒక్కో బ్యాలెట్ యూనిట్లో 16 మంది అభ్యర్థులకు అవకాశం ఉన్నందున, ఎన్నికల నిర్వహణకు 3 బ్యాలెట్ యూనిట్ ల అవసరం ఉందన్నారు. ఇందుకై అదనపు ఇవిఎం లను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇవిఎం గోడౌన్ లో ఉన్న వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందిన 252 బ్యాలెట్ యూనిట్లు, 252 కంట్రోల్ యూనిట్లు, అదనంగా కేటాయించిన 2200 బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ తనిఖీలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బుధవారం నుండి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు

- గడప గడప కు వెళ్లి ప్రజలతో మమేకం కావాలి
- బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ



**ఖమ్మం టౌన్,మే2(జనంసాక్షి):**
కాంగ్రెస్ మోసం వల్ల ప్రజల్లో మార్పు వచ్చింది.. ప్రతి కార్యకర్త కంకణబద్ధులై గడప గడపకు వెళ్లి తలుపు తట్టి ప్రజలతో ఏకమై మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా. కార్యాలయంలో గురువారం జరిగిన ఖమ్మం టూ టౌన్ ఏరియా పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమయం తక్కువుగా ఉన్నందున అందరం కష్టపడి పని చేద్దామని చెప్పారు.జిల్లాలో కేసీఆర్ సభలు సక్సెస్ అయ్యాయని, ప్రజలు ఆలోచనలో పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ చేసిన మోసంపై ప్రజల్లో విస్తృత చర్చ నడుస్తోందని పేర్కొన్నారు.మంచి వాతావరణం ఉందని, బూత్ స్థాయిలో రాత్రి%శీ% బవళ్ళు కష్టపడి పని చేయాలన్నారు. కార్యకర్తలే కదానాయకులని కష్టించి పని చేస్తే టూ టౌన్ లో మంచి మెజార్టీ ఖాయమన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు మంచి మెజార్టీతో గెలవబోతున్నారని చెప్పారు. 13 న జరిగే ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నామని చెప్పారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గ్రహించి, ఆలోచనలో పడ్డారని, వారిని వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో కలిసి ఓట్లు రాబట్టాలని అన్నారు ప్రజలు,కార్యకర్తల వల్లే నాయకులకు పదవులని అన్నారు పార్టీ ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుని, ప్రజల్లో ఎదగాలన్నారు . రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ సభలకు వచ్చిన జనాన్ని చూసి కాంగ్రెస్ కు వణుకు పుట్టిందన్నారు. అన్ని వర్గాల్లో కాంగ్రెస్ పట్ల తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ప్రతి ఇంటికి వెళ్లి వారిని కదిలించాలని అన్నారు. ప్రజలే అంతిమంగా న్యాయ నిర్ణేతలని, వారితో కలిసి పని చేస్తే నామ మంచి మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా ప్రయోజనాలు నెరవేరాలన్నా నామ నాగేశ్వర రావు గెలుపు తప్పనిసరన్నారు. నామ గెలిస్తే ఇక్కడే ప్రజల మధ్య ఉంటారని, కానీ ఆ పార్టీ అభ్యర్థి ఎక్కడుంటారో తెలియని దుస్థితి నెలకొందన్నారు.ఈసీ ద్వారా కేసీఆర్ కు నోటీస్ ఇప్పించి, కావాలనే ఆయన్ని 48 గంటల పాటు మాట్లాడకుండా నిర్బంధం చేసారని పేర్కొన్నారు. బీసీ కి రెండోసారి రాజ్యసభ ఇచ్చి గౌరవించిన కేసీఆర్ రుణాన్ని బీసీలంతా తీర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం , బుర్రి వెంకట్, పొన్నం వెంకటేశ్వర్లు, వెంకటరమణ , మోతారపు సుధాకర్, దోరేపల్లి శ్వేత, పగడాల శ్రీదేవి ,వినయ్పార్థసారధి, తాజుద్దీన్ , తదితరులు పాల్గొన్నారు.

# విపణి

## ఏప్రిల్‌లో మహీంద్రా హవా

### వాహన అమ్మకాలు 70,471 యూనిట్లు




**దిల్లీ:** 2024 ఏప్రిల్‌లో మహీంద్రా మొత్తం (హోల్‌సేల్) అమ్మకాలు 13% పెరిగి 70,471 యూనిట్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే కాలంలో మొత్తం అమ్మకాలు 62,294 యూనిట్లు.ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రయాణికుల వాహన అమ్మకాలు 18 శాతం పెరిగి 41,008 యూనిట్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే కాలంలో ఈ అమ్మకాలు 34,698 యూనిట్లు. మొత్తం ఎగుమతులు గత నెలలో 1,813 యూనిట్ల నుంచి 2 శాతం పెరిగి 1,857 యూనిట్లకు చేరుకున్నాయి. ఈ ఏప్రిల్‌లో ట్రాక్టర్ విక్రయాలు 2 శాతం పెరిగి 37,039 యూనిట్లకు చేరాయని, గతేడాది ఇదే నెలలో విక్రయాలు 36,405 యూనిట్లుగా ఉన్నాయని కంపెనీ తెలిపింది.

## డీఎస్‌పీ టెక్నాలజీతో బౌల్ట్ సౌండ్‌బార్..

**జనంసాక్షి:**ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ బౌల్ట్ తమ తొలి సౌండ్‌బార్‌ను విడుదల చేసింది. తద్వారా హోమ్ ఆడియో డివైజ్ రంగంలోకి ఈ కంపెనీ ప్రవేశించింది.బాస్‌బాక్స్ ఎక్స్120, బాస్‌బాక్స్ ఎక్స్180.. రెండు వేరియంట్లలో తీసుకొచ్చింది. 'డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, బ్లూటూత్ 5.3 వంటి కొన్ని అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి.బౌల్ట్ బాస్‌బాక్స్ ఎక్స్120 (120) రెండు సౌండ్ డ్రైవర్లతో వస్తోంది. 120ఖీఓూ ఆడియో ఔట్‌పుట్ ఇస్తుంది. చిన్న గదులకు ఇది సరిగ్గా సరిపోతుంది. వైర్డ్ సబ్‌వూఫర్ బాస్ ఔట్‌పుట్ కూడా ఉండడం విశేషం. ఆడియో సెట్ చేయడానికి మూవీ, మ్యూజిక్, న్యూస్ ఇలా మూడు ఆప్షన్లు ఉన్నాయి. ఈ సౌండ్‌బార్‌ను నియంత్రించడానికి కంట్రోల్ ప్యానెల్‌తో పాటు రిమోట్ కూడా ఉంది. సౌండ్ క్వాలిటీని మెరుగుపర్చేందుకు డీఎస్‌పీ టెక్నాలజీని పొందుపర్చారు.బాస్‌బాక్స్ ఎక్స్180 (180) నాలుగు సౌండ్ డ్రైవర్స్‌తో వస్తోంది. పెద్ద గదులకు సరిపోయేలా దీన్ని రూపొందించారు. దీంట్లోనూ సబ్‌వూఫర్, మూడు రకాల ఆడియో సెట్టింగ్‌లు ఉన్నాయి. మిగిలిన ఫీచర్లన్నీ ఎక్స్120 తరహాలోనే ఉన్నాయి. 2.1 ఛానెల్ సెటప్‌తో వచ్చే ఈ రెండు సౌండ్‌బార్లు బ్లూటూత్ 5.3, ఏయూఎక్స్, యూఎస్‌బీ, ఆప్టికల్, హెచ్‌డీఎంఐ వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. స్మార్ట్ టీవీ, కంప్యూటర్లు, మొబైళ్లు, గేమింగ్స్ కన్సోళ్ల వంటి డివైజ్‌లకు కనెక్ట్ చేసుకోవచ్చు.

## బోయింగ్ లోపాలను ఎత్తిచూపిన విజిల్ బ్లోయర్ ఆకస్మిక మృతి

### 2 నెలల వ్యవధిలో రెండో ఘటన




ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్‌కు చెందిన 737 మ్యాక్స్ విమానాల్లో లోపాలు బయటపెట్టిన విజిల్ బ్లోయర్ (ప్రజావేగు) జాషువా డీన్ (45) ఆకస్మికంగా మరణించారు. బోయింగ్ సప్లయర్ అయిన స్పిరిట్ ఏరో సిస్టమ్స్‌లో గతంలో క్వాలిటీ ఆడిటర్‌గా వ్యవహించిన డీన్.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవడంతో రెండు వారాల క్రితం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. ఆరోగ్యం క్షీణించడంతో ఎక్మో కూడా అందించారు. అయినా ఫలితం లేకపోయింది. ఇన్‌ఫెక్షన్ వేగంగా విస్తరించడం వల్ల ఆయన మరణించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో లోపాలు బయటపెట్టిన జాన్ బార్నెట్ ఆత్మహత్యకు పాల్పడిన రెండు నెలలకే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.బోయింగ్‌కు చెందిన 737 మ్యాక్స్ విమానాల తయారీలో లోపాలను స్పిరిట్ సంస్థ పట్టించుకోవడం లేదని డీన్ ఆందోళన వ్యక్తం చేశారు. విమాన లోపాలను బయటకు వెల్లడించారన్న కారణంతో ఆయన్ను గతేడాది ఏప్రిల్‌లో ఉద్యోగ బాధ్యతల నుంచి తప్పించారు. మరోవైపు బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ తయారీలో ప్రమాణాలు పాటించడం లేదంటూ బెర్నాట్ కూడా సంబంధిత సమాచారాన్ని బహిర్గతం చేశారు. లోపాలు బయటపెట్టినందుకు దావా కూడా ఎదుర్కొన్నారు. దాదాపు 32 ఏళ్ల పాటు బోయింగ్‌లో పని చేసిన ఆయన 2017లో రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మార్చి 9న తనంతట తానే గాయపరుచుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.విమానాల్లో లోపాలు బయటపెట్టిన ఇద్దరు ఉద్యోగులపై బోయింగ్ పగబట్టిందంటూ రెండేళ్ల క్రితమే బోయింగ్‌కు చెందిన యూనియన్ ఆరోపించింది. ఈ క్రమంలో వరుస ఉదంతాలు జరగడం గమనార్హం. మరోవైపు గతంలో బోయింగ్ ఇంజినీర్‌గా పనిచేసిన మరో ప్రజావేగు సామ్ సలేపూర్ ఇటీవల అమెరికా సెనేట్‌లో పలు కీలక విషయాలను బయటపెట్టాడు. ఉత్పత్తి అవరోధాలను అధిగమించడానికి బోయింగ్ కంపెనీ షార్ట్‌కట్ మార్గాన్ని ఎంచుకుంటోందని పేర్కొన్నాడు. దీనివల్ల విమాన ప్రయాణంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నాడు. దీనివల్ల కంపెనీ భద్రత, విమాన లైఫ్ సైకిల్ కూడా తగ్గుతుందన్నాడు. బోయింగ్ విమానాలు పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది జనవరిలో ఆ కంపెనీకి చెందిన 737 మ్యాక్స్ విమానం డోర్ ఊడింది. అంతకుముందు ఇండోనేషియా, ఇథియోపియాల్లో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇవే విమానాలు 346 మంది ప్రయాణికుల ప్రాణాలను బలి తీసుకున్నాయి.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.75 | ₹ 3.77 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

| | 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|---|
| హైదరాబాద్ | ₹65,350 | ₹71,290 |
| చెన్నై | ₹66,150 | ₹72,160 |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్ ₹87,000

## క్రెడిట్ కార్డుల క్యాష్‌బ్యాక్ టిప్స్‌పై అవగాహన తప్పనిసరి

క్యాష్‌బ్యాక్ అనేది వినియోగదారులకు క్రెడిట్ కార్డులు అందించే ముఖ్య ప్రయోజనాల్లో ఒకటి. ఇది క్రెడిట్ కార్డుదారులకు రివార్డ్ వంటిది.క్రెడిట్ కార్డులపై ఖర్చు చేస్తున్నప్పుడు సంపాదించడానికి మంచి అవకాశాన్ని అందిస్తాయి. సాధారణ ఖర్చులకు క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. అయినప్పటికీ, కార్డుదారులు వారి ఆర్థిక అలవాట్లు, అవసరాలు, చెల్లింపుల క్రమశిక్షణను పరిగణనలోకి తీసుకుని వాటిని తెలివిగా ఉపయోగించడం చాలా అవసరం. క్యాష్‌బ్యాక్ క్రెడిట్ కార్డుతో వస్తువులను కొనుగోలు చేయడానికి కార్డు స్వైప్ చేసినప్పుడు కొంత డబ్బును తిరిగి పొందేందుకు వీలుంటుంది. ఇది కార్డుదారుడికి పాయింట్లు లేదా నగదు రూపంలో రావొచ్చు. చాలా క్రెడిట్ కార్డులు కిరాణా, ఆహారం, లైఫ్ స్టైల్, వినోదం, ఎలక్ట్రానిక్స్, బిల్లుల చెల్లింపులపై క్యాష్‌బ్యాక్‌ను అందిస్తున్నాయి.క్యాష్‌బ్యాక్‌గా మొత్తం వినియోగదారులు ఉపయోగించే క్రెడిట్ కార్డు రకాన్ని బట్టి ఉంటుంది. కార్డును ఉపయోగించి కార్డుదారుడు చేసే ఖర్చులలో భాగంగా క్యాష్‌బ్యాక్ అందుతుంది. ఈ క్యాష్‌బ్యాక్ కార్డుదారుడి ఖాతాకు క్రెడిట్ చేస్తారు లేదా తదుపరి బిల్లు చెల్లింపు సమయంలో సర్దుబాటు చేస్తారు. కొన్ని క్రెడిట్ కార్డులతో క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలను పెంచుకోవచ్చు. చాలా వరకు క్యాష్‌బ్యాక్ అందించే క్రెడిట్ కార్డులు.. ఇంధనం, ప్రయాణాలు, డైనింగ్, సూపర్ మార్కెట్స్/ స్టోర్స్‌లో కొనుగోళ్లు, యుటిలిటీ బిల్లులు, ఆన్‌లైన్ షాపింగ్ లేదా లైఫ్ స్టైల్ కొనుగోళ్లు వంటి నిర్దిష్ట ఖర్చులకు క్యాష్‌బ్యాక్‌లను అందించడంపై దృష్టి పెడతాయి.క్రెడిట్ కార్డు ద్వారా ప్రతి చెల్లింపుపై ఎక్కువ క్యాష్‌బ్యాక్ రివార్డ్స్ పొందడానికి, ముందుగా సరైన కార్డును ఎంచుకోవాలి. కొన్ని కార్డులు ఏడాది పొడవునా క్యాష్‌బ్యాక్ సదుపాయాన్ని అందిస్తాయి. మరికొన్ని పండుగ విక్రయాల వంటి నిర్దిష్ట సందర్భాలలో మాత్రమే అందిస్తాయి. మీరు డబ్బు ఖర్చు చేసే విధానం ఆధారంగా తగిన కేటగిరీ క్రెడిట్ కార్డు ఎంచుకోవలసి ఉంటుందని గుర్తుంచుకోండి. కార్డు తీసుకునే ముందు మీరు ప్రతి నెలా ఏ కేటగిరీ ఖర్చులు ఎక్కువగా చెల్లిస్తున్నారో తనిఖీ చేయండి. దీంతో ఆ కేటగిరీకి చెందిన కార్డును ఎంచుకోవచ్చు. ఇలా చేయడం ద్వారా ఎక్కువ లాభాలతో అత్యుత్తమ డీల్స్ పొందొచ్చు. భారత్‌లో క్రెడిట్ కార్డులపై క్యాష్‌బ్యాక్ ఫీచర్లు వినియోగదారులకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తున్నాయి.కొన్ని కార్డులు అధిక రుసుములతో వచ్చినప్పటికీ, మెరుగైన క్యాష్‌బ్యాక్ రివార్డ్స్‌ను అందిస్తాయి. కార్డులు అన్ని కొనుగోళ్లపై ఒకే రకమైన క్యాష్‌బ్యాక్ అందించవు. కొన్ని కార్డులు కిరాణా సామాగ్రిపై 5% క్యాష్‌బ్యాక్ అందించవచ్చు. అవే కార్డులు ఇంధనం లేదా డైనింగ్‌పై 1% మాత్రమే రివార్డ్స్ అందిస్తాయి. అయితే, క్యాష్‌బ్యాక్ రివార్డ్స్‌ను పొందడం కోసం క్రెడిట్ కార్డు బిల్లును పెంచకూడదు. దీనివల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదురై అసలు ప్రయోజనాలు దెబ్బతింటాయి. క్రెడిట్ కార్డులు జారీచేసేవారు అందించిన వెల్‌కం ఆఫర్స్, సైన్-అప్ బోనస్‌లను ఉపయోగించుకోవచ్చు. కొన్ని క్రెడిట్ కార్డులు నిర్దిష్ట వ్యాపారులు లేదా బ్రాండ్స్‌తో టై-అప్స్ కలిగి ఉంటాయి. వారి వద్ద షాపింగ్ చేసేటప్పుడు అదనపు క్యాష్‌బ్యాక్ లేదా డిస్కౌంట్స్ పొందొచ్చు. క్యాష్‌బ్యాక్ క్రెడిట్ కార్డులతో మీరు స్వైప్ చేసిన ప్రతిసారీ నగదు రూపంలో లేదా రివార్డ్ పాయింట్ల రూపంలో కొంత మొత్తం మీ ఖాతాకు జమ అవుతుంది. ఉదాహరణకు మీరు ఐసీఐసీఐ బ్యాంక్ అమెజాన్ పే క్రెడిట్ కార్డు ప్రైమ్ మెంబర్‌గా ఉన్నట్లయితే.. అమెజాన్ ఇండియా కొనుగోళ్లపై 5% వరకు క్యాష్‌బ్యాక్‌ను పొందొచ్చు.ఆన్‌లైన్ షాపింగ్ అందరి జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారింది. చాలా క్రెడిట్ కార్డులు ఆన్‌లైన్ రిటైలర్స్/ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌తో భాగస్వామ్యాన్ని కలిగి ఉంటాయి. అటువంటి పరిస్థితిలో భాగస్వామి వెబ్‌సైట్స్ కొనుగోళ్లపై ఎక్కువ క్యాష్‌బ్యాక్ రివార్డ్స్‌ను పొందే అవకాశాలు ఉంటాయి. ఇది కాకుండా క్రెడిట్ కార్డుల ద్వారా యుటిలిటీ బిల్లులు, ఫోన్ బిల్లులు, బీమా ప్రీమియంల వంటి రెగ్యులర్ ఖర్చులను చేయడం వల్ల మరిన్ని క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలను పొందవచ్చు. ప్రత్యేక ఆఫర్లు/డిస్కౌంట్స్ ఉన్నప్పుడు ఎలక్ట్రానిక్స్ ఉపకరణాలు వంటి పెద్ద కొనుగోళ్లు చేయడం వలన క్యాష్‌బ్యాక్ మొత్తాన్ని గణనీయంగా పెంచుకునే అవకాశముంది. మరికొన్ని కార్డులు.. విమాన, హోటల్, కారు అద్దె బుకింగ్‌ల కోసం క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలను అందిస్తూ ప్రయాణ సంబంధిత ఫీచర్‌లపై దృష్టి సారిస్తాయి.



# మహిళా కమిషన్‌లో ప్రక్షాళన

### ఏకంగా 223 మంది సభ్యుల తొలగింపు • దిల్లీ ఎల్జీ కీలక నిర్ణయం..



**దిల్లీ(జనంసాక్షి):** దేశ రాజధానిలో లెఫ్టినెంట్ గవర్నర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం మధ్య విభేదాలు కొనసా గుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. దిల్లీ మహిళా కమిషన్‌లో 223 మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గత ఛైర్‌పర్సన్ స్వాతి మాలివాల్ నిబంధనలను ఉల్లంఘించి మరీ వీరిని నియమించారని అందులో ఆరోపించారు."చట్ట ప్రకారం దిల్లీ మహిళా కమిషన్‌లో 40 పోస్టులను మాత్రమే కేటాయించారు. కానీ, మాజీ ఛైర్‌పర్సన్ స్వాతి మాలివాల్.. లెఫ్టినెంట్ గవర్నర్, ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే 223 కొత్త ఉద్యోగాలను సృష్టించారు. కాంట్రాక్టు ఉద్యోగుల కింద వీరిని నియమించుకున్నారు. అయితే, ఒప్పంద నియామకాలు చేపట్టేందుకు కమిషన్‌కు అధికారం లేదు. ఆర్థిక శాఖ అనుమతి లేకుండా ప్రభుత్వంపై అదనపు భారం మోపే నిర్ణయాలను కమిషన్ తీసుకోకూడదు" అని ఎల్జీ కార్యాలయం తన ఉత్తర్వుల్లో వెల్లడించింది.ఇక కమిషన్ సిబ్బంది వేతనాలు, భత్యాల పెంపు విషయంలోనూ మార్గదర్శకాలను ఉల్లంఘించారని దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపింది. చట్ట విరుద్ధంగా విధుల్లోకి తీసుకున్న ఆ 223 మంది ఉద్యోగులను తక్షణమే తొలగిస్తున్నట్లు స్పష్టం చేసింది. దిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా 9 ఏళ్ల పాటు స్వాతి మాలివాల్ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ ఏడాది జనవరిలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆమెను రాజ్యసభకు నామినేట్ చేసింది. ఆ తర్వాత నుంచి కమిషన్ ఛైర్‌పర్సన్ పదవి ఖాళీగా ఉంది.ఈ ఉత్తర్వులను స్వాతి మాలివాల్ సోషల్ మీడియా వేదికగా ఖండించారు. "ఒప్పంద ఉద్యోగులను తొలగిస్తే మహిళా కమిషన్‌ను మూసివేయాల్సిన పరిస్థితి ఉంటుంది. ఎంతో మంది త్యాగాల ఫలితంగా ఈ సంస్థను ఏర్పాటు చేసుకోగలిగాం. అలాంటి కమిషన్‌కు సిబ్బందిని ఇచ్చి రక్షణ కల్పించాల్సింది పోయి.. దాన్ని సమూలంగా నాశనం చేయాలని చూస్తున్నారు. నేను బతికి ఉన్నంతవరకు అలా జరగనివ్వను. కావాలంటే నన్ను జైల్లో పెట్టండి.. మహిళలను వేధించొద్దు" అని ఆమె రాసుకొచ్చారు. కాగా.. గత కొన్ని రోజులుగా దిల్లీ ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య పాలన విషయంలో విభేదాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ వ్యవహారాలను ఎల్జీ ఆఫీస్ అడ్డుకుంటోందని ఆప్ సర్కారు ఆరోపించింది.

## బ్రిజ్‌భూషణ్ కుమారుడికి టికెట్

### లైంగిక వేధింపుల ఎఫెక్ట్..



**దిల్లీ:** అనుకున్నట్లే జరిగింది. రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ను ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పక్కన బెట్టింది.అయితే ఆ స్థానంలో ఆయన కుమారుడికి టికెట్ కల్పించింది. ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ స్థానం నుంచి కరణ్ భూషణ్ సింగ్ పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇక రాయబరేలీ నుంచి దినేశ్ ప్రతాప్ సింగ్‌ను నిలబెట్టింది.కైసర్‌గంజ్ లోక్‌సభ స్థానానికి వరుసగా మూడు పర్యాయాలుగా బ్రిజ్‌భూషణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019 ఎన్నికల్లో 2లక్షల మెజార్టీతో విజయం సాధించారు. అయితే లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ గతేడాది జనవరిలో అగ్రశ్రేణి రెజ్లర్లు ఆయనకు వ్యతిరేకంగా రోడ్డెక్కి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి బ్రిజ్‌భూషణ్ పేరు వార్తల్లో నిలిచింది. ఈ క్రమంలోనే రెజ్లింగ్ సమాఖ్య నుంచి వైదొలిగిన ఆయన క్రీడారాజకీయాలకు స్వస్తి పలికారు. అయితే, జాతీయ స్థాయి రెజ్లర్ల ఆందోళన నేపథ్యంలో ఆయనపై పార్టీలో తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. ఈ క్రమంలోనే తాజా ఎన్నికల్లో ఆయనను భాజపా హైకమాండ్ పక్కనబెట్టింది.కానీ, ఉత్తరప్రదేశ్‌లో అతిపెద్ద బాహుబలి నేతల్లో ఒకరిగా బ్రిజ్‌భూషణ్‌కు పేరుంది. భారీ సంఖ్యలో కేసులు ఉన్నప్పటికీ.. ఎంపీగా ఏకంగా ఆరుసార్లు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. విద్యాసంస్థలు, అఖాడాలు నిర్వహిస్తూ యువతలో పాపులారిటీ సంపాదించారు. యూపీలోని గోండా చుట్టుపక్కల అరడజను జిల్లాల్లో ఆయన హవా కనపడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే కైసర్‌గంజ్ స్థానంలో పార్టీ ఆయన కుమారుడికి అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది.బ్రిజ్‌భూషణ్ చిన్న కుమారుడైన కరణ్ ప్రస్తుతం యూపీ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నారు. గోండాలోని కో-ఆపరేటివ్ విలేజ్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌కు అధ్యక్షుడిగానూ వ్యవహరిస్తున్నారు. బ్రిజ్‌భూషణ్ మరో కుమారుడు ప్రతీక్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు.ఇక, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయ్‌బరేలీ స్థానంలో రాష్ట్ర మంత్రి దినేశ్ ప్రతాప్ సింగ్‌ను బరిలోకి దించింది. 2019 ఎన్నికల్లోనూ ఈయన సోనియాపై పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 2022లో శాసనమండలి నుంచి ఎన్నికై కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. తొలుత ఈ స్థానం నుంచి వరుణ్ గాంధీని నిలబెడతారని ప్రచారం జరిగింది. పార్టీ ప్రతిపాదనకు ఆయన తిరస్కరించినట్లు తెలిసింది.కాగా.. ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న సోనియా ఇటీవలే రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. కుమార్తె కోసమే ఆమె పోటీ నుంచి వైదొలిగినట్లు వార్తలు వచ్చాయి. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేస్తారని గత కొంతకాలంగా వినిపిస్తున్నా.. దీనిపై కాంగ్రెస్ ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. అమేఠీ, రాయ్‌బరేలీ స్థానాలకు హస్తం పార్టీ ఈ రోజే అభ్యర్థులను ఖరారు చేసే అవకాశముంది.కైసర్‌గంజ్, అమేఠీ, రాయ్‌బరేలీ స్థానాలకు ఐదో విడతలో భాగంగా మే 20వ తేదీన పోలింగ్ జరగనుంది. నామినేషన్ దాఖలు చేయడానికి తుదిగడువు రేపటి (మార్చి 3)తో ముగియనుంది.




## భానుడి దెబ్బకు..

## ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్‌నెట్స్ ఏర్పాటు

రోజురోజుకూ ఎండలు మండుతున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలతో పలు రాష్ట్రాలు నిప్పుల కొలిమిలా మారుతున్నాయి. పగటిపూట కాలు బయటపెడితే 'వడ'లెత్తిపోాల్సిందే..!కానీ, ఆఫీసులు, ఇతరత్రా అవసరాల కోసం బయటకు వెళ్లక తప్పని పరిస్థితి. అలాంటి వారి కోసం పుదుచ్చేరి సర్కారు మంచి ఆలోచన చేసింది. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆగే వాహనదారులు ఎండలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు గ్రీన్ నెట్స్‌తో పందిళ్ల మాదిరిగా ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రజా పనుల విభాగం ఆధ్వర్యంలో పుదుచ్చేరి వ్యాప్తంగా పలు సిగ్నళ్ల వద్ద కొంత దూరం వరకు ఈ గ్రీన్ షేడ్ నెట్స్ ను ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు నెట్టింట వైరల్ గా మారాయి. భానుడి ప్రతాపంతో అల్లాడిపోతున్న వాహనదారులకు ఉపశమనం కలిగించేలా పుదుచ్చేరి అధికారులు చేసిన ఈ ప్రయత్నాన్ని నెటిజన్లు మెచ్చుకుంటున్నారు.

# జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

## ప్రజ్వల్ రేవణ్ణపై లుక్‌అవుట్ నోటీసు

### లైంగిక దౌర్జన్యం కేసు..



**బెంగళూరు:** లోక్‌సభ ఎన్నికల వేళ మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ కుమారుడు రేవణ్ణ, మనవడు ప్రజ్వల్‌లపై నమోదైన లైంగిక దౌర్జన్యం కేసు కర్ణాటక రాజకీయాల్లో పెను దుమారానికి దారితీసింది.ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్).. విచారణకు హాజరవ్వాలని ఇటీవల వీరిద్దరికీ నోటీసులు జారీ చేసింది. అయితే, తనకు సమయం కావాలని ప్రజ్వల్ కోరారు. ఇందుకు తిరస్కరించిన సిట్ నేడు ఆయనపై లుక్‌అవుట్ నోటీసు జారీ చేసింది.హాసన సిట్టింగ్ ఎంపీగా ఉన్న ప్రజ్వల్ రేవణ్ణ.. ఈ కేసు వెలుగులోకి రాగానే దేశం విడిచి వెళ్లిపోయారు. ఈ కేసుపై నిన్న తొలిసారిగా సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన.. విచారణకు హాజరయ్యేందుకు వారం రోజులు గడువు కావాలని కోరారు. వాస్తవాలు త్వరలోనే బయట పడతాయని అన్నారు. ఆయన అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. ఈ క్రమంలోనే లుక్‌అవుట్ నోటీసు ఇచ్చింది. దీంతో ప్రజ్వల్ దేశంలో అడుగుపెట్టగానే పోలీసులు కస్టడీలోకి తీసుకునే వీలు ఉంటుంది. ప్రస్తుతం ఆయన జర్మనీలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, విచారణకు సహకరిస్తానని తండ్రి హెచ్‌డీ రేవణ్ణ ఇప్పటికే వెల్లడించారు.ఎన్డీయే కూటమి అభ్యర్థిగా హాసన నుంచి పోటీ చేసిన ప్రజ్వల్‌పై ఇటీవల లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆయనకు సంబంధించినవిగా చెబుతున్న కొన్ని అభ్యంతరకర వీడియోలు వెలుగులోకి రావడంతో పాటు బాధిత మహిళల ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రజ్వల్, ఆయన తండ్రిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు నిమిత్తం కర్ణాటక ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. కాగా.. ప్రజ్వల్ పాస్‌పోర్టును రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నిన్న ప్రధాని మోదీకి లేఖ రాశారు.

## కేసీఆర్ పంథాలోనే రేవంత్

కుటుంబాన్ని కాపాడేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఇందులో కరీంనగర్ మంత్రి హస్తం ఉందన్నారు. అనేక ఆరోపణలపై సిట్‌లు వేయడం.. మూసివేయడం సాధారణంగా మారింది. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం. పెద్దల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్‌రావు చెప్పారు. ఇందులో నేను, రేవంత్‌రెడ్డి కూడా బాధితులమే. ఇదంతా అసెంబ్లీ ఎన్నికల నుంచి జరుగుతోంది. నా కుటుంబ సభ్యులు, సిబ్బంది ఫోన్లనూ ట్యాప్ చేశారు. ఇందులో హరీశ్‌రావు కూడా బాధితుడే. 317జీవో, టీఎస్‌పీఎస్సీ సమయంలో నన్ను అరెస్టు చేయడానికి కారణం ఫోన్ ట్యాపింగ్. దీంతో కేసీఆర్, కేటీఆర్‌కు సంబంధం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రజల ముందు వాస్తవాలను పెట్టడం లేదు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే దీనిపై విచారణ జరిపించాలి. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలి. సీబీఐకి ఇవ్వకపోతే ఈ కుంభకోణంతో హస్తం పార్టీకి సంబంధం ఉన్నట్లే' అని బండి సంజయ్ అన్నారు.వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని.. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగింది .. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం కరీంనగర్ లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబమిచ్చే సలహా సూచనలకు అనుగుణంగా సదరు మంత్రి పని చేస్తున్నారని.. కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని గుర్తు చేసారు. రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ కన్ఫెష సర్టి÷డ్ కాపీని బండి సంజయ్ మీడియాకు ప్రదర్శించారు. ఫోన్ ట్యాపింగ్ లో తాను, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన బాధితులమని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడింది, ఫాంహౌజ్ నుండి ధర్నా చౌక్ కు కేసీఆర్ గుంజుకొచ్చేలా చేశాననే కోపంతో నన్ను టార్గెట్ చేశారన్నారు. ఒక అధికారి నా వద్దకు వచ్చి నాతోపాటు మా కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లను ట్యాపింగ్ చేశారని చెప్పారని.. నేను వాడే సిమ్ కార్డును డూప్ సిమ్ తీసుకుని నా ఫోన్లన్నీ ట్యాప్ చేశారన్నారు. మా ఇంటి వద్దనున్న పెట్రోల్ బంక్ సమీపంలో, టెంపుల్ సమీపంలో వాహనాలను ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావు కరీంనగర్ లో మకాం వేసి మా ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. రాధాకిషన్ రావు ప్రతిమ హోటల్ లోని 314 రూంలో ఉంటూ తన ఫోన్ తో పాటు పెద్దపల్లి, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థుల ఫోన్లను ట్యాప్ చేయడంతో వాళ్ల పైసలు పట్టుకున్నారని గుర్తు చేశారు. ఇదంతా కేసీఆర్ తో జిల్లా మంత్రి కుమ్మక్కై సాగించిన కుట్ర ఇదన్నారు.

# మ్యాచ్ ఫిక్సింగ్ కి బ్రాండ్ అంబాసిడర్ బండి

- ఓటమి భయంతో సంజయ్ కి మతి భ్రమించింది..
- 2014 నామినేషన్ కి మంగళసూత్రం అమ్మిన నీకు నేడు వేల కోట్లు ఎక్కడివి ?
- నా కుటుంబం ఒక కడిగిన ముత్యం లాంటిది..
- మాపై ఒక చిన్న ఆరోపణ కూడా లేదు..
- నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు..
- విలేకరుల సమావేశంలో బండి సంజయ్ కి కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల వార్నింగ్..



**కరీంనగర్ బ్యూరో, మే 02 (జనంసాక్షి) :**
మ్యాచ్ ఫిక్సింగ్ కి బండి సంజయ్ బ్రాండ్ అంబాసిడర్ లాంటివాడని, తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఎంతకైనా దిగజారే వ్యక్తిగా పేరుగాంచాడని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ధ్వజమెత్తారు. కరీంనగర్ నగరంలోని హోటల్ మైత్రి కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్ర రావు మాట్లాడుతూ మాజీ డిజిపి ప్రభాకర్ రావుతో తనకు సంబంధాలు ఉన్నాయని బండి సంజయ్ చేస్తున్న ఆరోపణలను ఖండించారు. తనకు ఏదో కరీంనగర్ లో ఇల్లు లేక అశోక్ రావ్ ఇంట్లో ఉంటున్నట్టు బండి సంజయ్ మాట్లాడడం సరైన పద్ధతి కాదని, నోరు అదుపులో ఉంచుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదని, ప్రభాకర్ రావు ఎవరో కూడా తనకు తెలియదని తన స్నేహితుడి వియ్యంకుడైనంత మాత్రాన ప్రభాకర్ రావుతో సంబంధాలు ఉన్నాయని విమర్శించడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. ఫోన్ ట్యాంపింగ్ పై స్పందించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, విచారణను ముమ్మరం చేయాలని పలుమార్లు తమ నేత రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుకుతెచ్చారు. 2014 ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు నామినేషన్ పత్రాలను కోసం తన భార్య మెడలోని పుస్తెలు అమ్ముకున్నానని చెప్పిన బండి సంజయ్ పదేళ్లలో వేల కోట్లు ఎలా సంపాదించారని కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ నిలదీశారు. కరీంనగర్ లో మ్యాచ్ ఫిక్సింగ్ కు తెరలేపిన ఘనుడు బండి సంజయ్ అని గ్రానైట్ మాఫియా, ల్యాండ్ మాఫియా, కేబుల్ బ్రిడ్జ్, స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ తదితర పనుల్లో ఎంత దోచుకున్నావో ప్రజలకు తెలుసని ఆయన విమర్శించారు. మొన్నటి వరకు బీఆర్ఎస్ కు వంత పాడిన బండి సంజయ్ ఇప్పుడు ఫోన్ టాపింగ్ లో ఇరుకోవడం వల్ల మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యంత అవినీతికి పాల్పడ్డ బండి సంజయ్ బండారం బయటపడటంతోనే బిజెపి అతన్ని అధ్యక్ష పదవి నుంచి తొలగించిందని పేర్కొన్నారు. తాను ఎంపీగా పోటీ చేయాలనుకున్నప్పుడు స్థానికులు, కొందరు పాత్రికేయులు కూడా సంజయ్ దగ్గర వేలకోట్లు ఉన్నాయి నువ్వు ఆయన మీద తట్టుకోగలవా? అని తనను అడిగారని, కానీ తాను ఇంత లోతుగా ఆలోచించలేదన్నారు. మాజీ పోలీసు అధికారి ప్రభాకర్ రావు మీద ఆరోపణలు వస్తే, తన చిన్ననాటి స్నేహితుడైన అశోక్ రావుని తాను ఎందుకు వదులుకోవాలని రాజేందర్ రావు ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని చట్టం వదలదని పునరుద్ఘాటించారు. తన కుటుంబ జీవితం గురించి కరీంనగర్ మొత్తం తెలుసునని, చిన్న మచ్చ మరకలేని కుటుంబం కావడంతో తనకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ సీటును ఇచ్చిందని స్పష్టం చేశారు. దాంతోపాటు రెడ్డి సామాజిక వర్గానికి అప్పటికే 7 సీట్లు కేటాయించడం, కరీంనగర్ తమ సామాజిక వర్గానికి కేటాయింపు అనివార్యం కావడంతో తనకు సీటు దక్కిందని స్పష్టం చేశారు. ఎక్కడో అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావు కాంగ్రెస్ పార్టీకి డబ్బులు ఇస్తే తనకు సీటు వచ్చినట్టు బండి సంజయ్ మాట్లాడటం హేయమైన ఆరోపణగా చెబుతూ, నోరు అదుపులో ఉంచుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని వెలిచాల హెచ్చరించారు. ఇక తన జీవిత ప్రయాణం మొత్తం కాంగ్రెస్ లోనే కొనసాగుతానని, తన తండ్రి జగపతిరావు కరీంనగర్ కోసం చేసిన కృషి అందరికీ తెలుసన్నారు. తాను యువజన విభాగం నుండే కాంగ్రెస్ కార్యకర్తనని, సింగిల్ విండో చైర్మన్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా పని చేసిన తనపై ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊర్కోరని హెచ్చరించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఫోన్ టాపింగ్ చక్కగా తెర తీసిందే బిజెపి అని, కెసిఆర్ బిజెపితో అనుకూలంగా ఉండేందుకే ఫోన్ టాపింగ్ ప్రక్రియ నిర్వహించారని ఆరోపించారు. అయితే ఈ తరుణంలో నీ ఫోన్ టాపింగ్ జరిగి, నీ బండారం మొత్తం బయటపడిందని, అవినీతి ఆరోపణలు చిట్టా తెలిసి బిజెపి నిన్ను అధ్యక్ష పదవి నుంచి తొలగించిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ఒక సైకో అని తన గురించి ఎవరు, ఏమనుకుంటున్నారు,ఏం మాట్లాడుకుంటున్నారు అనేది తెలుసుకోవాలనే ఆత్రంతో తోచింది చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ బిజెపిలు ఒక్కటే అని బిజెపి గెలిచే ప్రాంతంలో బీఆర్ఎస్, బీఆర్ఎస్ గెలిచే ప్రాంతంలో బిజెపి డమ్మీలను పోటీలో దించిందని విమర్శించారు. బండి సంజయ్ ఓటమి భయంతోనే ఫోన్ టాపింగ్ విషయాన్ని తెరమీదకు తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే తప్పులు చేసిన వారి కోసం చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్ రూంలో ఏర్పాటు చేస్తున్నామని.అందుకు సిద్ధంగా ఉండాలని ఎద్దేవా చేశారు.



## కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని లో మంథని మండల సింగల్ విండో డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, గడ్డం పోశం, ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్. మరియు మాజీ ఎంపిటిసి సభ్యులు భీముని వెంకటస్వామితో 15 మంది టిఆర్ఎస్ పార్టీ నుండి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## జీఎం కాలనీ కాంగ్రెస్ అధ్యక్షునిగా సదన్‌కుమార్..

**గోదావరిఖని, మే 2, (జనంసాక్షి) :**



రామగుండం నగరపాలక సంస్థ పరిధి జీఎం కాలనీ కాంగ్రెస్ అధ్యక్షునిగా గుండబోయిన సదన్‌కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు.ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఉత్తర్వులు అందించారు. కాగా,తన నియామకానికి సహకరించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, 29వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామికి సదన్‌కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జీడీకే.ఓసీపీ-5 ఆకస్మిక తనిఖీ..



**గోదావరిఖని, మే 2, (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా పరిధి జీడీకే.ఓసీపీ-5ను జీఎం సేఫ్టీ (కార్పొరేట్) కె.గురవయ్య, ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఉపరితల గని లో డంపు యార్డులలో లైటింగ్ ఏర్పాట్లు,వాహనాల రాకపోకలకు చేపట్టిన ఏర్పాట్లు, హెవీవెహికల్స్ నడవడానికి అవసరమైన రహదారి ఏర్పాట్లు, క్వారీలో చేపట్టిన రక్షణ, భద్రత చర్యలను పరిశీలించారు. ఫైర్ ఫైటింగ్ మాక్ డ్రిల్ నిర్వహించారు.ఎండాకాలం అధిక ఉష్ణోగ్రత దృష్ట్యా ఏదైనా అగ్ని ప్రమాదాలు జరిగిన ఎడాల చేపట్టవలసిన జాగ్రత్త చర్యలను మాక్ డ్రిల్ ద్వారా అందరికి అర్థమయ్యే విధంగా అవగాహనా కల్పించారు.వీరితో పాటు జీఎం సేఫ్టీ అర్జీ రీజియన్ కె.హెచ్.ఎన్ గుప్తా, ఏఎస్.ఓ. ఆర్‌జీ-1 ఏరియా డి.బైద్య, డీజీఎం డి.రామస్వామి, మేనేజర్ అనిల్‌గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పోనుగోటి శ్రీనివాస్, డి.వై.ఎస్.మహేష్, అడిషనల్ మేనేజర్ ఈ.రాములు, మేనేజంర్ ఏ.రవి, సురేష్, ఆఫ్ లోడింగ్ ఇంచార్జ్ మనీష్‌పటేల్, పెద్దపల్లి రవీందర్ తదితరులు ఉన్నారు.



## విద్యార్థిని అభినందించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు

**రామగిరి, మే 2, (జనంసాక్షి) :**
నాగేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ప్రస్తుత ఎంపీటీసీ తీగల స్వప్న ద్వితీయ పుత్రిక తీగల శ్రీ తన్వి ముదిరాజ్ నిన్న వెలువడినటువంటి పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి9.7 సాధించి పట్టణ టాపర్ గా నిలిచి నందుకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అభినందించారు .ఇంకా ఎన్నో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ , మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎల్ల శశిరేఖ రామ్మూర్తి , వనం రామచంద్ర రావు , వివి స్వామి గౌడ్ , ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్య , ఎరుకల బాబురావు , ఎండి చాంద్ పాషా , ఎంపీటీసీలు కొప్పుల గణపతి , కొట్టే సందీప్ , జనగామ బుచ్చి బాబు , చిందం మహేష్ పటేల్ , మాజీ సర్పంచులు దేవులూరి రజిత శ్రీనివాస్ , గంట వెంకట రమణారెడ్డి ,తోట చంద్రయ్య ,కాటం సత్యం, అందరూ ప్రీతన్విని అభినందించారు.

## పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి ఎంఐఎం మద్దతు

**పెద్దపల్లి,మే 02 (జనంసాక్షి) :**



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎంఐఎం పార్టీ మద్దతు తెలిపింది. గురువారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎంఐఎం పార్టీ నాయకులతో కలిసి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని కలిశారు. తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం లో ఎంఐఎం పార్టీ క్యాడర్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తుందన్నారు. చెన్నూరు మంచిర్యాల బెల్లంపల్లి రామ గుండం పెద్దపల్లి నియోజకవర్గాల్లోని ఎంఐఎం పార్టీ క్యాడర్ ను కలుపుకొని పనిచేయాలని నిర్ణయం జరిగినట్లు చెప్పారు అనంతరం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో సైతం ఈ అంశంపై ఫోన్లో మాట్లాడి నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు ఇమ్రాన్ అడ్వకేట్, ముఖీమ్, సయ్యద్ సజాద్. ఇమ్రాన్, కలీం, నసీర్, ఖాలీద్, జాకీర్,నాయబ్,షాకిర్,అఫ్ఫాన్,శబర్,అలీ,అఫ్జల్ తదితరులు ఉన్నారు.

## ప్రజలు ఈశ్వర్‌ను గెలిపిస్తామని ప్రతిజ్ఞ..



**గోదావరిఖని, మే 2, (జనంసాక్షి) :**
స్థానిక 11వ డివిజన్ సంజయ్‌నగర్, రాంనగర్ ఎస్సీ కాలనీలో దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు.అక్కడున్న కాలనీ ప్రజలతో ముచ్చటించారు.కాంగ్రెస్ పార్టీ విధ్వాంసకరమైన ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ఆ ప్రాంతంలోని ప్రజలు స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ గత ఐదు నెలల క్రితం అనేక మోసపూరిత వాగ్దానాలు చెప్పి నమ్మించి మోసం చేసే కుట్రలో భాగంగా ఓట్లు వేయించుకుందన్నారు. హామీలు ఏ మాత్రం అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను నిండా ముంచుతున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో అనేకమంది దళిత నాయకులు ఉన్నప్పటికీ హైదరాబాదులో నివాసముంటున్న ధనవంతుని కుటుంబానికి టికెట్ ఇచ్చి ఈ ప్రాంత దళిత ప్రజలను, నాయకులను కించపరచిన కాంగ్రెస్‌ను ఓడించి బుద్ధి చెబుతామని తెలిపారు.అలాగే ఇదే ప్రాంతంలో పుట్టి పెరిగిన కొప్పుల ఈశ్వర్ సింగరేణిలో ఉద్యోగం చేశారన్నారు.ఈ ప్రాంత సమస్యలపై అవగాహన కలిగి ప్రజలందరితో మమేకమై పలు సమస్యలపై ఉద్యమాలు చేసి, జైలు జీవితం గడిపి ప్రజాక్షేత్రంలో సమర్థవంతమైన నాయకునిగా గుర్తింపు పొందిన కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చిలుక ప్రసాద్, జిల్లా ముఖ్య ప్రతినిధులైన కనుకుంట్ల రమేష్, కడమండ శ్రీహరి, బొడ్డు రాజేశం, రోడ్డ సంపత్, మారపల్లి శ్రీకాంత్, డివో జి.సదానందం, కుంటాల అశోక్, రామంచ నరసయ్య, పొట్ల మల్లయ్య, చిలుక పోశం, బొడ్డు మల్లయ్య, చిలుక రాజమ్మ, కనుకుంట్ల రాయపోసమ్మ, రత్నం రాజేశ్వరి, రత్నం రాకేష్, ఈశ్వరి, కుక్క లక్ష్మి, వడ్లకొండ సాలమ్మ, కాలనీ ప్రజలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## పుట్నూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపునకు కార్నర్ మీటింగ్

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..**



**గోదావరిఖని, మే 2, (జనంసాక్షి) :**
పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామంలో వేల్పుల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపునకు కార్నర్ మీటింగ్.పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పుట్నూర్ గ్రామంలో గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థి గెలుపునకు కార్నర్ మీటింగ్ పెట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో పుట్నూర్ గ్రామం నుండి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా ఓట్లువేసి గెలుపులో భాగస్వాములు అయ్యారో అంతకన్నా రెట్టింపు ఉచ్చహంతో పనిచేసి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను చేతి గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 5 హామీలు నెరవేర్చడం జరిగిందన్నారు.అక్క-చెల్లమ్మలకు, అవ్వలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామన్నారు.వేములవాడ , కొండగట్టు, యాదగిరిగుట్ట వెళ్లాలన్న, షాపింగ్ చేయాలన్న ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇంటికి వెలుగును ఉచితంగా ఇస్తున్నామన్నారు.అతి తక్కువ ధరకే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.పాలకుర్తి మండలంను సస్యశ్యామలం చేయడానికి మంత్రి శ్రీధర్‌బాబు సహకారం తో పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ అతి త్వరలోనే ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా బండలవాగు ప్రాజెక్టును కూడా పూర్తి చేయబోతున్నామన్నారు. గత 10 సంవత్సరాల నుండి మాయమాటలు చెప్పి మోసం చేసిన మోడీ, కేడిలను బొందపెట్టె అవకాశం వచ్చిందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం వచ్చేలా కర్రుకాసి వాతలు పెట్టె విధంగా చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సూరా సమ్మయ్య, పుట్నూర్ ఎంపీటీసీ గంగాధరి రమేష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు వైద్య నరేష్, అధ్యక్షులు మంతెన స్వామి, అధికార ప్రతినిధి తలారి శంకర్, వెంనూర్ అధ్యక్షులు బోర్ లచ్చయ్య, కుక్కల గూడూరు అధ్యక్షులు మేడం బాబు, గుడిపల్లి అధ్యక్షులు కొప్పు ప్రసాద్, జయ్యారం అధ్యక్షులు తిరుపతి, రామారావుపల్లి అధ్యక్షులు మంచినీళ్ళ భాస్కర్, కొత్తపల్లి అధ్యక్షులు అమ్ముల కుమారస్వామి, యూత్ అధ్యక్షులు మల్లెత్తుల కోటేష్, పుట్నూర్ కాంగ్రెస్ నాయకులు బత్తిని సతీష్, రాజు కాల్వ శ్రీనివాస్, చిన్న రాజయ్య, శంకర్, సంతోష్, మునిగల్ల ప్రసాద్,నవీన్,వర్మనీ శ్రీనివాస్, సిద్ద రాజు, కొండపల్కలా భూమయ్య, ముదిమాడుగుల రాజేష్,ఆడెపు భీమయ్య, కర్రవుల రాహుల్, అజయ్, గజ్జెల్లి సతీష్, ఆకుల సతీష్, గుడిపల్లి గ్రామ సీనియర్ నాయకులు భూమిరెడ్డి, కన్నయ్య, వెంకటేష్, కృష్ణ రెడ్డి కుక్కల గూడూరు సీనియర్ నాయకులు, తిప్పని చంద్ర మౌళి, రాకేష్, రామారావు పల్లి సీనియర్ నాయకులు మంచినీళ్ళ తిరుపతి, లాట్కూరి మధుకర్, రాజ్ కుమార్,కొత్తపల్లి సీనియర్ నాయకులు అజయ్, పాలకుర్తి నాయకులు చిలగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


## కేంద్ర బలగాల అధికారులుతో బ్రీఫింగ్ సెషన్ నిర్వహణ..




**గోదావరిఖని, మే 2, (జనంసాక్షి)**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ బ్రీఫింగ్ సెషన్ సమావేశాన్ని నిర్వహించారు.పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు రామగుండం కమిషనరేట్ పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద, కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా, ఓటర్ల కు భయాందోళనలకు అవకాశం లేకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వేయడంలో భరోసా కల్పించడంలో భాగంగా ఫ్లాగా మార్చ్, రూట్ మార్చ్, బందోబస్తులు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత బందోబస్త్ విధులు నిర్వర్తించాలని, ఎన్నికల రోజు ఎల్‌డబ్ల్యూఈ పోలింగ్ స్టేషన్‌లు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో స్టాటిక్ బందోబస్త్ మరియు మిగతా ఫోర్స్ రూట్ బందోబస్త్ మరియు అత్యవసర పరిస్థితి సమయంలో విధులు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఎస్ఎస్‌టీ టీమ్స్ డ్యూటీలు, ఎల్‌డబ్ల్యూఈ ఏరియాలో ఏరియా డామినేషన్, కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్స్, విధుల గురించి వారికి వివరించారు మరియు కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుంది అన్నారు. కేంద్ర బలగల ఉండడానికి సరైన వసతి ఏర్పాట్లు చేయాలని, వారితో కలిసి పనిచేయాలని ఏసీపీలను ఆదేశించారు.చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు.పార్లమెంట్ ఎన్నికల భద్రతలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు ఐదు అందులో (02) సీఆర్‌పీఎఫ్,(03) బీఎస్ఎఫ్ కంపెనీ బలగాలు రాగా అందులో మొత్తం అధికారులు, సిబ్బంది 443 రావడం జరిగింది.
ఈ సమావేశంలో పెద్దపల్లి డీసీపీ చేతన, మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాజు, సీఆర్‌పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ ఏ.కె.పాండే, పరమానంద్ యాదవ్, బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లు డేవిడ్‌లాల్ తనసిమ్మ, భరత్ సింగ్, స్వరూప్ సమంత, డిప్యూటీ కమాండెంట్లు రతన్‌లాల్, నరేష్, షేరన్, ఏసీపీలు పెద్దపల్లి జి.కృష్ణ,గోదావరిఖని ఏసీపీ రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సురేంద్ర, మంచిర్యాల ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1 ఏరియాలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం..

**- ముఖ్యఅతిథిగా ఏరియా జీఎం చింతల శ్రీనివాస్..**



**గోదావరిఖని, మే 2, (జనంసాక్షి) :**
వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యుపీఎస్ అండ్ జీఏ) ఆధ్వర్యంలో ఆర్ జీ-1 ఏరియాలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, మాజీ ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రభావిత ప్రాంత పిల్లలకు స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తేదీ.02.05.2024 నుండి తేదీ.01.06.2024 వరకు 'ఉచిత వేసవి శిక్షణ శిభిరాన్ని'గురువారం ఆర్‌జీ-1 ఏరియా జీఎం,వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చింతల శ్రీనివాస్ చేతులమీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జీఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వేసవి సెలవులలో బాల బాలికలకు ఒక నెల రోజుల క్రీడా శిక్షణ శిభిరం ద్వారా వారి మానసిక పరిపక్వత ఎదుగుదలకు జీవితంలో సాధించాలనే తపన, పట్టుదల పెరగడమే కాకుండా వివిధ క్రీడాంశాలలో ఆసక్తి కనబర్చి ఒక పోటీ తత్వం, గెలుపొందలనే తపన క్రమ శిక్షణ అలవర్చుతుందని తెలిపారు. గతంలో వేసవి సెలవులలో వివిధ ఊర్లకు గ్రామాలకు వెళ్లడం అక్కడ కొత్త కొత్త విషయములు తెలుసుకోవడం సరదాగా గడపడం జరిగేది కాని ఇపుడున్న వాతవరణంలో సెల్ పోన్, టివిలు చూడటం వలన పిల్లలలో క్రీడాలపై ఆసక్తి తగ్గి మానసికంగా తమ విలువైన బాల్యాన్ని కోల్పోతున్నరని కావున ఎదిగే పిల్లలు తమ సమయం కొంత క్రీడాలపై ఆసక్తి కనబర్చడం వలన అవి మన భావి భారత జీవితానికి ఎంతో దోహదపడగలవని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరం లో ఫుట్ బాల్, వాలి బాల్, అథ్లెటిక్, బాస్కెట్ బాల్, ఆర్చరీ, బాక్సింగ్, కరాటే లకు శిక్షకుల చేత శిక్షణ ఇప్పించ బడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో (డబ్ల్యుపీఎస్ అండ్ జీఏ) చీఫ్ కో-ఆర్డినేటర్, ఎజీఎం పర్సనల్ సిహెచ్. లక్ష్మినారాయణ, యస్.ఒ.టు జీఎం రామ్‌మోహన్, సిఎంఓఐ ఉపాధ్యక్షులు పెరుమాండ్ల శ్రీనివాస్, ఎ.ఐ.టి.యుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, ఆర్జీ-1 ఏరియా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేశ్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ రాజయ్య, కోచ్‌లు షాభాన, సోనియా, వినోద్, శ్రీనివాస్, మొండయ్య, రవి, అధికారులు వరప్రసాద్, వీరారెడ్డి, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇది మహో యుద్ధం : అమితాబ్



మరో నెలరోజుల్లో వెస్టిండీస్/అమెరికా వేదికగా ఐసీసీ టీ20 వరల్డ్ కప్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ పొట్టి కప్‌కు భారత జట్టు ఆటగాళ్లను కూడా ప్రకటించేసింది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ టీమిండియా జట్టుకు ప్రత్యేక సందేశాన్నిచ్చారు. తాజాగా తాను నటిస్తున్న కల్కి 2898 ఏడీలోని అశ్వత్థామ అవతారంలో 'టీ 20 ప్రపంకప్ 2024 కోసం శంఖనాదం మోగింది' అంటూ ప్రత్యేక వీడియో ద్వారా భారత క్రికెట్ జట్టుకు స్పెషల్ మెసేజ్ ఇచ్చారు. 'మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోకండి. విజయం ముందు తలొగ్గొద్దు. ఇది మహో యుద్ధం. గొప్ప పోరాటం. ధైర్యంగా ఉండండి. మీ సామర్థ్యాన్ని ప్రదర్శించండి. బలాన్ని చూపండి. ప్రతి ఒక్కరూ గర్వపడేలా చేయండి. శత్రువు కళ్లలోకి కళ్లు పెట్టి చూడండి. అప్పుడు దేశం కోసం మీరు సిద్ధమవుతారు' అంటూ క్రికెటర్లకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## చాలా బాధ కల్గింది.. టీ20 ప్రపంచకప్‌కు రింకూ



న్యూఢిల్లీ: వెస్టిండీస్, అమెరికా వేదికలుగా వచ్చే నెలలో జరుగనున్న ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్ టోర్నీకి రింకూసింగ్‌ను ఎంపిక చేయకపోవడంపై కుటుంబసభ్యులు తీవ్ర నిరాశ చెందారు. మెగాటోర్నీ కోసం బీసీసీఐ సెలెక్షన్ కమిటీ 15 మందితో ఎంపిక చేసిన జట్టులో కాకుండా రింకూసింగ్ రిజర్వ్ ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. ఈ క్రమంలో రింకూ తండ్రి కాన్‌చంద్రసింగ్ స్పందిస్తూ.. 'టీ20 ప్రపంచకప్ టోర్నీకి రింకూ ఎంపికపై ఆశలు పెట్టుకున్నాం. సంబురాలు చేసుకునేందుకు స్వీట్లు, పటాకులు తెచ్చిపెట్టుకున్నాం. కానీ మా అంచనాలు తలకిందులయ్యాయి. జట్టు ప్రకటించిన తర్వాత రింకూ..తల్లితో బాధగా మాట్లాడాడు' అని ఒకింత ఆవేదనగా చెప్పాడు.

# భారత్ మ్యాచ్‌లన్నీ లాహోర్‌లోనే!

## ఐసీసీకి పాకిస్థాన్ ప్రతిపాదన



కరాచీ: వచ్చే ఏడాది జరగాల్సి ఉన్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమిస్తున్న పాకిస్థాన్.. భారత్‌ను ఎలాగైనా తమ దేశానికి రప్పించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ మెగా టోర్నీ కోసం లాహోర్, కరాచీ, రావల్పిండి వేదికలను ఖరారుచేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ).. భారత్ ఆడే మ్యాచ్‌లను లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో మాత్రమే జరిపిస్తామని, భద్రత విషయంలో టీమ్‌ఇండియాకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని ఐసీసీకి విన్నవించనున్నట్టు బోర్డు వర్గాల సమాచారం. అయితే ఈ ప్రతిపాదన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)ని సంప్రదించకుండానే చేస్తున్నట్టు తెలుస్తోంది.

**ఒకే వేదికలో ఆడాలని రిక్వెస్ట్**

తమ దేశంలో ఛాంపియన్స్ ట్రోఫి జరుగుతున్నందున ఇండియా ఎలాగైనా ఆడాలని పాకిస్థాన్ పట్టుబడుతుంది. నాకౌట్ దశలో ఒకే వేదికలో ఆడాలని ప్రతిపాదన చేసింది. గత ఏడాది ఆసియా కప్ సమయంలో వేదికల గురించి ఇరుదేశాల మధ్య గొడవ జరిగింది. 2008 తర్వాత నుంచి పాకిస్థాన్‌లో భారత్ మ్యాచ్ ఆడలేదు. ఈ సారి ఎలాగైనా సరే భారత్‌ను రప్పించాలని పీసీబీ శక్తి మేర ప్రయత్నాలు చేస్తోంది. అందుకే కీలక ప్రతిపాదన చేసింది. ఈ అంశంపై బీసీసీఐ ఎలా స్పందిస్తుందో చూడాలి.



# టీమిండియాలో మార్పులు!

## ముంబై జట్టు నుండే అత్యధిక ఆటగాళ్ల ఎంపిక

ప్రతిష్ఠాత్మక టీ 20 ప్రపంచ కప్ కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించారు. రోహిత్ శర్మ నాయకత్వంలో భారత జట్టు అమెరికా ఫ్లైట్ ఎక్కనుంది. వీరితో పాటు నలుగురు ప్లేయర్లను రిజర్వ్ గా ఉంచారు. అయితే ఇదే తుది జట్టు కాదు. ఎందుకంటే మే 25 వరకు జట్టులో మార్పులు చేసుకునేందుకు అన్ని జట్లకు అవకాశం ఉంది. అంటే టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి వారం రోజుల ముందు జట్టులో మార్పు రావచ్చు. దీని తర్వాత, గాయం సమస్య లేదా ఇతర కారణాల వల్ల భర్తీ చేసే ఆటగాళ్లను ఎంపిక చేయాల్సి ఉంటుంది. అయితే అలాంటి మార్పుకు ముందు ఐసీసీ టెక్నికల్ కమిటీ అనుమతి తీసుకోవాలి. ఈ కారణంగానే బీసీసీఐ సెలక్షన్ కమిటీ నలుగురు రిజర్వ్ ఆటగాళ్లను ఎంపిక చేసింది. అంటే ఐపీఎల్‌లో ఎవరైనా ఆటగాడు చాలా పేలవంగా రాణిస్తే జట్టు నుంచి తప్పుకుంటారు. గతంలో కూడా టీమ్ ఇండియా ఇలాంటి మార్పులు చేసింది. ఉదాహరణకు అక్షర్ పటేల్ 2021 టీ20 ప్రపంచకప్ జట్టుకు ఎంపికయ్యాడు. కానీ టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి ఇంకా రోజులు మాత్రమే ఉన్న సమయంలో రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో ఉన్న శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం కల్పించారు. అలాగే అక్షర్ పటేల్ రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. అందుకే టీ20 ప్రపంచకప్ ప్రారంభాని కి ముందే భారత జట్టులో మరికొన్ని మార్పులు జరిగినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఈసారి చివరి క్షణంలో ఎవరికి అవకాశం దక్కుతుందో వేచి చూడాలి. ముఖ్యంగా ప్రస్తుతం రిజర్వ్ కేటగిరలో ఉన్న టీమిండియా ప్రిన్స్ శుభ్ మన్ గిల్ అలాగే టీమిండియా నయా ఫినిషర్ రింకూసింగ్ లకు ఇది లక్కీ ఛాన్స్ అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే వీరికి మెయిన్ జట్టులో చోటు దక్కాల్సిందని చాలామంది భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతోన్న ఐపీఎల్ వీరు ఓ మోస్తరుగా రాణించినా మెయిన్ జట్టులో చోటు దక్కించుకోవచ్చు. అలాగే టీమిండియా సొగసరి బ్యాటర్ కేఎల్ రాహుల్ కు కూడా అన్యాయం జరిగిందని భావిస్తారు. కాబట్టి అతనికి కూడా ఇది మంచి అవకాశం.

టీ20 ప్రపంచకప్‌కు భారత జట్టు:

రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, సంజు శాంసన్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్ , అర్ష్దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా. రిజర్వ్‌లు: శుభమన్ గిల్, అవేష్ ఖాన్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్.

**10 జట్లలో 6 జట్ల ఆటగాళ్లు 15 మంది సభ్యుల జాబితాలోకి వచ్చారు. మిగిలిన 4 జట్లలో 2 జట్ల నుంచి ఇద్దరు ఆటగాళ్లను రిజర్వ్ ప్లేయర్‌లుగా ఎంపిక చేయగా, మిగిలిన రెండు జట్ల నుంచి ఒక్క ఆటగాడు కూడా భారత ప్రపంచ కప్ జట్టులో ఎంపిక కాలేదు. జూన్‌లో జరగనున్న ప్రపంచ కప్ 2024 కోసం అత్యధిక ఆటగాళ్లను ఎంపిక చేసిన జట్టు ముంబై ఇండియన్స్. ఈ భారీ టోర్నీకి ముంబై నుంచి ఇంత మంది ఆటగాళ్లు టీమ్ ఇండియాలో ఎంపిక కావడం ఇదే తొలిసారి కాదు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టును ప్రకటించారు. దీని ప్రకారం భారత జట్టులో 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేయగా నలుగురిని రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపిక చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లో మొత్తం 19 మంది ఆటగాళ్లలో ఏ జట్టు నుంచి ఎంత మంది ఆటగాళ్లను ఎంపిక చేశారో చూస్తే.. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్న రోహిత్ శర్మ భారత ప్రపంచకప్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. ప్రస్తుతం ముంబై జట్టు కెప్టెన్‌గా ఉన్న హార్దిక్ పాండ్యా భారత జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. వీరితో పాటు ప్రస్తుతం ఐపీఎల్‌లో ముంబై తరపున ఆడుతున్న సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా కూడా ప్రపంచకప్ జట్టులోకి ఎంపికయ్యారు. ముంబైతో పాటు, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి ముగ్గురు ఆటగాళ్లు భారత జట్టులో ఎంపికయ్యారు. రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్ భారత జట్టులో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఎంపికయ్యాడు.**

## సెమీఫైనల్‌కు వెళ్లేది ఆ నాలుగు జట్లే..

టీ20 ప్రపంచ కప్‌కు ఇంకా నెలరోజుల మాత్రమే సమయం ఉంది. ఈ మెగా టోర్నీ జూన్ 01 నుండి అమెరికా, వెస్టిండీస్ వేదికగా ప్రారంభంకానుంది. అయితే ఆయా టీమ్స్ జట్టును ప్రకటించడానికి ఈరోజే చివరి రోజు. మంగళవారం భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఈ సందర్భంగా మరోసారి భారత్ పై తన అక్కసును వెళ్లగక్కాడు ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ మైకేల్ వాన్. టీ20 ప్రపంచకప్ 2024లో సెమీ-ఫైనల్‌కు వెళ్లే జట్లు ఇవేనంటూ జోస్యం చెప్పాడు. ఆ లిస్ట్ లో భారత్ జట్టు లేకపోవడం క్రికెట్ ఫ్యాన్స్ కంగుతిన్నారు. సోషల్ మీడియా వేదికగా అతడిని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**సెమీస్ కు వెళ్లే నాలుగు జట్లు..**

సెమీస్ వెళ్లే జట్లుగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మరియు వెస్టిండీస్‌లను ఎంచుకున్నాడు వాన్. దీంతో ఆగ్రహం చెందిన టీమిండియా ఫ్యాన్స్ వాన్ ను తిడుతూ దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా మరియు వెస్టిండీస్ అన్నీ సూపర్ 8కి అర్హత సాధిస్తే.. వారు ఒకే గ్రూప్‌లో ఉంటారు కాబట్టి ఇది అసాధ్యమని ఒక అభిమాని రాసుకొచ్చాడు.

టీ20 ప్రపంచకప్ 2024 కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును మంగళవారం నాడు బీసీసీఐ ప్రకటించింది. ఈ టోర్నీకి కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా ఎంపికయ్యారు. ఈ మెగా టోర్నీకి కేఎల్ రాహుల్ ను పక్కన పెట్టి.. సంజూ శాంసన్, రిషబ్ పంత్‌లు జట్టులోకి తీసుకున్నారు. పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా మరియు అమెరికాతో కలిసి టీమిండియా గ్రూప్-ఏలో ఉంది. న్యూ యార్క్‌లోని కొత్తగా నిర్మించిన నాసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జూన్ 5న ఐర్లాండ్‌తో టీమ్ ఇండియా తన తొలి మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత అదే వేదికగా జూన్ 9న పాకిస్థాన్‌తో, జూన్ 12న అమెరికాతో, జూన్ 15న కెనడాతో తలపడనుంది.



# నేను కొత్త కాదు... సంపూర్ణ మద్దతు ఇవ్వండి

- అబద్ధపు హామీలు ఇవ్వను
- రోడ్లు ఐటీ కారిడార్ సాధించి పెడతా
- మీకు అన్నలా అండగా నిలబడతా : ఈటెల రాజేందర్



**మల్కాజిగిరి, మే02 (జనంసాక్షి) :**

నేను మీకు కొత్త కాదు,నా రాజకీయజీవితం గురించి మీకు తెలుసు.నాకు సంపూర్ణమద్దతు ఇవ్వడానికే మీరు వచ్చారని నేను భావిస్తున్నానని మల్కాజి గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం ఆనంద్ బాగ్ లోని బృందావన్ గార్డెన్ లో మల్కాజిగిరి బైక్ మెకానిక్ అసోసియేషన్ మెంబర్లతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

బీఆర్ఎస్ పార్టీకి గానీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఇక్కడ సమస్యలపై అవగాహన లేదు.మనం ఓటు వేస్తున్నామంటే మన ప్రాంత అభివృద్ధి కోసం, సమస్యలు తీర్చడం కోసం కృషి చేయాలని కోరుకుంటాం. కానీ ఈ పార్టీ అభ్యర్థులు మనకు పరిచయమే లేదు. వారికి మన బాధల పట్ల ఏమాత్రం పట్టింపు లేదు. కాబట్టి వారికి ఓటు వేయాలో,వద్దో ప్రజలే నిర్ణయించుకోవాలి.తెలంగాణ పట్ల, ఇక్కడి ప్రజల పట్ల నాకున్నంత పట్టింపు ఇంకెవరికీ లేదని కేసీఆర్ చెప్పుండేవారు.వారి ఎంపీలను గెలిపిస్తే వారు లోక్‌సభలో కొట్లాడుతారని చెప్పేవారు. కానీ ఇప్పుడు ఆయనే ముఖ్యమంత్రి కాలేకపోయాడు.కాబట్టి ఆపార్టీ ఎంపీలు ఢిల్లీకి వెళ్లి ఏం చేయగలరు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే కాంగ్రెస్ ఎంపీలను గెలిపిస్తే వారి ద్వారా రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని, అప్పుడు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయగలమని చెప్తున్నాడు. ఇది సాధ్యమయ్యేదేనా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీకి కేవలం 40 సీట్లు ఉన్నాయి.మాపార్టీకి 350 పైచిలుకు సీట్లున్న బీజేపీని ఓడించి అధికారం సంపాదించడం కుదరని పని అని తెలిపారు.మెకానిక్ షాపు వద్ద కు కస్టమర్లు వస్తూనే ఉంటారు. వారు వారి స్కూటర్ రిపేర్ అయినంత వరకూ వేచి ఉంటారు. మీ కుటుంబాలు, కస్టమర్లు అందరూ బీజేపీకి ఓటు వేసేలా వారిని ప్రభావితం చేయాలని కోరారు.నేడు రాష్ట్రం మొత్తం మీద 10 వేల మంది ఉన్నారు. మీరందరూ అడిగేది న్యాయమైన కోరిక. మీకు కూడా ఒక అడ్డా కావాలి, షాపులు కట్టి, కిరాయి లేకుండా, కరెంటు సబ్సిడీ ఇస్తే చాలు. ప్రభుత్వం కాస్త సహాయం చేస్తే మీకుటుంబాలు బాగుపడతాయి. మీ పిల్లలను చదివించుకోగలు గుతారు. ఎవరెవరికో రాయితీలు, ప్రభుత్వ భూములు పంచిపెడుతున్నారు. మీలా కష్టపడి పని చేసుకునే వారికి ఎందుకివ్వరు.నేడు ప్రభుత్వాలు కొద్దిమంది బాగుతప్ప, శ్రామికుల బాధలు పట్టించుకోవడం లేదు. పేదలు ఎక్కడున్నా, బాధలు ఎక్కడున్నా నేను మీకు అన్నలా అండగా నిలబడి ఉంటానని మాట ఇస్తున్నానని భరోసా కల్పించారు.ఈ ప్రాంతం అభివృద్ధి గురించి నేరుగా ప్రధాని మోదీని కలిసి మాట్లాడగల సత్తా ఉన్న వాడినని మీకు తెలుసు. నేను మీకు అబద్ధపు హామీలు ఏవీ ఇవ్వడం లేదు.రోడ్లు, అభివృద్ధి, ఐటీ కారిడార్ సాధించి పెడతానని మాట ఇస్తున్నాను. మల్కాజిగిరి లో నన్ను, ప్రధానిగా మోదీని కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు.

# మల్కాజ్‌గిరి బరిలో 22 మంది అభ్యర్థులు

- మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్
- అదనంగా బ్యాలెట్ యూనిట్ల యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 02 (జనంసాక్షి) :**

పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మల్కాజిగిరి నియోజకవర్గంలో 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున అదనంగా బ్యాలెట్ యూనిట్ల యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ లతో కలసి జిల్లా ఎన్నికల అధికారి మల్కాజిగిరి జిల్లాలో మొదటి రాండమైజేషన్ లో 3029 బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరగగా, నామినేషన్ల ప్రక్రియ అనంతరం 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున అదనంగా బ్యాలెట్ యూనిట్లు యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్గిరి, కుకట్ పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ ఐదు నియోజ కవర్గాలలో గల 2425 పోలింగ్ కేంద్రాలకు గాను, ఆన్ లైన్ ద్వారా బ్యాలెట్ యూనిట్లు యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 బ్యాలెట్ యూనిట్లు, కేటాయించగా, మల్కాజ్గిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 బ్యాలెట్ యూనిట్లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు740 బ్యాలెట్ యూనిట్లు, కుకట్ పల్లి, నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 బ్యాలెట్ యూనిట్లు, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు 508 బ్యాలెట్ యూనిట్లు, మొత్తం 3029 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా, పారదర్శకంగా ర్యాండంమై జేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ కు సంబంధించిన హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని ఆశీర్వదించండి

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు మే 2 (జనం సాక్షి) :** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం తాండూర్ పట్టణం 27వ వార్డు బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటిస్తు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా గంజ్ ఆవరణలోని కటకం వీరేందర్ నివాసంలో చేవేళ్లపార్లమేంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్థానిక నాయకులకు తేనేటి విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వెల్లడించారు. ఇంటింటా ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కన్వీనర్ సునీత సంపత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆర్బిఓఎల్ ,సిఈఓ మరియు కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పరిమళ రవిందర్ , నాయకులు నర్సింలు, బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అబిబ్ లాల ,కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వద్దే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్, కటకం వీరేదర్ కుటుంబ సభ్యులు, హరీష్ పాల్గొన్నారు.



# రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## కొత్త భాస్కర్ గౌడ్

**కీసర, మే 02 (జనంసాక్షి) :**

సార్వత్రిక ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అన్ని మాజీ వార్డు సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త భాస్కర్ గౌడ్ అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి గెలిపించాలని ఇంటింటి ప్రచారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజు ముదిరాజ్, నందు గౌడ్, లక్ష్మి నారాయణ, శ్రీరాం నాగేందర్ సింగ్, నర్సింగ్, ఆనంద్ గౌడ్, పృధ్వీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి కోసం తనయ

- ఎన్నికల ప్రచారం కోసం అమెరికా నుంచి రాక
- ఉపాధిహామీ కూలీలతో మాటామంతీ
- ప్రజలతో మమేకం



**ఇబ్రహీంపట్నం, మే 2 (జనం సాక్షి) :**

ఒక బిడ్డ కోసం తండ్రి ఎన్నో చేస్తాడు. బిడ్డ సంతోషంగా ఉంటే చాలని భావిస్తాడు. కానీ ఇక్కడ తండ్రి గెలుపు కోసం ఓ బిడ్డ అమెరికా నుంచి వచ్చింది. తండ్రి పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉండగా గెలుపు కోసం తన వంతు ప్రయత్నాలు చేస్తోంది. ఎండలోనూ వెనుకడుగు వేయకుండా ప్రచారంలో దూసుకుపోతోంది భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కూతురు అరోని కృష్ణకాంత్. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గురు వారం ఉపాధిహామీ కూలీలను ఆమె కలిసింది. ప్రజలతో మమేకమైంది. వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకుంది. అవన్నీ ఎంతో ఓపికగా విని తమ తండ్రికి ఓటేసి గెలిపిస్తే సమస్యలు ఉండవని, అభివృద్ధి జరుగుతుందని ఓట్లు అభ్యర్థించింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకుద్ద సికిందర్ రెడ్డి, చిందం రఘుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ జానిపాష, గ్రామశాఖ అధ్యక్షుడు పున్నం రాము, మాడుగుల కృష్ణ, ఎంపీటీసీ సుకన్య, కాలె గణేష్, కందాల శ్రీశైలం, చిందమ్ జంగయ్య, ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ మంకు వినోద్ కుమార్, లాలగారి జంగయ్య, చిందం రమేష్, శ్రీశైలం, రావులచంద్రయ్య, గడ్డం అశోక్ గౌడ్, మొగ్రి శ్రీశైలం, బుచ్చిరాములు, బైకని మహేందర్, కాటి కృష్ణ, తలారి సతీష్ ,వెంకటేష్, దాసు, ముద్దం శ్రీనివాస్, అనంగల్ల రమేష్, ఆనంగల్ల వేణు, సుంకరి నిఖిల్, నూకంకేశవ్, అదేపు బాలరాజు, నీల్ల శివ, బర్మల వెంకటేష్, ముచ్చర్ల భాస్కర్, వెదిరె సంతోష్ రెడ్డి, బాబయ్య , జిలమొని జంగయ్య ,బర్మల గణేష్ తదితరులు పాల్గొన్నారు..



## దేవుని పేరుతో బీజేపీ రాజకీయం

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని, మే 2 (జనంసాక్షి) :** దేవున్ని ఉపయోగించుకుని ఓట్లడిగే ప్రయత్నం చేస్తున్నారని దేవుడు ఒకరు సొత్తు కాదని అందరివాడంటూ పరోక్షంగా బిజెపిపై ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రాజకీయ విమర్శలు గుప్పించారు. పెద్దపెల్లి జిల్లా మంథనిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, సినీ నిర్మాత బండ్ల గణేష్ పాల్గొన్నారు. భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తివేసే ఆలోచన చేస్తున్నారని , దీనిపై మాట్లాడినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిజెపి కేసు పెట్టిందని , కాంగ్రెస్ పార్టీ పక్షాన దీన్నిఖండిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్సీ ఆర్ఎస్ఎన్



**హైదరాబాద్, మే 2 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరేళ్ళ ఎమ్మెల్సీ పదవిని ఏడాది లోపే వదులుకున్న త్యాగశీలి, మాజీ ఎమ్మెల్సీ ఆర్. సత్యనారాయణ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిద్దిపేటలో జరిగిన ఎన్నికల సభ సందర్భంగా హెలీపాడ్ వద్ద ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరిక కార్యక్రమంలో సత్యనారాయణ వెంట టీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు ఎ.నర్సింహారెడ్డి, జిట్టే రవి, అమీనొద్దీన్, జి. పండరి, అనంతసాగర్ ప్రభాకర్, లక్ష్మణ్, నూతన్ కుమార్, రాజమౌళి తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, పి. నర్సారెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి,పార్టీ నాయకులు పులిమామిడి రాజు పాల్గొన్నారు.

## మోడీ, రేవంత్‌ల కుట్రతోనే కేసీఆర్‌పై ఎన్నికల ప్రచార నిషేధం

**సూర్యాపేట, మే 2 (జనంసాక్షి) :** కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై నిషేధం విధించడం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డికుట్రలో భాగమేనని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రచార నిషేధం, ఓటుకి నోటు కేసుపై ఎమ్మెల్యే స్పందించారు. మోదీ మత విద్వేషాలు, సీఎం రేవంత్ విద్వేష ప్రసంగాలు, ఫేక్ వీడియోలు ఈసీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్రతో రేవంత్, మోదీకి వణుకుడు మొదలైంది.ఆరు యాత్రలతోనే ఇద్దరి కాళ్ల కింద భూమి కంపిస్తుందన్నారు.

# అన్ని పార్టీలది ఒకే తీరు!



***రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 2 (జనంసాక్షి) : లోక్ సభ ఎన్నికల్లో అన్ని పార్టీలు ఒకే దారిలో వెలు తున్నాయి. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పట్టణాలు,మండలాలు, గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పని చేసేలా రాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం చేయడం కష్టతరమైన పని. దీంతో ఈ ప్రభావం పార్టీల గెలుపోటములపై ప్రభావం పడనుంది. ప్రధాన పార్టీలైన బిజెపి,కాంగ్రెస్,బీఆర్ఎస్,నాయకులు పార్టీ అభ్యర్థి గెలుపు బాధ్యత మీదేనంటూ నాయకులకు, కార్యకర్తలకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. వారంతా ఉత్సాహంగా పనిచేసేలా నాయకులపై బాధ్యతలు పెడుతు వారికి తాయిలాలు అందజేస్తున్నారు.గత రెండు రోజుల నుండి గ్రామాల్లో,పట్టణాల్లో వాడవాడకు నాయకులు, కార్యకర్తలు తిరుగుతూ తమ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసేలా ప్రచారం నిర్వహిస్తున్నరు.***

### బూతుల వారీగా ప్రచారాలు

ఎన్నికలలో బూతుల వారిగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి బూత్ కమిటీకి ఆయా పార్టీల అభ్యర్థులు ఖర్చుల కొరకు డబ్బులు అందజేస్తున్నారు.పోటీ చేసే అభ్యర్థులు గ్రామాలు,పట్టణాల్లో ద్వితీయ శ్రేణి నాయకులకు ఆర్థికంగా అప్పగింతలు పూర్తి చేస్తున్నారు. ప్రజాప్రతినిధులకు చాలా వరకు డబ్బులు ఈపాటికి ముట్టి ఉండడంతో పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని చెబుతున్నారు. గ్రామాల్లో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతుండటంతో ఎన్నికల సందడి నెలకొంది. నాయకులు సైతం విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే నాయకుల మద్దతుతో ప్రచారాలు చేస్తున్నారు. ప్రతీ గ్రామంలో నాయకులు వారి బలం చూపించుకునేందుకు ప్రయత్నం చేస్తుండటం, బూతుల వారిగా మెజార్టీ ఓట్లు రావాలని ప్రచారాలు నిర్వహిస్తుండడంతో లోక్ సభ బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులకు కలిసి వస్తోంది.

### పని చేసిన వారికే ప్రాధాన్యత

ఈ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పనిచేసిన వారికే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాదాన్యత ఉంటుందని బాహటంగానే చెబుతున్నారు.

పార్టీ కోసం పనిచేసిన వారికే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మా వంతు సహకారం అందిస్తామని చెబుతున్నారు.అభ్యర్థులు తమ గెలువు కోసం వ్యూహాలు రచిస్తున్నారు.ప్రధాన పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనిచేస్తున్నాయి.నియోజకవర్గాల్లో ఉండే ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలపై, స్థానిక నాయకత్వం ద్వారా గట్టిగా పనిచేయించే బాధ్యతలు పెట్టారు.సర్పంచు,ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో టికెట్లు ఆశించేవారు ఇప్పటి నుండే నాయకుల దృష్టిలో పడేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు.అలాంటి నాయకులు సమావేశాలకు గ్రామ స్థాయి నుండి కార్యకర్తలు తీసుకుని వస్తున్నారు.మూడు ప్రధాన పార్టీల నాయకులు నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేస్తు ప్రతి రోజూ రోడ్డు షోలు, స్ట్రీట్ కార్నర్ మీటింగ్లు, కుల సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో గెలవాలని అభ్యర్థులు మండలంలోని,గ్రామాల్లోని నాయకులకు, కార్యకర్తలకు దిక్సూచి చేస్తూ తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటర్లు ఏ అభ్యర్థి పై మొగ్గు చూపుతారు వేచి చూడాల్సిందే మరి...

### కేంద్ర పథకాలనూ తమ పథకాలుగా చూపి

# మభ్యపెట్టిన బీఆర్ఎస్

- గిరిజన మోర్చా ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్



**కాప్రా, మే 2 (జనంసాక్షి) :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రపథకాలను కూడా తమ పథకాలుగా ప్రకటించుకుంటూ ప్రజలను మభ్యపెట్టడం వల్ల మోదీగారు తెలంగాణకు ఏమి చేశారో తెలియకుండా పోయింది. పేదలకు సొంతఇంటి కల నెరవేర్చాలని 4 కోట్ల ఇళ్లను కట్టించారు. పల్లెటూర్లలో మహిళలకు టాయిలెట్లు లేకపోతే, స్వచ్ఛభారత్ పథకం కింద 12 కోట్ల ఇళ్లలో టాయిలెట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా కట్టించారని ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి లో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బంజారా మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యేలు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ బేతి సుభాష్ రెడ్డిల తో కలిసి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుజరాత్ రోల్‌మోడల్‌లో భారత్‌ను అభివృద్ధి చేయగలరనే ఉద్దేశంతో బీజేపీ అధిష్టానం అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోదీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించింది. బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసేస్తారని కాంగ్రెస్ కూటమి అసత్యప్రచారాలు చేస్తోంది. కానీ బీజేపీ అగ్రవర్ణాల పేదలకు కూడా రిజర్వేషన్లు కల్పించింది. మందకృష్ణ మాదిగ చేస్తున్న కేటగిరీల పోరాటంలో కూడా నరేంద్రమోదీగారు తమ మద్దతు తెలియజేశారు. దీనిని బట్టి మనకు అర్థమవుతోంది బీజేపీ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు అని. మోదీ ప్రధాని అయిన తర్వాత అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని దళితులకు ఇచ్చారు. ఆదివాసీ మహిళ అయిన ద్రౌపదిముర్మును రాష్ట్రపతిని చేశారు. కేంద్రమంత్రివర్గంలో 27మంది ఓబీసీ, 12 ఎస్సీ, 8 మంది ట్రైబల్ మంత్రులు ఉన్నారు. ఇంత మొత్తంలో అణగారిన వర్గాలకు మంత్రిపదవులిచ్చిన ప్రభుత్వం నరేంద్రమోదీదే. గతంలో ఎప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంత స్థాయిలో మంత్రి పదవులు లేవు. కరోనా సమయంలో కేంద్రప్రభుత్వం పేదలకు ఉచితంగా ప్రతి ఒక్కరికీ ఐదేసి కిలోల చొప్పున పంపిణీ చేస్తున్నారు. మరో ఐదేళ్ల పాటు ఇస్తామని ప్రకటించారు. కరోనా వ్యాక్సిన్‌ను ఉచితంగా దేశప్రజలందరికీ అందజేసిన ఘనత నరేంద్రమోదీదే. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దపు హామీలు కురిపిస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తోంది.ప్రతీ మహిళకు 2,500 రూపాయలు ఇస్తామని, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలిస్తామని, వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్లు పెంచుతామని ప్రజలను ఆశ పెట్టారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 4 నెలలైనా ఏదీ నెరవేర్చలేదు. ఆడపిల్ల వివాహానికి కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు, తు ?లం బంగారం ఇస్తానని కూడా చెప్పాడు. అది కూడా ఒక్కరికి చేరలేదు. రైతులకు 15 వేలు రైతుబంధు ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకూ ఎవ్వరికీ రాలేదు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పే విధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఉపయోగించుకుందాం. మల్కాజ్‌గిరిలో నన్ను, ప్రధానిగా మోదీని కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ప్రార్థిస్తున్నానన్నారు.

# సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయం



- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల శ్రీనివాస్ గుప్త

**హైదరాబాద్, మే 2 (జనంసాక్షి) :** మల్కాజ్ గిరి ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ అయ్యప్ప కాలనీ హనుమాన్ నగర్ సహారా రోడ్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13 న అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి అని చేతి గుర్తు మీద ఓటు వేసి మల్కాజ్ గిరి ఎంపీ గా ఆడబిడ్డ పట్నం సునీత మహేందర్‌ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో 4 గ్యారెంటీలను అమలు చేశాము అని అదే విధంగా 6 గ్యారంటీలను తప్పక నెరవేరుస్తామని 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ మరియు మహిళలకు ఫ్రీ బస్ అదే విధంగా 200 యూనిట్ల వరకు ఫ్రీ విద్యుత్ 10 లక్షల ఆరోగ్య భీమా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్ట్ 15 వరకు 2 లక్షల రుణ మాఫీ తప్పక చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెక్కిడి ప్రభాకర్ రెడ్డి, చిరంజీవి, నాగోల్ డివిజన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మంజుల రెడ్డి, గౌరీ, భవాని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లాలపై బీజేపీ అగ్రనేతల నజర్

- ఓటర్లను ఆకట్టుకునే ప్రసంగాలు
- క్యాడర్‌తోపాటు నాయకుల్లో ఉత్సాహం
- బీబీ, రఘునందన్‌లను గెలిపించాలని దిశానిర్దేశం

**సంగారెడ్డిప్రతినిధి, మే 2(జనంసాక్షి) :** లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మెదక్,జహీరాబాద్ లోక్‌సభల గెలుపు పై బీజేపీ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. గెలుపే లక్ష్యంగా బీజేపీ అగ్రనేతలు పర్యటించారు. సభలు, సమావేశాలు నిర్వహించి క్యాడర్‌లో జోష్ నింపారు. రెండు పార్లమెంట్‌లపై కాషాయ జెండాను పాతేందుకు ప్రత్యేక వ్యూహాలు రచించారు. అందులో భాగంగానే సిద్దిపేటలో అమిత్‌షా, సంగారెడ్డి జిల్లాలో ప్రధాని నరేంద్రమోదీ పర్యటనలు చేశారు. బీబీ పాటిల్, రఘునందన్‌రావులను గెలిపించాలంటూ పిలుపునిచ్చారు.

మెదక్, జహీరాబాద్ లోక్‌సభ స్థానాలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఎన్నికల్లో జిల్లాలోని రెండు సీట్లను గెలుచుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నది. వరుస కార్యక్రమాలతో శ్రేణుల్లో జోష్ నింపుతున్నది. జిల్లాలో ఉన్న అవకాశాలను వినియోగించుకోవడానికి అగ్రనాయకత్వం సేవలను ఉపయోగించుకుంటున్నది. గెలుపే లక్ష్యంగా బూత్‌లెవల్ నుంచి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. ఇప్పటికే మండల, పట్టణ, జిల్లా కమిటీలు ఉండగా పార్టీ కార్యక్రమాలు అమలయ్యే విధంగా చూసేందుకు అసెంబ్లీ కన్వీనర్లను, పట్టణ, మండల ఇన్‌చార్జిలను రంగంలోకి దింపి ఇంటింటి ప్రచారాన్ని మొదలు పెట్టింది. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి పట్టణాలు, మండలాల్లో బూత్‌స్థాయి కమిటీలను ప్రచారాలను ముమ్మరం చేసి గెలుపుకు ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేసుకుంది.



### కేంద్ర పథకాలపై ప్రచారం

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడంపై బీజేపీ ప్రధానంగా దృష్టి సారించింది. బూత్‌లెవల్ కమిటీల్లో సభ్యులు తమ పరిధిలోని ఓటర్ల కుటుంబాలను తరచూ కలిసి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వివరించేలా కార్యాచరణ రూపొందించారు. ఉజ్వల్‌గ్యాస్, పీఎం కిసాన్ సమ్మాన్, బేటీ బచావో.. బేటీ పడావో, జీవన్ జ్యోతి, సురక్షా బీమా తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైనవారు ఆయా పథకాల్లో లబ్ధిపొందేలా బాధ్యతలను తీసుకుంటుంది.

### అగ్రనేతల పర్యటన.. నేతల్లో ఉత్సాహం

రెండు పార్లమెంట్‌లలో గెలుపే లక్ష్యంగా బీజేపీ జాతీయ నాయకత్వం మరింత దృష్టిసారించింది. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో, పార్టీ అగ్రనేతలు వరుస పర్యటనలు చేస్తున్నారు. గత నెలలో ప్రధాని మోదీ సంగారెడ్డి జిల్లాలో, కేంద్ర హోం మంత్రి అమిత్షా సిద్దిపేట జిల్లాలో పర్యటించారు. మెతుకుసీమ గడ్డపై జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్న కాషాయదళం గులాబీ తోటలో కమలాన్ని వికసింపజేసెందుకు వ్యూహాత్మకంగా ముందుకుసాగుతోంది. సమయం వృథా చేయకుండా అందివచ్చిన ప్రతిఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఎండగట్టడమే లక్ష్యంగా పనిచేస్తోంది. గతనెల 30 సుల్తాన్ పూర్‌లో బీజేపీ విశాల జనసభలో పీఎం మోదీ, అదే నెల 25న సిద్దిపేటలో అమిత్‌షాలు పాల్గొని ప్రసంగాలు చేశారు. వీరి ప్రసంగాలతో కమలదళంలో ఉత్సాహాన్ని నింపాయి. గెలుపు కోసం దిశానిర్దేశాలు చేశారు. దీంతో నూతనోత్సాహంతో కమల శ్రేణులు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. మెదక్ అభ్యర్థిగా రఘునందన్‌రావు, జహీరాబాద్ అభ్యర్థిగా బీబీ పాటిల్‌లు అగ్రనేతల ఆశీర్వాదలతో ప్రచారంతో దూసుకుపోతున్నారు.

### బీబీ పాటిల్ వ్యూహాత్మకంగా అడుగులు

పార్లమెంటు సభ్యునిగా గత పది సంవత్సరాల అనుభవంతో బీబీ పాటిల్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.నిత్యం ప్రజల్లో ఉంటూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజలకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకంటే ముందు వరసలో ఉన్నారు. పాటిల్ ఎక్కడ ప్రచారానికి వెళ్లిన అన్యూహ స్పందన లభిస్తుంది. సర్వేలు కూడా జహీరాబాద్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని చెబుతున్నాయి. దీంతో భాజపా శ్రేణులు మరింత ఉత్సాహంతో ప్రచారం నిర్వహిస్తున్నారు.

# దక్షిణఆఫ్రికాలో అలరించిన కైలాష్ నాట్యాలయం విద్యార్థుల అరంగేట్రం





**హైదరాబాద్, మే 2 (జనంసాక్షి) :** దక్షిణఆఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ థియేటర్‌లో కైలాష్ నాట్యాలయలోని ప్రతిభావంతులైన విద్యార్థులచే అత్యద్భుతమైన ఆరంగేత్రం ప్రదర్శనతో ప్రాచీన కళ అయిన భరతనాట్యం యొక్క సాంస్కృతిక గొప్పతనాన్ని జరుపుకోవడం జరిగింది . ప్రదర్శన ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. లయబద్ధమైన భరతనాట్యంతో అలరిస్తూ వీక్షకుల కరతాళధ్వనులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయమైన డిప్యూటీ కాన్సుల్ జనరల్ హరీష్ కుమార్ గౌరవనీయమైన ముఖ్య అతిథిగా కాన్సులేట్‌కు ప్రాతినిధ్యం వహించి, సాయంత్రానికి చక్కదనం మరియు ప్రతిష్టను జోడించారు. ఈ అద్భుతమైన మైలురాయిని అందుకున్న కళాకారులకు హరీష్ కుమార్ అభినందనలు తెలిపారు.

# ఎన్నికల వేళ ముమ్మరంగా తనిఖీలు

- నగరంలో భారీగా మద్యం పట్టివేత

**హైదరాబాద్, మే 2 (జనంసాక్షి) :** ఎన్నికల వేళ నగరంలో భారీగా మద్యం పట్టుబడింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం సరఫరాకు చెక్ పెట్టేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే నిబంధనలు అతిక్రమించి అక్రమంగా తరలిస్తున్న మద్యం పోలీసులకు చిక్కింది. తాజాగా దాదాపు నాలుగు వేల లీటర్ల మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. సైబరాబాద్ సీపీ నిర్దిష్టమైన సూచనల మేరకు సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో ఎస్‌వోటీ పోలీసులు, వివిధ పోలీసు స్టేషన్ల సిబందితో కలిసి నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిబంధనలు అతిక్రమించి రవాణా అవుతున్న 37 లక్షల విలువగల నాలుగువేల లీటర్స్ మద్యం పోలీసులకు చిక్కింది. మొత్తం మూడు ప్రాంతాల్లో మద్యంతో పాటు నగదును పోలీసులు పట్టుకున్నారు. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ.21,53,470 విలువగల 2597.88 లీటర్ల మద్యం పట్టుబడింది. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పేట్ బషీరాబాద్ పీఎస్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ.15,46,340 విలువగల 1916.2 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు.ఎస్‌వోటీ బాలానగర్ టీం, కేపీహెచ్‌బీ పోలీసులు రేడియంట్ మనీ లాజిస్టిక్ వాహనంలో నిబంధనలు అతిక్రమించి ఎటువంటి క్యూఆర్ కోడ్ లేకుండా తరలిస్తున్న రూ.1,24,626 నగదును పోలీసులు పట్టుకున్నారు.


Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105